సాహిత్య
నవ్య నవలలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha


PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 1, పేజీలు : 10+4 వెల : 6.50



జార్ఖండ్‌లో ఘోర అగ్ని ప్రమాదం: 14 మంది మృతి 2లో

అత్యాచారం కేసులో ఆశారాంకు మళ్లీ జీవితఖైదు 5లో


## 22-23లో వృద్ధిరేటు ఏడు శాతం

### 23-24లో 6.5 శాతం

### పెరుగనున్న కరెంటు ఖాతాలోటు

### తాజా ఆర్థిక సర్వే అంచనా

**న్యూఢిల్లీ, జనవరి 31:** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2022..23 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సమర్పించారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు గతేడాదికి సంబంధించిన ఆర్థిక సర్వేను పార్లమెంట్ ఉభయసభల ముందు ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గతేడాది పలు రంగాల ఆర్థిక స్థితిగతులను ఈ సర్వే నివేదికలో వివరించారు. దాంతోపాటు దేశ ఆర్థిక వృద్ధికి చేపట్టాల్సిన సంస్కరణలను ఇందులో పేర్కొన్నారు. దేశ ఆర్థిక వృద్ధిరేట్ 2022, 23లో 7శాతంగా ఉంటుందని ఆర్థిక సర్వేలో అంచనా వేశారు. 2023, 24లో అది6.5 శాతానికి పరిమితమవుతుందని పేర్కొన్నారు. పర్చేజింగ్ పవర్‌ప్యారిటీ(పిపిపి) పరంగాచూస్తే ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా వృద్ధి సాధిస్తోందని ఆర్థిక సర్వే తెలిపింది. కరోనా మహమ్మారి సమయంలో స్తంభించిన భారత ఆర్థిక వ్యవస్థ దాదాపు కోలుకున్నదని, నిలిచిపోయిన ఆర్థిక కార్యకలాపాలన్నీ తిరిగి ప్రారంభమయ్యాయని, నెమ్మదించిన రంగాలన్నీ తిరిగి పుంజుకున్నాయని ఆర్థిక సర్వే పేర్కొంది. ఇతర దేశాలతో పోలిస్తే కరోనా మహమ్మారి వల్ల ఏర్పడ్డసంక్షోభం నుంచి భారత్ చాలా వేగంగా కోలుకున్నదని ఆర్థిక సర్వే పేర్కొంది. దేశీయ గిరాకీ, మూలధన పెట్టుబడుల్లో పెరుగుదల వల్ల భారత్ వృద్ధికి తోడ్పడ్డాయని తెలిపింది. ≫2

# అందరి దృష్టి భారత్‌వైపే

### తొమ్మిదేళ్లలో అద్భుత ప్రగతి

### ప్రతి పౌరునిలో పెరిగిన ఆత్మవిశ్వాసం

### పార్లమెంటు ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వంపై విశ్వాసం రెట్టింపయిందని, ప్రపంచదేశాల్లో భారత్‌పట్ల పూర్తిగా మార్పుకనిపిస్తోందని అందరి దృష్టి ఇపుడు భారత్‌పైనే ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి మంగళవారం పార్లమెంటులోప్రసంగించారు. గడచిన తొమ్మిదేళ్లలో కనీవినీ ఎరుగని విధంగా అతిపెద్ద మార్పు వచ్చిందని, నరేంద్రమోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రతి భారతీయుడిలోను ఆత్మ విశ్వాసం రెట్టింపయిందని అన్నారు. బడ్జెట్ సమావేశాలకుముందు ఉభయసభల్లో ప్రసంగించినరాష్ట్ర పతి మాట్లాడుతూ భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉందని, భయాలు లేని, నిర్ణాయాత్మక క్రియాశీల ప్రగతి కాంక్షలతోకూడిన ప్రభుత్వం నడుస్తోందని అందరినీ గౌరవించే సాంప్రదాయం ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. రెండుపర్యాయాలు స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నుకున్న భారతీయులు బహుదా ప్రశంసనీయులని పేర్కొన్నారు. మెరుపుదాడులనుంచి ఉగ్రవాదంపై ఉక్కుపాదం వరకూ కూడా ప్రభుత్వం ఎంతో ≫2

# ఉద్యోగులకు ఊరట?

## పన్నురాయితీలపై అందరిలో ఆసక్తి

### వ్యవసాయ, ఉత్పత్తి రంగాల్లో సబ్సిడీలపై ఉత్కంఠ

### పార్లమెంటుకు నేడు నిర్మలమ్మ బడ్జెట్



**న్యూఢిల్లీ, జనవరి 31:** సామాన్య మధ్యతరగతి వర్గాలనుంచి కార్పొరేట్‌స్థాయి వరకూ ఇపుడు పార్లమెంటులోప్రవేశపెట్టనున్న కొత్త బడ్జెట్‌పైనే అందరి ఫోకస్ ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్ సామాన్య మధ్యతరగతిప్రజలకు ఎలాంటి ఊరటనిస్తుందన్నది తెలుసుకునే ఉత్సాహంలో ఉన్నారు. ఆదాయపు పన్ను రాయితీలు, పన్నుల పరిమితి పెంపు, రీఫండ్‌ల సరళీకరణ, వ్యవసాయ రంగానికి చేయూత, రైతులకు గిట్టుబాటుధరల కల్పన, సహకార వ్యవస్థ పటిష్టత, రైతులకు రుణసాయం పెంపు, కిసాన్‌క్రెడిట్‌పరిమితిపెంపు వంటి అంశాలపై ఎక్కువ ఆసక్తితో ఉంది. ఇక కార్పొరేట్ వర్గాలకు సంబంధించి స్థిరాస్తులపై వచ్చే ఆదాయంపైనా పన్నురాయితీలు కోరుతున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ఉదయం 11 గంటలకు తన బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. పన్నులపరంగా ఆదాయపు పన్ను శ్లాబ్‌లు పెంచుతారా లేక వాటినే కొనసాగిస్తారా అన్నది తేలాల్సి ఉంది. బడ్జెట్‌లో ప్రత్యేకించి వేతన జీవులకు నిర్మలమ్మ కల్పించే ప్రయోజనాలపై మరింత ఉత్కంఠ నెలకొంది. దీర్ఘకాలిక మూలధన లబ్ధిపై పన్ను సడలింపులతోపాటు రిటైల్ చమురు కంపెనీలకు మార్కెట్‌ధరలకంటే తక్కువకు విక్రయాలపై పరిహారం చెల్లిపులు కూడా ఆశిస్తున్నాయి. ఇక పన్నుల్లో తగ్గింపులు, ప్రత్యేకించి క్రిప్టో స్థిరాస్తులపైనా పన్నులు వంటివాటిని తగ్గించాలనికోరుతున్నారు. బంగారం దిగుమతులపై సుంకాలను పదిశాతానికి తగ్గించాలని అక్రమ వాణిజ్యాలను అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేయాలని, పన్నులు పెంచవద్దని జ్యూయెలరీ వర్తకులు ఎప్పటినుంచో కోరుతున్నారు. ఇక రక్షణరంగ వ్యయంలో బడ్జెట్‌కేటాయింపులు మరింతగాపెంచనున్నారు. భారత్ చైనా సరిహద్దుల్లో నెలకొంటున్న ఉద్రిక్తతలదృష్ట్యా మన రక్షణరంగ సామర్థ్యం మరింతగా పెంచుకునేందుకువీలుగా రక్షణరంగ కేటాయింపులు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు నిధుల సమీకరణకు మరింత స్వేచ్ఛ నివ్వడంతోపాటు మరింతగా మూలధన కేటాయింపులు కోరుతున్నాయి. దేశంలో ఎక్కువగా మధ్యతరగతి ప్రజలకు ఎక్కువమినహాయింపులుంటాయని ≫2

## జూన్ 5 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

### ప్రకటించిన టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను జూన్5 నుంచి నిర్వహించనున్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) గత ఏడాదిలో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను 503 పోస్టులకు జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా గత ఏడాది అక్టోబర్‌లో ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. గ్రూప్-1 పరీక్షకు 3,80 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో పరీక్షకు 2,86, 051 మంది హాజరయ్యారు. వారిలో మల్టీ జోన్స్, రిజర్వేషన్ల ఆధారంగా 1 నిష్పత్తి 50 ప్రకారం 503 పోస్టులకు గానూ 25,050 మందిని మెయిన్స్ పరీక్షలకు అర్హులుగా ప్రకటించారు. వారికి జూన్ 5 నుంచి 12 వరకు మెయిన్స్ పరీక్షలను ≫2



# 3 నుంచి అసెంబ్లీ

### రాష్ట్ర బడ్జెట్ సమావేశాలపై గవర్నర్ నోటిఫికేషన్ జారీ

### ప్రసంగ పాఠం వాస్తవాలకు దగ్గరగా ఉండాలన్న తమిళిసై

### అదే రోజు బిఎసి భేటీ, 6న బడ్జెట్ సమర్పణకు సర్వం సిద్ధం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి31:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నోటిఫికేషన్ జారీ అయింది. గతంలో నిర్ణయించినట్లుగానే ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఉభయ సభల్ని సమావేశపరుస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. సమావేశాల ప్రారంభంలో గవర్నర్ ప్రసంగం ఉండాలన్న నిర్ణయానికి అనుగుణంగా శాసనసభ,మండలి సమావేశాలకు గవర్నర్ ఆమోదంతో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. 3వ తేదీ మధ్యాహ్నం 12 గంటల 10 నిమిషాలకు అసెంబ్లీ హాల్‌లో ఉభయ సభల ఉమ్మడి సమావేశం జరగనుంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ప్రసంగిస్తారు. కొత్త సమావేశాలుగా కాకుండా గత సమావేశాలకు కొనసాగింపుగానే ఈమారు కూడా ఉభయ సభలు సమావేశం కానున్నాయి. దీంతో ప్రోరోగ్ చేయకుండానే తాజాగా సమనింగ్ నోటిఫికేషన్ ఇచ్చారు. 8వ సెషన్‌కు సంబంధించిన 4వ విడతగా అసెంబ్లీ సమావేశం కానుంది. 18వ సెషన్‌కు సంబంధించిన నాలుగో విడతగా కౌన్సిల్ సమావేశం కానుంది. ఫిబ్రవరి 6వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. సోమవారం హైకోర్టు సూచన మేరకు ప్రభుత్వ,రాజ్‌భవన్ తరపు న్యాయవాదుల మధ్య చర్చల అనంతరం రాజ్యాంగ బద్దంగా బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిపై స్పష్టత వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రులు హరీశ్‌రావు,ప్రశాంత్‌రెడ్డితో పాటు పలువురు అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి ప్రశాంత్‌రెడ్డితో పాటు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు రాజ్‌భవన్‌కు వెళ్లి బడ్జెట్ సమావేశాలపై గవర్నర్‌తో చర్చించారు. ఆ తర్వాతనే బడ్జెట్ సమావేశాల తేదీలను ప్రభుత్వం ఖరారు చేసింది. మరోవైపు... గత శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన 8 బిల్లుల్లో 7 గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన వివాదం సమసిపోయినందున... బిల్లుల అంశానికి కూడా పరిష్కారం లభించనున్నట్లు తెలుస్తోంది. విశ్వవిద్యాలయాల్లో నియామకాలు చేపట్టేందుకు ఉమ్మడి బోర్డు ఏర్పాటు,సిద్ధిపేట జిల్లా ములుగు ఫారెస్ట్ కాలేజీ, రీసెర్చ్ సెంటర్‌ను తెలంగాణ అటవీ విశ్వవిద్యాలయాలుగా మార్పు, మరికొన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి బిల్లు,జిహెచ్ఎంసీ, మున్సిపల్ చట్టాల సవరణ,పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్టం, అజామాబాద్ పారిశ్రామిక ప్రాంత చట్టం, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులు సెప్టెంబర్ 13న ఉభయ సభలు ఆమోదం పొందాయి. అందులో జీఎస్టీ చట్ట సవరణ బిల్లు మాత్రమే గవర్నర్ ఆమోదం పొందగా.. మిగిలిన 7 పెండింగ్‌లో ఉన్నాయి. బడ్జెట్ సమావేశాలకు గవర్నర్ తమిళిసైని ఆహ్వానించిన సమయంలోనే..మంత్రి ప్రశాంత్‌రెడ్డి బిల్లుల అంశాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల ప్రారంభమైన రోజే ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం చేస్తారు. అనంతరం అసెంబ్లీ వ్యవహారాల సలహా కమిటీ(బిఏసీ) స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డ అధ్యక్షతన సమావేశం కానుంది. బడ్జెట్ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించే అంశంతో ≫2



మంగళవారం జమ్మికుంట బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

## మోడీ చేసిన అప్పులు 100 లక్షల కోట్లు

### దమ్ముంటే రా... బండి! కాలువలు తవ్వుదాం

### ఈటల రాజేందర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు

### జమ్మికుంట బహిరంగ సభలో మంత్రి కెటిఆర్

**జమ్మికుంట, ప్రభాతవార్త:** బిజెపిది ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన అని, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ అన్నారు. హుజురాబాద్ లో ఏదో చేస్తామని బిజెపి కల్లిబొల్లి కబుర్లు చెప్పి ఉప ఎన్నికల్లో గెలుపొందారని మంత్రి కేటిఆర్ విమర్శించారు. జమ్మికుంట పట్టణం గులాబీ మయంగా మారి నేల ఈనిందా అన్నట్లుగా సభా ప్రాంగణం జనసంద్రంతో మారు మ్రోగింది. కేటిఆర్ మొట్టమొదటిసారిగా సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. హుజురాబాద్ నియోజకవర్గంకులోని జమ్మికుంటలో మంగళవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ..... హుజురాబాద్ నియోజకవర్గంకు ఈటలను పరిచయం చేసింది కేసీఆర్ అని అలాంటి తండ్రి లాంటి కేసీఆర్‌ని పట్టుకుని ఈటల రాజేందర్ కేసీఆర్ రాష్ట్రానికి అరిష్టమని అనడం ఎంత వరకు సమంజసమని మండిపడ్డారు. 2004లో ఎమ్మెల్యే టికెట్ కోసం 33 మంది పోటీ పడగా కేసీఆర్ ఈటల రాజేందర్ కి టికెట్ ఇచ్చి గెలిపించుకుని రాజకీయ ≫7



## పెషావర్ మసీదులో ఆత్మాహుతి దాడి

### 93 మంది మృతి 221 మందికి తీవ్రగాయాలు

**పెషావర్, జనవరి 31:** పాకిస్థాన్‌లోని పెషావర్ మసీదులోజరిగిన ఆత్మాహుతి దాడిలో 93మంది చనిపోగా మరో 221 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మసీదు లోని శకలాలనుంచి అనేకమంది మృతదేహాలను సహాయకబృందాలు వెలికితీస్తున్నాయి. నిషేధిత తెహ్రీక్ ఇ తాలిబన్‌పాకిస్థాన్ ఈ దాడికి తామే బాధ్యులమనిప్రకటించుకుంది. అత్యంతభద్రత కలిగిన మసీదులో ఆక ఆత్మాహుతి బాంబరు ఈ దాడికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ≫2

## ఇంటర్ బోర్డు, కమిషనరేట్‌లోకి మధుసూదన్‌రెడ్డిపై నిషేధం

### మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ ఫైల్స్ భద్రత కోసమంటూ ఆదేశాలిచ్చిన కమిషనర్ నవీన్ మిట్టల్

### ఉద్యోగులతో మాట్లాడినా.. ఆఫీసులోకి వచ్చినా కుట్రపూరిత నేరంగా పరిగణన

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి, ఇంటర్ విద్య కమిషనరేట్‌లోకి సస్పెండ్ అయిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ మధుసూదన్‌రెడ్డిని అనుమతించకుండా ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిట్టల్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్ కమిషనరేట్‌లో సీసీ కెమెరాల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని పేర్కొంటూ ఆయనపై సోమవారం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసును నమోదు చేసిన ఇంటర్ విద్య కమిషనరేట్ అధికారులు.. మంగళవారం ఏకంగా మధుసూదన్‌రెడ్డిని ఇంటర్ బోర్డులోకి గానీ.. ఇంటర్ కమిషనరేట్‌లోకి కూడా రాకుండా కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఆయనను ఇంటర్ బోర్డు, ఇంటర్ కమిషనరేట్‌లోకి ఎందుకు అనుమతించడం లేదో ఆర్డర్‌లో పేర్కొన్నారు. సరూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎకనామిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న మధుసూదన్‌రెడ్డి సస్పెన్షన్‌లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. వివిధ నేరారోపణలు ఉన్న నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేసినట్టు కమిషనర్ పేర్కొన్నారు. ఆయనపై మహిళా అధికారినిపై సెక్సువల్ హరాస్‌మెంట్, క్రిమినల్ అసాల్ట్, హౌజ్ ట్రెస్పాస్ కేసులో ఎఫ్ఐఆర్ నంబర్ 155-2021 నమోదైందని.. మహిళా అధికారిని వేధించిన కేసులు అట్రాసిటీ కేసు ఎఫ్ఐఆర్ నంబర్ 188-2021 కూడా ఉందని.. అలాగే అతనిపై ఇంటర్ కమిషనరేట్‌లో సీసీకెమెరాల ట్యాంపరింగ్‌లో బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయిందని.. కేసు క్రైమ్ నంబర్ 24-2023 కేసు నమోదైందని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఇలా వివిధ నేరారోపణతో సస్పెన్షన్‌కు గురైన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ మధుసూదన్‌రెడ్డికి హైదరాబాద్‌లోని స్టేట్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్(విద్యా భవన్), కమిషనరేట్ ఆఫ్ ఇండర్మీడియట్ ≫2



## రెవెన్యూ శాఖకు నవీన్ మిట్టల్

### పలువురు కలెక్టర్లు బదలీ, రంగారెడ్డికి హరీష్


### అమోయ్‌కు అదనంగా హైదరాబాద్ బాధ్యతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధియ హైదరాబాద్, జనవరి31:** తెలంగాణలో భారీ ఎత్తున ఐఏఎస్‌ల బదిలీలకు రాష్ట్రసర్కార్ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 16 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శిగా ఉన్న నవీన్ మిట్టల్ ≫7

## భారీగా ఐటి దాడులు

### హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాలలో సోదాలు

### ఎమ్మెల్సీ వెంకట్రామి రెడ్డి ఇంటినీ సోదా చేసిన అధికారులు




**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి ఐటి దాడులు కలకలం రేపాయి. మంగళవారం నాడు హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలలో ఏక కాలంలో జరిగిన ఈ దాడుల్లో 50కి పైగా బృందాలు గంటల తరబడి సోదాలు నిర్వహించాయి. ఫార్మా కంపెనీలు, రియల్టర్లతో పాటు మాజీ ఐఎఎస్ అధికారి, టిఆర్ఎస్ ఎంఎల్‌సి వెంకట్రామి రెడ్డి ఇంటితో పాటు కార్యాలయం, ఆయనకు చెందిన రియల్ ఎస్టేట్ వెంచర్లలోనూ ఐటి అధికారులు తనిఖీలు నిర్వహించి పెద్ద ఎత్తున పత్రాలను జప్తు చేశారు. తెలంగాణలో ఐటి అధికారుల దాడుల పరంపర కొనసాగుతూనే వుంది. గడచిన కొన్ని నెలలుగా ఐటి అధికారులు రాష్ట్ర మంత్రితో పాటు మరో మంత్రి పిఎ, అధికార బిఆర్ఎస్‌తో సన్నిహితంగా వుండే రియల్టర్లు, వ్యాపార వర్గాలను టార్గెట్ చేసిన ఐటి అధికారులు రోజుల తరబడి తనిఖీలు చేయడం తెలిసిందే. ≫2



పార్లమెంటు వద్ద మంగళవారం గౌరవవందనం స్వీకరిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# ఉద్యోగులకు ఊరట?

≫ అంచనా. గ్రామీణ యువతకు ఉపాధికల్పనతోపాటు స్థానిక ఉత్పత్తిసంస్థలకు మరింతగా ప్రోత్సాహకాలు కల్పించడం వంటివికూడా కోరుకుంటున్నారు. ఇక సామాజిక సంక్షేమ పథకాలపరంగా కేటాయింపులు మరింతగాపెరుగుతాయని అంచనా. ఇక దేశ ఆర్థికలోటు 5.9శాతానికి రాగలదని అంచనాలు వేస్తున్నారు. ప్రస్తుతం 6.4శాతం ఉన్న లోటు 5.9శాతంవరకూ రాగలదని ప్రభుత్వ వ్యయాలను పెంచడం, ద్రవ్యోల్బణం కట్టడిచేయడంద్వారా లోటు కట్టడిచేయవచ్చని అంచనావేస్తోంది. ప్రస్తుతం ఉన్న పన్నుపరిమితి 2.5లక్షలనుంచి ఐదు లక్షలకు పెంచినా ఎగువ మధ్యతరగతి సంపన్నులపై సర్‌ఛార్జి, సుంకాలను విధించడంద్వారా ఈ లోటును భర్తీచేసుకోగలదని అంచనా. ఐదులక్షలవరకూ ఉన్న రాయితీని కొంతమొత్తం పన్ను చెల్లించడంద్వారా పెంచే అవకాశం ఉంది. అలాగే దిగుమతి సుంకాలను పెంచుతారని చెపుతున్నారు. ప్రైవేటు జెట్‌విమానాలు, హెలికాప్టర్లు, ఖరీదైన ఎలక్ట్రానిక్‌ఉత్పత్తులపైనా సుంకాలు పెంచుతారని అంచనా. అలాగే ఆభరణాలపైనా ఉంటాయని దీనివల్ల దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహించవచ్చన్న అంచనాలు లేకపోలేదు. ఇక సామాజికరంగంలో భారత్‌లోనిరుద్యోగిత రేటు 16 నెలల గరిష్టానికి చేరింది. 8.3శాతం నమోదయింది. ఇకగ్రామీణ ఉపాధి హామీకి ఈ ఏడాది 900 కోట్ల డాలర్లను కేటాయించవచ్చని అంచనా. పంటలబీమాతోపాటు గ్రామీణ రోడ్ల మౌలికవసతులు, తక్కువ ఖర్చుతోకూడిన గృహనిర్మాణాలు ఇపుడు ఎక్కువ కేంద్రీకృతం అవుతున్నాయి. ఇక ఉత్పత్తిరంగపరంగా చూస్తే భారత్ ప్రపంచ సరఫరా చెయిన్‌కు హబ్‌గా నిలిచేయోచనతోనే దేశాన్ని ప్రపంచ ఉత్పత్తిరంగ హబ్‌గా మార్చే లక్ష్యంతోఉంది. ఇందుకోసం బడ్జెట్‌లో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను మరింతగాపెంచాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఐదు నుంచి 7.5 లక్షలవరకూ పదిశాతం, 7.5 నుంచి 10 లక్షలవరకూ 15శాతం, పదినుంచి 12.50 లక్షలవరకూ 20శాతం, 12.5 నుంచి 15 లక్షలవరకూ 25శాతం చొప్పున పన్నురాయితీలున్నాయి. అలాగే వేతన జీవులకు పన్నులపరంగా ఇచ్చే ఊరటపైనే ఉద్యోగరంగం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తోంది. ఆదాయపు పన్ను చట్టంలోని పనున్నరాయితీలు మరింతగా ఉపయోగపడేలా ఉండాలని ఈ రంగం నిపుణులు కోరుతున్నారు.

# దృష్టి భారత్‌వైపే

≫ సాహసంతో కొనసాగించిందని, అలాగే ఎల్ఒసిలనుంచి వాస్తవాధీనరేఖ, 370వ అధికరణం రద్దు, ట్రిపుల్ తలాక్ వంటినిర్ణయాలు ఎంతో సాహసంతో కూడుకున్నవని ఈ చర్యలే దేశంలో నిర్ణయాత్మక ప్రభుత్వం నడుస్తోందన్న నమ్మకాన్ని ప్రజల్లో పెంచాయన్నారు. కొవిడ్19 మహమ్మారిని కూడా ఎంతో సమర్థవంతంగా ప్రభుత్వం ఎదుర్కొన్నదన్నారు. తొమ్మిదేళ్లలో ఎన్నికయిన ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తెచ్చిందని ఎన్నో కీలకమైన పథకాలుప్రవేశపెట్టిందన్నారు. హర్‌ఘర్‌జల్‌నుంచి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధివరకూ కూడా భారత్ ఎన్నో కీలకమైన సంస్కరణలు, కొత్త సంక్షేమ అభివృద్ధిపథకాలనుప్రవేశపెట్టిందన్నారు. అంతేకాకుండా ఈ ఏడాది అత్యంతప్రతిష్టాత్మకమైన జి20 అధ్యక్షస్థానంలో భారత్‌నిలిచిందన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు విలువనిస్తూ అభివృద్ధి ఏకైకలక్ష్యంతోప్రభుత్వం నడిచిందన్నారు. ఒకవైపు అయోధ్య మందిర నిర్మాణం మరోవైపు ఆధునిక పార్లమెంటు భవన సముదాయం వంటివి శరవేగంగా నిర్మాణం అవుతున్నాయన్నారు. కేదార్‌నాథ్ పునర్నిర్మాణం, కాశీవిశ్వనాథ్‌కారిడార్ నిర్మాణం, మహాకాల్‌ప్రాజెక్టు వంటివి పూర్తయ్యాయని, ఏకకాలంలో వైద్యకళాశాలలు కూడా ప్రతి జిల్లాలోను ఇపుడు ఏర్పాటు అయ్యాయన్నారు. మహిళా సాధికారతకు ఎక్కువప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం ఒడిశాలోని కుంతలకుమారి శబత్ అనే కవయిత్రి వ్యాఖ్యలను ఉటంకించారు. శతాబ్దంక్రితమే ఉత్కళ్‌భర్తి అనే పదం ఉద్భవించిందని, అదినేడు సాకారం అయిందని, భారత్‌లో నారీశక్తి నిర్వీర్యం కానేకాదని రుజువుచేసిందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకంలోను మహిళలకు ప్రాధాన్యం పెరిగిందని బేటీ బచావో, బేటీ పఢావో పథకం ఇందుకు నిదర్శనమన్నారు. దేశంలో మొట్టమొదటిసారి పురుషులకంటే మహిళలే ఎక్కువ మంది ఉన్నారని, వైద్యఆరోగ్యపరంగా మహిళలు కూడా ఎంతో మెరుగయ్యారని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## మధుసూదన్‌రెడ్డిపై నిషేధం

≫ ఎడ్యుకేషన్(ప్రొఫెసర్ జయశంకర్ విద్యా భవన్), నాంపల్లి కాలేజీ కాంప్లెక్స్‌ల్లోకి అతను ప్రవేశిస్తే కుట్రపూరిత నేరంగా పరిగణిస్తామని పేర్కొన్నారు. ఈ మూడు కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది. అధికారులతో నేరుగా గానీ, ఇన్‌డైరెక్ట్‌గా గానీ మాట్లాడటానికి ప్రయత్నించిన గానీ నేరపూరిత చర్యగా పరిగణిస్తామని ఆర్డర్‌లో స్పష్టం చేశారు.

# జూన్ 5 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

≫నిర్వహించను న్నట్టు టీఎస్‌పీఎస్సీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. జనలర్ ఇంగ్లీష్ కాకుండా మిగిలిన సబ్జెక్టులను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో రాసుకోవడానికి అనుమతించారు. పరీక్షలను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నారు. జూన్ 5న జనరల్ ఇంగ్లీష్‌ను 150 మార్కులకు నిర్వహిస్తారు. మెయిన్స్‌లో ర్యాంకులను ప్రకటించే క్రమంలో జనరల్ ఇంగ్లీష్‌ను పరిగణనలోకి తీసుకోరు. జనరల్ ఇంగ్లీష్ కాకుండా జూన్ 6న పేపర్-1 జనరల్‌ను, జూన్ 7న పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ, జూన్ 8న పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్, జూన్ 9న పేపర్-4 ఎకనామీ అండ్ డెవలప్‌మెంట్, జూన్ 10న పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్. జూన్ 12న పేపర్-6 తెలంగాణ మూమెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్షలను నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**డిగ్రీ లెక్చరర్ పోస్టుల దరఖాస్తుల స్వీకరణ వాయిదా**

రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్స్(అసిస్టెంట్ ప్రొఫెసర్స్) పోసున్టల దరఖాస్తుల స్వీకరణను వాయిదా వేస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. దరఖాస్తులను ఫిబ్రవరి 15 నుంచి స్వీకరించనున్నట్టు ప్రకటించింది. అలాగే కళాశాల విద్య శాఖలోని ఫిజికల్ డైరక్టర్లు, లైబ్రేరియన్స్ పోస్టులకు కూడా ఫిబ్రవరి 15 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు.

# పెషావర్ మసీదులో ఆత్మాహుతి దాడి

≫ ఆత్మాహుతి బాంబరు మధ్యాహ్నం ప్రార్థనల సందర్భంగా మొదటి వరుసలోనే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రార్థనలు జరుగుతున్న సమయంలోనే తనకు తాను పేల్చేసుకున్నట్లు తేలింది. ఈ దాడిలో మసీదు ఇమామ్ షాహిబ్‌జాదా నూర్ ఉల్ అమిన్‌కూడా చనిపోయారు. కాగా ఆత్మాహుతి బాంబరు తెగిపడిన తలను పోలీసులు మసీదుప్రాంతంనుంచి స్వాధీనంచేసుకున్నారు. పెషావర్ పోలీస్ కంట్రోల్‌రూమ్ సమాచారం ప్రకారం 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయినట్లు వెల్లడి అయింది. గాయపడినవారిని లేడీ రీటింగ్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో వందమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రులోనే చికిత్సపొందుతుంటే మిగిలిన వారిని డిశ్చార్జిచేసారు. తమ ఆసుపత్రికి 157 మంది వచ్చారని అందరికీ చికిత్సలు అందుతున్నట్లు తెలిపారు. 44 మృతదేహాలను కూడా ఆసుపత్రికి తరలించారు. పెషావర్ క్యాపిటల్ సిటీపోలీస్ అధికారి ఇజాజ్‌ఖాన్‌మాట్లాడుతూ ఈ దాడిలో మసీదు శకలాలకింద పోలీసులు కూడా ఉన్నట్లు గుర్తించామన్నారు. సహజంగానే 300 నుంచి 400 మందికిపైగా మధ్యాహ్నం ప్రార్థనల్లో పాల్గొంటారు. మసీదులోపల బాంబుదాడిజరిగితే అది పూర్తిగా భద్రతా లోపమే అవుతుందని, దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. అధికారిక వాహనంలోనే ఆత్మాహుతి బాంబరు మసీదులోకి వచ్చినట్లు తేలిందన్నారు. సిటిడివిభాగం కేసు విచారణచేస్తోంది. మసీదులో పైకప్పుకిందికి పడిపోయింది. పిల్లర్లు ధ్వంసం అయ్యాయి. దీనివల్ల నష్టం ఎక్కువ ఉంది. రాష్ట్రపతి, డా.ఆరిఫ్ ఆల్వి, ప్రధాని షెహబాజ్‌షరీఫ్‌లు ఈ దాడిని ఖండించారు. పిటిఐ ఛైర్మన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌సైతం ఈ దాడి అత్యంత అమానవీయమని ఖండించారు. గత ఏడాది కూడా ఇదే తరహాదాడి షియా మసీదులో జరిగింది. కోచా రిసాల్‌దర్‌ప్రాంతంలో జరిగిన దాడిలో ఆనాడు 63 మందిచనిపోయారు. నిషేధిత ఉగ్రవాదసంస్థ టిటిపి మరికొన్ని మిలిటెంట్ సంస్థలను కూటమిగా ఏర్పాటుచేసి ఉగ్రవాదచర్యలకు పాల్పడుతోంది. ఆర్మీ కేంద్ర కార్యాలయంపై 2009లో కూడా దాడిచేసింది.మిలిటరీ బేస్‌లపై దాడులుచేసింది. ఇస్లామాబాద్‌లోని మారియట్‌హోటల్‌పైనా దాడిచేసింది. 2014లో పాకిస్థానా తాలిబన్ వాయవ్య పెషావర్‌లోని ఆర్మీపబ్లిక్‌స్కూలుపై దాడిచేసి 150 మందిని హత్య చేసింది. వారిలో 131 మంది విద్యార్థులే ఉన్నారు. ఈదాడిని ప్రపంచం మొత్తం ముక్తకంఠంతో ఖండించింది.



మంగళవారం న్యూఢిల్లీలో ఆర్థిక సర్వే బృందంతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

# 22-23లో వృద్ధిరేటు ఏడు శాతం

≫ రుణరేట్లు దీర్ఘకాలం అధికంగా ఉండే అవకాశమున్నది. ద్రవ్యోల్బణం స్థిరంగా కొనసాగుతున్నందున కఠిన ద్రవ్య పరపతి విధానాన్ని మరికొంతకాలం అనుసరించకతప్పదని ఆర్థిక సర్వేలో సూచించారు. ద్రవ్యోల్బణం రేట్ 2022 ఏప్రిల్‌లో 7.8 శాతానికి(అత్యధికం) చేరుకున్నదని ఆర్థిక సర్వే పేర్కొంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఇంకా వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉన్నందున రూపాయి మారక విలువకు సవాళ్లు ఎదురు కావొచ్చని ఆర్థిక సర్వే పేర్కొంది. ప్రపంచ దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు అధికంగా ఉన్నందున కరెంట్ ఖాతా లోటు మరింత పెరిగే అవకాశమున్నదని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో ఎగుమతుల వృద్ధి కాస్త నెమ్మదించిందని గుర్తు చేసింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి, వాణిజ్య కార్యకలాపాలు నెమ్మదించడం ఎగుమతులపై ప్రభావం చూపిందని పేర్కొంది. స్థిరాస్థి రంగంతోపాటు నిర్మాణ కార్యకలాపాలు తిరిగి పుంజుకోవడంతో ఉపాధి కల్పన మెరుగైందని, వలస కూలీలు తిరిగి పట్టణాలకు చేరుకుంటున్నారని తెలిపింది. 2023..24 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం సాధారణస్థాయిలో ఉండి, రుణ వ్యయం తక్కువగా ఉన్నట్లయితే సూక్ష్మ, మధ్య, చిన్నస్థాయి పరిశ్రమల(ఎంఎస్ఎంఇ) రుణాల వృద్ధి మెరుగ్గా ఉంటుందని తెలిపింది.

# 3 నుంచి అసెంబ్లీ

≫ పాటు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే తేదీతో పాటు డిమాండ్లు, చర్చించే అజెండాలను ఆమోదిస్తారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు అన్ని పక్షాల నేతలు హాజరవుతారు. కాగా, ఈసారి బడ్జెట్ సమావేశాలు గవర్నర్ తమిళిసై ప్రసంగంతో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్ ప్రసంగంలో పలు మార్పులు చేయాలని గవర్నర్ తమిళిసై రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ప్రసంగ పాఠం వాస్తవాలకు దగ్గరగా ఉండాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి చెప్పారు. అయితే తమిళిసై సూచనలకు అనుగుణంగానే బడ్జెట్ ప్రసంగాన్ని రూపొందించనున్నట్లు మంత్రి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఉన్న వాస్తవాలనే ప్రసంగంలో చూపిస్తామని చెప్పారు. ఈనెల 6న ఉదయం 10-30 గంటలకు అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ సమర్పణకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు సిద్ధమయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు ఉదయమే కేబినెట్ సమావేశమే బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేయనుంది.

# ఐటి దాడులు

≫ ఇందులో మంత్రి మ ల్లారెడ్డి ఇంటితో పాటు ఆయనకు చెందిన కాలేజీలపైనా జరిగిన ఐటి దాడులు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడం విదితమే. ఈ సందర్భంగా అటు ఐటి అధికారులు ఇటు మంత్రి మల్లారెడ్డి బంధువులు పరస్పరం ఒకరిపై మరొకరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లింది. దీని తరువాత మంత్రి మల్లారెడ్డితో పాటు ఆ యన కుటుంబీకులను ఐటి అధికారులు కొన్ని రోజుల పాటు విచారించారు. మంత్రి మల్లారెడ్డి తరువాత మరికొందరు రియల్టర్లు, రాజకీయ నేతల ఇళ్లపైనా ఐటి అధి కారులు దాడులు నిర్వహించడం సంచలనం రేపింది. ఇదే సమయంలో సూర్యాపేట్‌లో మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిఎ ఇంటిపైనా ఐటి దాడులు జరిగాయి. ఈ సందర్భం గా మంత్రి పిఎను గంటల తరబడి విచారించారు. ఇక తాజా విషయానికి వస్తే మంగళవారం ఉదయం నుంచే రాష్ట్రంలో ఐటి దాడులు మొదలయ్యాయి. సంజీవరెడ్డి నగర్‌లో గల వసుధ ఫార్మా కంపెనీపై మొదలైన దాడులు ఆ తరువాత మాదాపూర్‌లోని ఆ సంస్థ మరో కార్యాలయంపైనా కొనసాగాయి. వసుధ ఫార్మాతో పాటు మ రికొన్ని ఫార్మా కంపెనీలపైనా ఈ దాడులు కొనసాగాయి. వసుధా ఫార్మా కంపెనీ ఇదే సంస్థ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండడంతో ఇందులో అవకతవకలు వున్నట్లు అందిన సమాచారంపై ఐటి అధి కారులు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఫార్మా కంపెనీలో వచ్చిన లాభాలను రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులుగా పెట్టి తప్పుడు లెక్కలు చూపినట్లు ఐటి అధికారులకు ఫిర్యాదు అందినట్లు సమాచారం. ఇదంతా ఒక ఎత్తయితే మెదక్ జిల్లా మాజీ కలెక్టర్, ప్రస్తుత బిఆర్ఎస్ ఎంఎల్‌సి అయిన వెంకట్రామి రెడ్డి ఇంటితో పాటు కార్యాలయం, ఆయనకు చెందిన రియల్ ఎస్టేట్ వెంచర్లు రాజ్‌పుష్ప, వర్టెక్స్, ముప్పా సంస్థల్లో ఐటి అధికారులు సోదాలు ని ర్వహించడం మరో ఎత్తు. ఈ సోదాలు సంగారెడ్డితో పాటు తెల్లాపూర్‌లోనూ జరిగాయి. ఐటి అధికారులు ఐదు వాహనాలలో వచ్చి మొత్తం 50 ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటి అధికారులతో పాటు సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఆయుధాలతో సహా పహారా నిమిత్తం వచ్చారు. ఈ తనిఖీలు పొద్దుపోయే వరకు కొ నసాగాయి. వెంకట్రామి రెడ్డి మాజీ ఐఎఎస్ అధికారి కావడం గమనార్హం. ఆయనకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీలకు సంబంధించి దాఖలైన ఐదేళ్ల ఐటి రిటర్న్‌లను ఐటి అధికారులు పరిశీలిస్తున్నారు. వెంకట్రామి రెడ్డికి చెందిన వెంచర్లతో పాటు ఇతర ఫార్మా కంపెనీలు పెద్ద ఎత్తున పన్నులు ఎగ్గొట్టినట్లు ఆరోపణలు వుండడంతో దీ నిపై నిగ్గ తేల్చేందుకు ఐటి అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిసింది.

**తెల్లాపూర్‌లో**

**రామచంద్రాపురం, జనవరి 31, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజ్ పుష్పలైఫ్ స్టైట్ సిటీలో మంగళవారం ఐటీ దాడులు కొనసాగాయి. సిద్దిపేట జిల్లా మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి ఇంటిలోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఐదు బృందాలుగా విడిపోయి ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్తం 50 ప్రాంతాల్లో ఉదయం నుండి సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. వసుధ ఫార్మా, రాజ్ పుష్ప, వెరిటెక్స్ సంస్థలలో ఆడిట్లను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నట్లు వినికిడి. ఐదేళ్ల ఐటీ రిటర్న్స్‌పై విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. భారీగా ఐటీపన్నులు ఎగవేసినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐటీ దాడులు ఘటన ప్రధాన్యాతను సంతరించుకుంది. మధ్యాహ్నం నుండి రాజ్ పుష్పలైఫ్ స్టైల్ సిటీలో ఐటి సోదాలు రాత్రి వరకు కొనసాగుతున్నాయి. ఐటీ సోదాలు వార్తలను కవర్ చేసేందుకు వచ్చిన మీడియాను లోపలికి అనుమతించకుండా రాజ్ పుష్ప సిబ్బంది అడ్డుకున్నారు. ఐటీ దాడులకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

**1-2-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తె శ్రవణం
ఏకాదశి మ.03-23; మృగశిర తె.04-27
వర్జ్యం ఉ.08-41 ల 10-24
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** చిరు వ్యాపారులకు లాభం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. చర్చలు వాయిదా.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వివాదాలు తీరుతాయి.

**కన్య:** చిరకాల కోరిక తీరుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**తుల:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. కుటుంబంలో మనస్పర్థలు.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత బాకీలు తీరుస్తారు.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జార్ఖండ్‌లో ఘోర అగ్నిప్రమాదం

### బహుళ అంతస్తుల భవనంలో చెలరేగిన మంటలు, 14మంది మృతి

**ధన్‌బాద్, జనవరి 31:** జార్ఖండ్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ధన్‌బాద్‌లోని ఆశీర్వాద్ టవర్‌లో జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో 14 మంది మరణించారు. ధన్‌బాద్ జోరాపాతక్ ప్రాంతంలోని శక్తి ఆలయం సమీపంలో ఈ బహుళ అంతస్తుల భవనం ఉంది. మొదట ఓ అపార్ట్‌మెంట్‌లో ప్రారంభమైన అగ్ని కీలలు.. ఆ తర్వాత మిగతా అపార్ట్‌మెంట్లకు వ్యాపించాయి. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ముగ్గురు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. మరికొంతమంది మంటలమధ్య చిక్కుకున్నట్లుగా అనుమానిస్తున్నారు. ప్రమాద సమయంలో 50 మందికిపైగా భవనంలో ఉన్నట్లు తెలుస్తోంది. మంగళవారం సాయంత్రం 6 గంటలవేళ ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానికఅధికారులు అగ్నిమాపక సిబ్బందిని రప్పించి సహాయక చర్యలు చేపట్టారు.

## తారకరత్నకు డయాలసిస్ చికిత్స

**కుప్పం, జనవరి 31 ప్రభాతవార్త:** సినీనటుడు నందమూరి తారకరత్న తీవ్ర గుండెపోటుకు గురై బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం పాఠ కులకు విదితమే. మంగళవారం తారకరత్నకు క్రియోటోన్ల లెవెల్స్ అధికమైన నేపథ్యంలో డయాలసిస్ చికిత్సను నిర్వహించినట్లు తెలిసింది. తారకరత్న ఐసియులో వెంటిలేటర్‌పైనే చికిత్స పొందుతున్నారు. కాగా సిటిస్కాన్ రిపోర్టువివరాలకు ఇంకా నారాయణ హృదయాలయ వైద్యులు వెల్లడించలేదు.


SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:31/01/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 284165
2nd Prize Rs.7000/- 30017
3rd Prize Rs.3500/-
00527 15956 26193 29403 31365
35913 48956 77903 84953 90317
4th Prize Rs.200/-
0526 2587 3717 3839 4562 4768 5406
6719 7539 7763
5th Prize Rs.100/-
2335 2380 4544 5338 5355 7659 7676
7911 9635 9972
6th Prize Rs.50/-
0145 1628 3400 4998 5816 7172 8864
0180 1644 3682 5034 5884 7223 8952
0270 1730 4099 5057 5923 7480 9007
0564 1873 4109 5061 5989 7519 9013
0721 1882 4161 5105 6110 7791 9029
0915 1900 4310 5106 6371 7810 9152
0968 2063 4433 5121 6392 7968 9457
1088 2319 4459 5200 6437 7971 9495
1149 2361 4572 5281 6445 8088 9840
1203 2428 4671 5403 6478 8093 9893
1223 2510 4689 5415 6566 8097
1251 2624 4801 5454 6585 8124
1490 2720 4841 5460 6787 8394
1533 3043 4866 5544 6845 8415
1604 3075 4948 5720 6977 8681

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 129976
2nd Prize Rs.7000/- 89963
3rd Prize Rs.3500/-
14112 32286 38955 46442 55511
60920 65506 67569 68459 73821
4th Prize Rs.200/-
1071 1891 3262 6640 6659 7247 7399
7929 9032 9722
5th Prize Rs.100/-
1237 2319 2876 3974 4972 5768 6608
6846 9292 9465
6th Prize Rs.50/-
0001 1525 3204 4895 6393 7424 8895
0086 1608 3279 4905 6444 7636 9009
0270 1726 3365 4957 6515 7690 9078
0430 1748 3435 4986 6585 7702 9202
0507 1978 3498 5310 6784 7905 9379
0594 2071 3700 5463 6813 8071 9407
0692 2108 3781 5564 6817 8216 9521
0961 2134 3941 5594 6967 8254 9614
0999 2461 4214 5722 6969 8339 9711
1022 2466 4298 5787 6979 8346 9967
1038 2699 4352 5882 7106 8464
1050 2736 4454 5958 7157 8507
1090 2782 4458 5963 7175 8592
1138 2907 4519 6026 7242 8669
1291 2911 4664 6349 7358 8797

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:31/01/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 449689
2nd Prize Rs.7000/- 48025
3rd Prize Rs.3500/-
05328 05584 20714 21060 22571
28328 34323 35117 60489 81472
4th Prize Rs.200/-
0271 2549 2832 3243 3467 3710 6251
8275 8308 8624
5th Prize Rs.100/-
1764 2619 3169 3764 4165 5850 7838
7844 9338 9955
6th Prize Rs.50/-
0054 1132 3135 4296 5421 7334 8952
0157 1147 3279 4453 5624 7549 9121
0161 1261 3330 4563 5712 7616 9399
0254 1685 3445 4627 5782 7730 9429
0287 1703 3449 4830 5867 7747 9546
0296 1742 3471 4879 6185 7758 9633
0416 2023 3636 4905 6275 7777 9677
0466 2083 3698 4983 6363 7820 9726
0509 2149 3719 5076 6415 7870 9765
0658 2378 3778 5232 6509 7881 9933
0704 2556 3790 5235 6526 8468
0883 2604 3838 5250 6879 8553
1073 2620 4047 5360 6928 8759
1117 2853 4077 5373 6952 8781
1127 2987 4258 5392 7167 8843

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 765342
2nd Prize Rs.7000/- 89225
3rd Prize Rs.3500/-
15644 34796 37623 38274 40361
47800 66921 73917 88408 95038
4th Prize Rs.200/-
1772 2335 2869 5906 6642 8053 8236
8287 8581 9362
5th Prize Rs.100/-
0463 1275 3028 4261 5963 6636 7216
8841 9257 9708
6th Prize Rs.50/-
0079 1615 3274 4345 5847 7167 8760
0186 1966 3300 4424 5856 7369 8799
0468 2011 3447 4674 6012 7654 9013
0601 2118 3553 4991 6013 7795 9365
0621 2184 3559 5149 6095 7827 9586
0653 2195 3593 5282 6305 7847 9666
0786 2605 3695 5436 6353 7951 9698
0858 2713 3739 5477 6442 8056 9724
0932 2764 3834 5483 6716 8197 9748
1183 2901 3861 5513 6738 8224 9793
1248 2930 4091 5557 6756 8431
1270 2993 4216 5563 6887 8559
1442 3018 4220 5704 6891 8565
1529 3154 4289 5717 6943 8607
1557 3176 4305 5737 7108 8613

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:31/01/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 348237
2nd Prize Rs.7000/- 03669
3rd Prize Rs.3500/-
27585 33790 39882 42206 59353
70439 70607 76074 77860 89498
4th Prize Rs.200/-
0178 1538 2721 4720 5533 6585 7348
8195 9122 9975
5th Prize Rs.100/-
0031 0529 1078 4035 4694 5252 5387
6368 6401 6919
6th Prize Rs.50/-
0028 1416 3337 5105 6530 7688 9018
0073 1475 3362 5173 6632 7772 9054
0076 1495 3381 5247 6649 7845 9272
0088 1594 3417 5392 6777 7921 9344
0377 1839 3642 5431 6906 8191 9348
0651 2081 3654 5525 6940 8207 9369
0737 2220 3794 5757 6942 8208 9383
0846 2243 4112 5780 6958 8312 9437
0877 2565 4117 5791 6987 8540 9752
0900 2674 4128 5869 7314 8571 9872
0919 2698 4320 5961 7364 8668
1056 2723 4376 5990 7434 8710
1231 3148 4463 6274 7490 8794
1233 3167 4566 6280 7529 8852
1350 3185 5042 6425 7632 9009

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 629781
2nd Prize Rs.7000/- 32336
3rd Prize Rs.3500/-
06342 08286 17765 29325 40157
64425 69025 71094 72046 94721
4th Prize Rs.200/-
2247 2943 3440 4666 4728 5714 5849
6333 7898 9140
5th Prize Rs.100/-
1498 1668 2147 3295 3458 3463 3478
4266 8926 9802
6th Prize Rs.50/-
0007 2043 3852 5212 7153 8439 9493
0078 2122 3937 5742 7155 8460 9503
0156 2191 4049 5848 7286 8541 9602
0228 2371 4185 5922 7309 8545 9652
0270 2630 4190 5988 7333 8603 9655
0897 2660 4268 6094 7458 8714 9666
1029 2686 4349 6106 7588 8721 9694
1143 2710 4657 6169 7936 8748 9753
1159 2768 4758 6207 7948 8802 9791
1499 3007 4782 6274 8016 8873 9972
1544 3103 4793 6478 8138 8942
1641 3194 4862 6543 8252 9221
1756 3467 4895 6931 8253 9241
1760 3472 4965 6991 8342 9398
1862 3697 5116 7049 8408 9408

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:31/01/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 459729
2nd Prize Rs.7000/- 68314
3rd Prize Rs.3500/-
00006 02036 07803 11377 24386
36496 49853 49893 81672 94821
4th Prize Rs.200/-
5125 5564 6155 6376 7343 7534 7632
8424 9779 9886
5th Prize Rs.100/-
1107 1201 1711 2216 2875 4333 5671
7455 9599 9743
6th Prize Rs.50/-
0028 1673 2525 3629 4841 6303 8676
0340 1706 2604 3661 4913 6310 8753
0464 1714 2639 3670 5052 6544 8810
0590 1856 2704 3680 5057 7487 8867
0794 1923 2730 3710 5077 7815 9053
0922 1932 2773 3961 5087 7944 9145
1040 2312 2879 4033 5216 7981 9620
1086 2331 2895 4062 5275 8082 9642
1138 2334 3021 4140 5299 8127 9667
1238 2346 3166 4293 5360 8272 9668
1313 2360 3236 4407 5364 8349
1374 2399 3335 4446 5545 8486
1378 2511 3435 4625 5760 8535
1451 2514 3509 4630 6185 8560
1498 2520 3517 4760 6251 8574

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 847410
2nd Prize Rs.7000/- 84284
3rd Prize Rs.3500/-
06851 17874 20493 25375 41410
66309 68664 79477 88280 92935
4th Prize Rs.200/-
0521 0946 3143 3952 6009 6574 6982
8888 9090 9659
5th Prize Rs.100/-
0057 0709 0805 1517 5029 6924 8196
8236 8987 9755
6th Prize Rs.50/-
0306 2201 4012 5168 6519 8450 9645
0333 2327 4045 5198 6820 8507 9727
0674 2655 4343 5218 7045 8610 9766
0684 2898 4388 5220 7122 8697 9779
0738 3285 4487 5356 7372 8706 9836
0806 3374 4507 5461 7555 8873 9891
0834 3496 4612 5638 7571 8976 9910
0953 3624 4629 5758 7627 9064 9937
0954 3652 4665 5879 7760 9065 9938
1070 3681 4681 5923 7872 9122 9941
1197 3683 4887 6026 7897 9175
1723 3809 4897 6098 7950 9194
1726 3844 5084 6120 8000 9287
2047 3847 5086 6314 8139 9361
2132 3958 5109 6444 8259 9564

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:31/01/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 937114
2nd Prize Rs.7000/- 67944
3rd Prize Rs.3500/-
08685 08878 10292 20790 38583
38782 49604 55767 87222 91497
4th Prize Rs.200/-
2016 2726 4196 5994 7412 7756 8316
8866 9077 9553
5th Prize Rs.100/-
0129 0654 0728 2238 3371 3984 6175
6198 8720 9362
6th Prize Rs.50/-
0342 1445 2939 4779 5897 7432 8978
0588 1448 3216 4806 5909 7515 9004
0600 1537 3274 5125 5921 7642 9008
0667 1561 3332 5241 5928 7681 9235
0753 1630 3375 5298 6028 7813 9292
0763 1644 3380 5377 6218 7986 9361
0882 2132 3528 5587 6276 8047 9401
0903 2141 3559 5635 6350 8130 9484
0923 2335 3672 5683 6376 8159 9614
0961 2453 3886 5707 6500 8221 9858
0975 2456 3890 5719 6620 8426
1128 2479 4390 5737 6877 8437
1179 2655 4410 5763 6955 8502
1250 2712 4489 5770 7167 8849
1298 2727 4697 5873 7229 8941

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 146625
2nd Prize Rs.7000/- 76220
3rd Prize Rs.3500/-
00785 14662 19219 19256 31428
41489 72730 77399 97964 99726
4th Prize Rs.200/-
0673 2098 2959 3214 4643 4904 6239
8875 9435 9627
5th Prize Rs.100/-
1177 1702 2633 3442 6098 6795 7069
8326 9504 9806
6th Prize Rs.50/-
0207 2104 3142 4816 6900 7837 8899
0690 2231 3145 4923 6950 7856 8985
0742 2257 3385 5481 7062 7902 9315
0834 2380 3752 5544 7112 8061 9405
0887 2382 3868 5558 7171 8103 9437
0972 2468 3951 5594 7352 8197 9538
1044 2600 3979 5827 7360 8284 9583
1187 2686 4016 6012 7362 8312 9698
1244 2698 4017 6058 7382 8425 9702
1400 2791 4363 6152 7410 8433 9735
1408 2880 4550 6180 7433 8512
1692 2906 4640 6272 7556 8560
1882 3008 4664 6639 7627 8618
1962 3033 4723 6646 7670 8659
1992 3072 4724 6787 7833 8761

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:31/01/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 546521
2nd Prize Rs.7000/- 92418
3rd Prize Rs.3500/-
13441 13953 24331 35122 46207
57335 68621 79447 81714 92811
4th Prize Rs.200/-
0924 1625 1888 1899 2551 3420 3570
7163 7513 8401
5th Prize Rs.100/-
1431 1726 2726 3792 3904 4199 5054
6758 6928 7036
6th Prize Rs.50/-
0135 1530 3049 4480 6667 8269 9270
0208 1615 3215 4656 6781 8478 9429
0432 1651 3337 4836 6806 8482 9446
0819 1749 3361 4890 6946 8487 9497
0847 1979 3391 5146 7054 8511 9565
0927 2114 3799 5529 7149 8561 9839
0987 2197 3802 5643 7241 8596 9858
1032 2220 3836 5657 7244 8611 9860
1037 2428 3877 5710 7286 8666 9864
1057 2524 4135 5917 7339 8681 9977
1077 2550 4143 5928 7368 8804
1108 2633 4254 6157 7422 8877
1159 2784 4269 6171 7523 8937
1332 2880 4309 6571 7884 9114
1470 3014 4317 6627 8129 9153

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 523267
2nd Prize Rs.7000/- 89280
3rd Prize Rs.3500/-
12651 23810 34614 34956 45810
56638 67828 78403 89774 91181
4th Prize Rs.200/-
0039 0120 1069 3779 3832 3909 4245
5484 6521 7345
5th Prize Rs.100/-
0517 0667 0972 1565 2250 4409 4749
5438 8073 8086
6th Prize Rs.50/-
0330 1862 3772 5268 6228 7556 9310
0354 1936 3997 5277 6310 7704 9311
0533 2139 4072 5316 6380 7935 9335
0572 2294 4218 5344 6416 8259 9565
0853 2363 4233 5506 6456 8260 9706
0919 2456 4246 5516 6639 8293 9736
1034 2457 4629 5531 6702 8332 9839
1058 2479 4712 5534 6771 8549 9896
1091 2503 4773 5546 6829 8755 9917
1122 2850 4877 5708 6983 8849 9965
1324 3012 4988 5710 7091 8928
1383 3432 5021 5740 7155 8958
1466 3516 5145 5871 7165 8970
1501 3527 5160 5922 7424 8973
1525 3695 5242 6145 7501 9000

# ప్రభుత్వం, గవర్నర్ మధ్య వివాదం సర్దుకుంటుందని ముందే చెప్పా



14 వరకు బడ్జెట్ సమావేశాలు, తమిళనాడు తరహాలో గవర్నర్ ప్రసంగం ఉండదు


విపక్ష సభ్యులు సభలో మాట్లాడేందుకు తగిన సమయం ఇస్తాం

మీడియాతో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31:** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు తరహాలో తెలంగాణలో గవర్నర్ ప్రసంగం జరిగే అవకాశం లేదన్నారు. మంగళవారం శాసనమండలిలోని తన ఛాంబర్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ప్రభుత్వం, గవర్నర్ మధ్య వివాదం సర్దుకుంటుందని ముందే చెప్పానని అన్నారు. గవర్నర్‌తో విభేదాలు వస్తాయి, పోతాయని, గవర్నర్,ప్రభుత్వం,అసెంబ్లీ ఒకదానికొకటి లింక్ అయి ఉంటాయని, ఇందులో ఎవరి విజయం ఉండదన్నారు. బిఆర్‌ఎస్‌కు జాతీయ స్థాయిలో ఆదరణ ఉంటుందని చెప్పారు. తమిళనాడు తరహాలో తెలంగాణలో గవర్నర్ ప్రసంగం ఉండదని అనుకుంటున్నానని, గవర్నర్ ప్రసంగం సాఫీగా జరగాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. కేంద్రం చెప్పినట్లుగానే రాష్ట్రాల గవర్నర్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈసారి బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఉండవచ్చని అనుకుంటున్నానని తెలిపారు. విపక్ష సభ్యులకు సభలో మాట్లాడటానికి తగిన సమయం ఇస్తామన్నారు. దేశ వ్యాప్తంగా చట్టసభలు నడిచే సమయం తగ్గుతోందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం 60 రోజులు సభలు నడవాలని గతంలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు సంపూర్ణ రుణమాఫీ, సొంత జాగా ఉన్న వారికి ఇళ్ల నిర్మాణం కోసం రూ.3 లక్షల సహాయ కార్యక్రమం రెండు నెరవేరాల్సి ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్యపంచాయతీలు లేవని ఆయన పేర్కొన్నారు. టిడిపి చచ్చిపోయిన పార్టీ,ఇప్పుడు దానికి జీవ గంజిపోసే ప్రయత్నంచేస్తున్నారని,అయినాఏం కాదన్నారు.

తనకు మంత్రి జగదీష్‌రెడ్డితో ఎలాంటి విభేదాలు లేవని గుత్తా కొట్టిపారేశారు. తాను ఎవరితోను పంచాయతీ పెట్టుకోనని,తాను ఏ వ్యవహారాల్లో తలదూర్చనని చెప్పారు. తెలంగాణలో రాహుల్ పాదయాత్ర ప్రభావం ఉండదని, కర్ణాటకలో ఉండొచ్చునని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా కుమారుడికి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఉందని, పోటీ చేయాలా వద్దా అనేది పార్టీ నిర్ణయిస్తుందన్నారు. తన కుమారుడి పోటీపై నిర్ణయం అధిష్ఠానం చూసుకుంటుందని గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లగొండలో ఈసారి బిఆర్‌ఎస్‌కు మంచి స్థానాలు వస్తాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి జాతీయ స్థాయిలో ఆదరణ ఉంటుందని, కొన్ని రాష్ట్రాల్లో రాజకీయ శూన్యత ఉందని పేర్కొన్నారు.,వామపక్షాల పొత్తు కలిసి వస్తుందన్నారు. జనరల్ ఎన్నికలకు,సాధారణ ఎన్నికలకు తేడా ఉంటుందని తెలిపారు. ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సామర్థ్యాన్ని బట్టి ఖర్చు ఉంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గిరిధర్ గమాంగ్ సీనియర్ నాయకుడు అని, రాజకీయ నాయకుల పని అయిపోయిందని భావించవద్దని తెలిపారు. నీలం సంజీవరెడ్డి చాలా ఏళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉండి ఎంపీ,లోక్‌సభ స్పీకర్, రాష్ట్రపతి అయ్యారని తెలిపారు. టిఆర్ఎస్ బిఆర్‌ఎస్‌గా మారినా పార్టీ సింబల్,నాయకుడు మారలేదని దీని వల్ల ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరుగుతున్న కార్యక్రమాలు తమకు కావాలని ఇతర రాష్ట్రాల ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.

# కేంద్ర మాజీమంత్రి శాంతిభూషణ్ కన్నుమూత



**న్యూఢిల్లీ, జనవరి 31:** కేంద్ర మాజీమంత్రి సీనియర్ న్యాయవాది శాంతిభూషణ్(97) కన్నుమూశారు. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో ఢిల్లీలో ఆయన తుదిశ్వాస విడిచారు. 1974లో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా అలహాబాద్ హైకోర్టులో రాజ్‌నారాయణ్ తరఫున న్యాయ వాదిగా శాంతిభూషణ్ వాదన వినిపించారు. పలు కీలక అంశాలపై దాఖలైన ప్రజాప్ర యోజన వ్యాజ్యాల్లో(పిల్స్) ఆయన వాదనలు వినిపించారు. అవినీతికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్న వ్యక్తిగా కూడా ఆయనకు పేరుంది. పౌర స్వేచ్ఛకు ఆయణ్ని ఛాంపియన్‌గా చెబుతారు. దేశంలో ఎమర్జెన్సీ అనంతరం కేంద్రంలో ఏర్పాటైన జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు న్యాయశాఖమంత్రిగా శాంతిభూషణ్ పని చేశారు. 1980లో ఆయన సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ల పేరుతో స్వచ్ఛంద న్యాయ సహాయ సంస్థను ఏర్పాటు చేశారు. ఆ సంస్థ ద్వారా పలు పిల్‌లపై సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. ఆయన కుమారుడు ప్రశాంత్‌భూషణ్ కూడా సుప్రీంకోర్టులో ప్రముఖ న్యాయవాదిగా ఉన్నారు. 1980లో బిజెపిలో చేరిన ఆయన ఆ తర్వాత ఆరేళ్లకు ఆ పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. 2012లో ఏర్పాటైన ఆమ్ ఆద్మీ పార్టీలో ఆయన, ఆయన కుమారుడు కీలకంగా వ్యవహరించారు. కేజ్రీవాల్ వ్యవహారశైలిని వ్యతిరేకించి ఆ పార్టీకి దూరమ య్యారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో 1925, నవంబర్ 11న శాంతిభూషణ్ జన్మించారు.

# యాసంగికి కరెంట్ షాక్

అందని నీటి తడులు

10 గంటలు కూడా ఇవ్వని కరెంట్

బోర్లు నడవక ఎండుతున్న పంట చేలు

అధికారుల నిర్బంధం, సబ్‌స్టేషన్ల ముట్టడి

రోడెక్కుతున్న అన్నదాతలు

విద్యుత్ కోతలపై పెరుగుతున్న ఆందోళనలు


**హైదరాబాద్, జనవరి31, ప్రభాతవార్త :** తెలంగాణలో విద్యుత్ కోతలు యాసంగికి షాక్ ఇస్తున్నాయి. వేసవి ప్రారంభం కాకుండానే కరెంటు కోతలు షురూ కావడంతో రైతాంగం ఉద్యమిస్తోంది. యాసంగి సాగులో కరెంటే కీలకం కావడంతో అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కరెంటు కోతల కారణంగా మోటరు బోర్లు తిరగక నీళ్ల రాక చేలుకు సాగు నీరు అందడం లేదు. వివిధ జిల్లాల్లో ఎక్కడా 24 గంటల పాటు కరెంట్ సరఫరా కావడం లేదని రైతులు అంటున్నారు. పలు ప్రాంతాల్లో 6 నుండి 13 గంటలు వరకూ మాత్రమే కరెంటు ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరికొన్ని జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పగటి పూట 5 గంటలు మాత్రమే ఇస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. రాత్రి పూట కూడా కలిపితే రోజుకు 8 నుండి 10 గంటలు దాటడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క విద్యుత్ అధికారులు జిల్లా, మండల వారీగా వాట్సాప్ గ్రూప్‌లు క్రియేట్ చేసి రోజూ ఏ సమయానికి, ఏ ఫీడర్‌కు కరెంటు ఇవ్వాలి, ఎప్పుడు బంద్ చేయాలి అనే సమాచారాన్ని మెసేజ్ చేస్తున్నారు. ఫోన్‌కు మెసేజ్ వస్తేనే కరెంట్ సరఫరా చేస్తున్నామని, సప్లయ్ బంద్ చేయాలని మెసేజ్ వస్తే బంద్ చేస్తున్నట్లు పలువురు ఏఈలు, లైన్‌మెన్లు చెబుతున్నారు. దీంతో బోర్లు, పంపులు నడవక వరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు తదితర తోటలు ఎండిపోతున్నాయి. పెరుగుతున్న కోతలతో పంటలు ఎండిపోతున్న క్రమంలో ఆగ్రహిస్తున్న రైతులు ఎక్కడికక్కడ ఆందోళనలకు దిగుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ అధికారులను నిర్బంధిస్తున్నారు. ఇప్పటికే యాసంగి సాగు ఆలస్యం అయిందని, పంటల చివర్లో కరెంట్ సక్రమంగా ఇవ్వకపోతే తీవ్రంగా నష్టపోతామని వాపోతున్నారు. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లోని రైతులు సబ్ స్టేషన్ల ముట్టడి, అధికారుల నిర్బంధం, రాస్తారోకో, ధర్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే పంట చేలకు కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లాలో మంగళవారం రైతులు ధర్నా, ఆందోళనలు చేశారు. అదేవిధంగా కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా అంటూ ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం హస్నాపూర్‌లో రైతులు మంగళవారం అంతరాష్ట్ర రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. పంటలకు నీరివ్వడానికి కనీసం 8 గంటలు కూడా కరెంట్ సరఫరా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా రెండు రోజుల క్రితం గద్వాల జిల్లా గట్టుమండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. హన్మకొండ జిల్లా ఐనవోలు సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నా చేశారు. కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని కొమరారం సబ్ స్టేషన్‌ను ముట్టడి జరిగింది. అలాగే రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో రైతులు ఆందోళన చేశారు. రెండు రోజుల క్రితం విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పంటలకు సరిపోయినంతగా కరెంటు ఇవ్వకుండా బిల్లులకు ఎలా వస్తారంటూ విద్యుత్ అధికారులను నిర్బంధించారు. మండలంలోని కొండైల్‌పల్లి గ్రామంలో వ్యవసాయ బిల్లుల వసూళ్లకు స్థానిక విద్యుత్ అధికారులు వెళ్లారు. అయితే పంటల సాగుకు సరిపడా కరెంటు ఇవ్వడం లేదని రైతులు అధికారులను నిలదీశారు. కరెంటు సరఫరా చేయకుండా కోతలు పెడుతున్నారని, అందువల్ల నీళ్లు అందక తమ పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం 9 గంటల పాటు కూడా ఇవ్వడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని బాధిత రైతులు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖాని పేట గ్రామంలో వ్యవసాయానికి సరఫరా చేస్తున్న కరెంటును ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని ఆగ్రహించిన రైతులు విద్యుత్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించారు. గ్రామంలో కనీసం 10 నిముషాలకు ఒకసారి కరెంట్ పోతోందని, ఇందువల్ల పంటల పొలాలకు తడులు అందక ఎండిపోతుండగా, మరోపక్క మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# త్వరలో విశాఖే రాజధాని..

ఢిల్లీ గ్లోబల్ సమ్మిట్ సన్నాహక సమావేశంలో స్పష్టం చేసిన ఏపి సిఎం జగన్

క్యాంపు కార్యాలయం ఏర్పాటుకు చర్యలు

మార్చి లేదా ఏప్రిల్ నుంచి ప్రభుత్వకార్యకలాపాలు అక్కడి నుంచేనని సూచన



**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ పట్టణమే ఏపీ రాజధాని అనే విషయం స్పష్టమైంది.ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఇకపై తన మజిలీ(క్యాంపు) కార్యాలయాన్ని కుడా అక్కడకు మార్చనున్నారు.మార్చి 3,4 తేదిల్లో విశాఖపట్టణంలో ఏపీ గ్లోబెల్ ఇన్వెస్ట్టరుల సమావేశం జరుగుతుంది.ఈ సందర్బంగా ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసేందుకు ఆయా దేశాల, పారిశ్రామిక సంస్థల దౌత్యవేత్తలతో మంగళవాం ఢిల్లీలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో సన్నాహక సమావేశాన్ని నిర్వహిం చారు.ఈ సమావేశంలో రాష్ట్రంలో ఆదాయ వృద్ది రేటులో సాధించిన ప్రగతితో పాటు అనేక అంశాలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే పారిశ్రామిక అభివృద్దిని వివరించారు.తమ రాష్ట్రం గుర్తించి చాల్లా క్లుప్తంగా వివరిస్తానంటూ రాష్ట్రం వృద్ది రేటు జాతీయ స్దాయిలోనే అధికంగా ఉందన్నారు.పారిశ్రామిక అను కూలత తమ రాష్ట్రంలో అధికంగా ఉందంటూ ప్రధాని నరేంద్రమోడీ పారిశ్రామికరణ,ఆదాయ వృద్ది అంశాల విషయంలో తమ దేశాన్ని ప్రపంచ వేదిక మీదకు తీసుకుని వచ్చారన్నారు.ఆయన బాటలోనే తమ రాష్ట్రం పారిశ్రామికాభివృద్దితో పాటు,ఆదాయ వృద్దిని పెంచుతూ జాతీయ స్దాయిలో నిలిచిందన్నారు.త్వరలో తమ రాష్ట్ర రాజధానిగా విశాఖ రాబోతుందన్నారు.దీని వలన రాష్ట్రం పారిశ్రామికంగా మరింత అభివృద్ది చెందుతుందన్నారు. పాలనా రాజధానిగా విశాఖ తరలివస్తున్న దిశలో తాము కుడా ఇక తమ మజిలీ కార్యాలయాన్ని విశాఖకు తరలిస్తామన్నారు.దీని వలన పరిపాలనా సౌలభ్యత ఉంటుందన్నారు.ప్రపంచ పారిశ్రామిక వేత్తలను విశాఖ రావాలని కోరుతున్నామన్నారు. విశాఖలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు అందరు రావడం వలన అనేక ంశాలు తెటతెల్లమవుతున్నాయి.ప్రపంచ స్దాయి పారిశ్రామిక సంస్దలు ఇస్తున్న గుర్తింపు వలనే తాము మంచి ప్రమా ణాలతో ముందుకు సాగుతున్నామన్నారు.

దేశీయంగా జాతీయ స్దాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలి పారు.అనంతరం వివిధ దేశాలనుంచి వచ్చిన దౌత్యవే త్తలతో సీఎం జగన్ కలవిడి పలుకరిస్తూ తిరుగుతూ రాష్టానికి సంబంధించి పలు అంశాలను వివరించారు.ఈ సమ్మిట్ రాష్ట్ర ఆర్దిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఐటి పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్ తదిత రులు పాల్గొన్నారు. రాష్ట్రం లో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం సీఎం జగన్ తన మజిలీ కార్యాలయాన్ని ఏప్రిల్ రెండవ వారం నాటికి విశాఖకు మార్చే యోచనలో ఉన్నట్లు సమాచారం.కార్యనిర్వహక రాజధాని కోసం ఉన్న ప్రభుత్వ భవనాలను వినియో గిస్తూ.సీఎం మజిలీ కార్యాలయంగా ప్రభుత్వ అతిధి గృహాన్ని మార్చే అవకాశం ఉంది.

# తిరుమలకు విద్యుత్ బస్సులొచ్చాయ్! ప్రత్యేక బస్‌స్టేషన్ ఏదీ?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం కొండల్లోని ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా డీజిల్‌తో నడిచే ఆర్టీసి బస్సుల స్థానంలో విద్యుత్‌తో నడిచే ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ ప్రవేశపెట్టింది. మూడునెలల క్రిందట నూతనంగా విద్యుత్‌తో నడిచే సామర్థ్యం కలిగిన పది బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ బస్సుల్లో ప్రయాణం సుఖ వంతంగా,సాఫీగా ఉండటంతో భక్తులు కూడా రోజువారీగా తిరుపతి-తిరుమల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. తొలిదశలో తిరుపతి రైల్వేస్టేషన్, ఆర్టీసిబస్టాండ్ మీదుగా తిరుమల రాంభగీచా బస్టాండ్, ప్రధాన బాలాజీ బస్టాండు వరకు నడుపుతున్నారు. ఈ బస్సులను



పార్కుచేయడానికి ప్రత్యేకంగా బస్‌స్టేషన్ లేకపోవడంతో డీజిల్‌తో నడిచే బస్సులతో ముందువెనుక ఆపు తున్నారు. దీనివల్ల సాధారణ బస్సుల మధ్య ఎలక్ట్రిక్‌తో నడిచే బస్సులు ముందుకు వెళ్లే అవకాశం లేకపోతోంది. భక్తుల నుంచి స్పందన లభిస్తుండటంతో రెండవదశలో తిరుపతి,తిరుమల డిపోలకు మరో 10బస్సులు రానున్నాయి. అయితే ఈ బస్సులకు ఛార్జింగ్ పాయింట్లు ప్రస్తుతం అలిపిరి డిపోలోనే సౌకర్యంఉంది. తిరుమలకొండపై విద్యుత్ బస్సుల కోసం ప్రత్యేకంగా బస్‌స్టేషన్ సిద్ధం చేసేందుకు టిటిడి యాజమాన్యం కూడా తిరుమల బాలాజీనగర్ ప్రాంతంలో 2.86 ఎకరాల స్థలం గత ఏడాది ఏప్రిల్‌లో కేటాయించింది. ఈ స్థలంలో సువిశాల బస్‌స్టేషన్‌తో బాటు విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు, ప్రత్యే కంగా ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు కావలసి ఉంది. ఇప్పటివరకు ఆ దిశగా ఆర్టీసి యాజమాన్యం అభివృద్ధి పనులకు అడుగులు వేయలేదు. గతనెలలో ఆర్టీసి ఎండి ద్వారకతిరుమలరావు తిరుమల పర్యటనకు విచ్చేశారు. విద్యుత్ బస్సుల ప్రయాణం, అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుమలకు మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు మౌళిక వసతులు కల్పించడం ముఖ్యమని ఆర్టీసి వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. తిరుమల తిరుపతి మధ్య విద్యుత్ బస్సులు మరిన్ని వచ్చేస్తున్నా బస్‌స్టేషన్ ఎప్పటికనే వాదనలు ఆర్టీసిలో వినిపిస్తున్నాయి. త్వర లోనే టిటిడి కూడా తిరుమలలో భక్తుల సౌలభ్యం కోసం కొండపై ఉచితంగా నడుపుతున్న ఉచిత బస్సులు(ధర్మరధాలు)కూడా విద్యుత్‌తో నడిచే బస్సులు తీసుకువచ్చే దిశగా అడుగులేస్తోంది. ఇందుకు దాత కూడా ముందుకు వచ్చి, ధర్మరథాలు 10బస్సులు ఎలక్ట్రిక్‌తో నడిచేవి విరాళంగాఅందించేందుకు ముందుకు వచ్చారు. రానున్న రోజుల్లో తిరుమలలో పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలు మాత్రమే తిరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# భక్తుల సౌకర్యార్థం యాదగిరిగుట్టపైకి ఐదు లిఫ్టులు ఏర్పాటు



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి భక్తులకు మరిన్ని సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. గుట్ట కింద నుంచి నేరుగా కొండపైకి భక్తులు వెళ్లేలా ఐదు లిఫ్టులను నిర్మించున్నారు. ఒక్కో లిఫ్టులో ఒకేసారి 25 నుంచి 35 మంది వెళ్లేఆ ప్రణాళిక రూపొందిస్తున్నారు. లిఫ్టుల నుంచి పైకి వెళ్లిన తర్వాత నేరుగా క్యూ కాంప్లెక్స్‌కు ప్రత్యేకంగా కారిడార్ ఏర్పాటు చేయనున్నారు. కారిడార్ మీదుగా క్యూ కాంప్లెక్స్, ఆలయం వరకు చేరుకోవచ్చు, అటు నుంచి డైరెక్టుగా దర్శనానికి వెళ్లవచ్చు, లిఫ్టుల ఏర్పాటు కోసం పనులు మొదలు కానున్నాయి. ప్రస్తుతం విజయవాడ దుర్గమ్మ ఆలయం, అన్నవరం గుడిలో ఈ తరహా లిఫ్టులు ఉన్నాయి. లిఫ్టులు అందుబాటులోకి వస్తే సాధారణభక్తులతోపాటు దివ్యాంగులు,వృద్ధులకుఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. **రూ.25కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు:** గుట్ట కింద ఉత్తర భాగం లో ఐదు లిఫ్టుల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం, ఇందుకు రూ.25కోట్ల దాకా అవసరం. లిఫ్టుల నుంచి క్యూ కాంప్లెక్స్ వరకు కారిడార్ ఉంటుంది. అక్కడి నుంచి క్యూ కాంప్లెక్స్ ద్వారా స్వామి వారి దర్శనానికి చేరుకోవచ్చు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే తదుపరి పనులు ప్రారంభిస్తామని అధికారులు వివరించారు.

## 43 లక్షల కుటుంబాలకు ఉపాధిహామీ

**రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈఏడాదిలో ఇప్పటి వరకూ 43 లక్షల కుటుంబాలకు 19కోట్ల 36 లక్షల ఉపాధిహామీ పని దినాలను కల్పించి రూ.7వేల కోట్లు వేతనాలను వేతనదారులకు అందించడం జరిగిందని రాష్ట్ర ఉపాధిహామీ టెక్నికల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వి.వి.కిరణ్ అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి పంచాయతీలో చిన్నయ్య పాలెం..దోనెలపాలెం రహదారికి ఇరుప్రక్కల నాటిన వనాలను పరిశీలించారు. రేవటిపాలెంలో ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి పరిశీలించారు. జెడ్డంగి గ్రామంలో జీడిమామిడి వనాలు వద్ద జరిగిన కందక పనులు చూసారు.రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో అన్ని పంచాయతీలకు చెందిన ఏడు రిజిష్టర్లు, జాబ్‌కార్డులను తనిఖీలు చేసారు.

# కదులుతున్న డొంక..

వివేకా హత్య కేసులో కొత్త మలుపు

రెండు వేర్వేరు ఫోన్ల ద్వారా తాడేపల్లిలోని ముఖ్య వ్యక్తులకు ఫోన్ చేసిన అవినాష్

ఫోన్ కాల్ డేటా ఆధారంగా నవీన్‌కుమార్, సీఎంఓ కార్యాలయంలోని మరో కీలక వ్యక్తికి సిబిఐ నోటీసులు

కీలక వ్యక్తులను విచారించే అవకాశం



ఎపి సీఎంజగన్‌తో నవీన్‌కుమార్

**కడప, జనవరి 31, ప్రభాతవార్త బ్యూరో:** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏపీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో పురోగతి సాధించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దూకుడు పెంచింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో కేసు దర్యాప్తు, విచారణ తెలంగాణ రాష్ట్రానికి బదిలీ అయిన నేపథ్యంలో సీబీఐ విచారణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా గత 2 రోజుల క్రితం కోఠిలోని సీబీఐ కార్యాలయంలో కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డిని సీబీఐ 4.30 గంటల పాటు సుధీర్ఘంగా విచారించింది. ఇందులో తమకున్న సమాచారం మేరకు పలు ప్రశ్నలతో అవినాష్‌రెడ్డిని విచారించినట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా ఫోన్ కాల్ డేటా ఆధారంగా అవినాష్‌రెడ్డి తాడేపల్లిలోని ముఖ్యమంత్రితో పాటు ఆయన సతీమణికి ఫోన్ చేసి కొన్ని గంటల పాటు మాట్లాడినట్లు సీబీఐ అధికారులు గుర్తించారు. సీబీఐ అధికారుల విచారణలో కాల్‌డేటాలో లభ్యమైన నెంబరు ఎవరిదని అధికారులు ప్రశ్నించగా మొదట చెప్పడానికి వెనుకాడిన అవినాష్ ఎట్టకేలకు విషయం బయట పెట్టక తప్పని పరిస్థితి కావడంతో నవీన్ కుమార్ అనే వ్యక్తితో పాటు సీఎంఓ కార్యాలయంలో అత్యంత ముఖ్య వ్యక్తిగా కొనసాగుతున్న మరో వ్యక్తికి ఫోన్ చేసి అవినాష్‌రెడ్డి గంటల పాటు మాట్లాడినట్లు సీబీఐ దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. అయితే నవీన్‌కుమార్ అనే వ్యక్తి ఎవరు? సీఎం, అవినాష్ కుటుంబాలతో ఈ వ్యక్తి పాత్ర ఏమిటీ అన్న కోణంతో పాటు అవినాష్‌రెడ్డి ఆ వ్యక్తి ఫోన్ ద్వారా ఎవరెవరితో మాట్లాడి ఉంటాడన్న కోణంలో సీబీఐ లోతైన దర్యాప్తుకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. సీఎం సతీమని వైఎస్.భారతితో మాట్లాడాలంటే నవీన్‌కుమార్ ఫోన్ ద్వారానే మాట్లాడాలన్న సమాచారాన్ని అవినాష్‌రెడ్డి సీబీఐ అధికారుల వెల్లడిం చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరో వ్యక్తి ద్వారా సీఎంతో కూడా హత్య జరిగిన రోజు 2019 మార్చి 15వ తేదీన కొన్నిగంటల పాటు మాట్లాడినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం.అయితే నవీన్‌కుమార్ లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన వ్యక్తి. ఈయన తండ్రి నారాయణ స్వామి వైఎస్ కుటుంబంలో ఓముఖ్యమైన వ్యక్తిఇంట్లో వ్యక్తిగత వ్యవహారాలు చక్కబెట్టె వాడని తెలియ వచ్చింది. అయితేదాదాపు 30 సంవత్సరాలకు పైగా ఇప్పట్ల నుంచి నారాయణ కుటుంబీకులు పులివెందులలోని మారుతీ థియేటర్ సమీపంలో నివాసం ఉంటూ వైఎస్ కుటుంబంలో వ్యవహారాలు చూస్తుం దేవారని ప్రచారంలో ఉంది. ఇతనితో పాటు ఇతని కుమారుడు నవీన్‌కు మార్ ముఖ్యమంత్రి కుటుంబంలోని లోటస్ పాండ్ గతంలో వ్యవహారాలు చూసుకొంటూ ఇటీవల తాడేపల్లెలో ఉంటూ అక్కడ ఈ వ్యవహారాలు, వారి సొంత పనులు, విధులు నిర్వర్తిస్తున్నట్లు సీబీఐ విచారణలో వెల్లడైనట్లు సమాచారం.

# తిరుమలలో చెట్టుపై నుంచి పడి గార్డెనర్ మృతి

**తిరుమల,జనవరి 31ప్రభాత వాంప్రతి నిధి:** తిరుమల కొండపై పచ్చని మామిడి ఆకులతో అలంకరించేందుకు అవసరమైన మామిడి ఆకుల కోసం చెట్టు ఎక్కిన ఓ గార్డెనర్ ప్రమాదవశాత్తు క్రింద పడి మృతి చెందాడు. ఈ విషాద సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. టిటిడి తిరుమలలో గార్డెనర్‌గా వెంకటేశులు విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం గార్డెన్‌లోని మామిడిచెట్లు ఎక్కి ఆకులు కోస్తుండా కిందపడ్డాడు.


తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ MB ఇంట్రా డివిజన్, నాగర్‌కర్నూల్ వారి కార్యాలయం
'ఇ'ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

టెండరు ప్రకటన నం.DB/Tenders/01/2022-23, తేదీ: 25.01.2023. పనుల సంఖ్య (2) ii) నాగకర్నూల్ జిల్లాలో బిజినేపల్లి మండలం గుడ్లనార్వ గ్రామం MPUPS కు మౌలిక సదుపాయాల ఏర్పాటు. అంచనా ధర: రూ.41.78 లక్షలతో.-1వ పిలుపు. iii) అదే నాగర్‌కర్నూల్ జిల్లా, అదే మండలంలోని నల్కొరపేట MPUPS కు మౌలిక సదుపాయాల ఏర్పాటు. అంచనా ధర:రూ.41.10 లక్షలతో. 1వ పిలుపు. బిడ్ అప్‌లోడింగ్: 31.01.2023 తేదీన ప్రారంభమై 07.02.2023న ముగింపు తేదీ. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద.

సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
DIPR.No.3341-DP/CL/Advt/1/2022-23 తేదీ: 31.01.2023



తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

నిట్ నం. మరియు ఒరిజినల్ తేదీలు: నిట్ నం.27/TS/EE/R&B/KGM/2022-23, తేది: 16.01.2023, సవరించబడిన తేదీ: అదే నిట్ నం. 1) బిడ్ డాక్యుమెంట్స్ జారీ: 20.01.2023 @ ఉ.11.00 గం. నుండి 28.01.2023 @ మ.2.00 గం. వరకు 1) సవరణ తేదీకి: 31.01.2023 @ ఉ.10.30 గం. నుండి 09.02.2023 మ.2.00 గం. వరకు. 2) బిడ్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 28.01.2023 @ మ.2.30 గం. 2) సవరణ తేదీకి: 09.02.2023 @ మ.2.30 గం. 3) తెరుచు తేదీ: 28.01.2023 @ సా.4.00 గం. 3) సవరణ తేదీకి: 09.02.2023 @ సా.4.00 గం.

సం/- జిల్లా (R&B) అధికారి, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), స్పెషల్ డివిజన్, కొత్తగూడెం
DIPR.No.3349-DP/CL/Advt/1/2022-23, తేది: 31.01.2023


# రాజేంద్రనగర్ ఔటర్‌రింగ్ రోడ్డులో ప్రమాదం

## ఇద్దరు మృతి,నలుగురికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 31 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద మంగళవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ రోడ్డు ప్రమాదంలో సంఘటన స్థలంలోనే కారు డ్రైవర్‌తో పాటు మరో మహిళ మృతి చెందింది.నలుగురు తీవ్ర గాయాల పాలయ్యారు.రాజేంద్రనగర్ పోలీసులు కథనం ప్రకారం అప్పా కూడలి వద్ద ఓఆర్‌ఆర్‌పై వెళుతున్న లారీని వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది.ఈ సంంఘటనలో కారు డ్రైవర్ ముస్తాఫా గనీ (40),జయశ్రీ (40)లు అక్కడకక్కడే మృతి చెందారు.కారులో ఉన్న వెంకట్ గణపతి కాల్కే (48),విరాట్‌కాల్కె (11),శ్రియ కాల్కె (7)తో పాటు మరో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యారు.గాయాల పాలైన నలువురు గచ్చిబౌలిలోని ఓమెగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.నలుగురు పరిస్థితి విషమమంగా ఉన్నట్లు సమాచారం.ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన కారు డ్రైవర్


శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం
యాదగిరిగుట్ట, యాదాద్రి-భువనగిరి జిల్లా

ఆర్.సి.నం.టి/3063/2022 ఇ-ప్రొక్యూర్‌మెంట్-కం-సీల్డు షార్టు టెండరు ప్రకటన తేది: 31.01.2023

క్ర.సం.1. వివరములు : శ్రీ స్వామి వారి ప్రధాన ఆలయం, ఉప ఆలయములలో వచ్చు విశేషోత్సవముల సందర్భంగా టెండరు షెడ్యూలులో చూపిన విధంగా పూలతో అలంకరణ చేయుటకు (Tender Period 15.2.2023 to 31.3.2024 (13) months). టెండరు షెడ్యూల్ ధర : 1,180.00. టెండరు ధరావత్తు : 2,00,000.00. 1. సీల్డు టెండర్ షెడ్యూల్ కొరకు రూ.1180/-లు తేది: 07.02.2023 సాయంత్రం గం.4.00లలోగా చాలాన్ ద్వారా జమచేసిన వారికి తేది: 08.02.2023న టెండరు షెడ్యూలు జారీ చేయబడును. 2. సీల్డు టెండరుతో పాటు ఇ.ఎమ్.డి. డిపాజిట్‌గా రూ.2,00,000/-ల డి.డి.ని జతపరచుచూ తేది: 09.02.2023 మధ్యాహ్నం గం.12.00లలోగా టెండరు బాక్స్ నందు వేయవలయును. అదే రోజు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ల వివరములు :- 1. బిడ్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది: 02.02.2023, సా.4.00గం. 2. బిడ్ డాక్యుమెంట్స్ సమర్పించుటకు చివరి తేది: 09.02.2023 సా.11.00గం. 3. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 09.02.2023 మ.12.00గం. 4. ప్రైస్ బిడ్ తెరచు తేది: 09.02.2023 మ.1.00గం. www.e-procurement.gov.in endowments department marketing. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు సమయములలో విచ్చేసి తెలుసుకొనగలరు. ఫోన్ నం. 6300154158, 8333994016.

సం/-. ఎస్.గీత, ఎమ్.ఎ,ఎల్ఎల్.బి., కార్యనిర్వహణాధికారి.
DIPR.No.12013-PP/CL/Advt/1/2022-23 తేది: 31.01.2023

వార్త

తేలికగల పదార్థాలలో తృణమే తేలిక, దానికన్ననూ దూది తేలిక, దానికన్నా యాచకుడు తేలిక.

-చాణక్యుడు


# ఆరాటమే కానీ పోరాటమేది?

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తిచేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతనుపట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలని పాలకులుసహా అందరూ అందరికి తెలిసిందే. ఎలా నిరోధించాలో కూడా స్పష్టంగాతెలుసు. కానీ ఈ రక్కసినిపూర్తిగా పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏవైనా, కారకులు ఎవరైనా ఈపిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని అభివృద్ధివైపు నడిపించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఇది తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశంతోసహా ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. ఈ యేడాది జనవరి నుంచి తెలుగురాష్ట్రాలలో క్వింటాళ్ల కొద్దీగంజాయి పట్టుబడింది. వందలాది ఎకరాల్లో సాగుచేస్తున్న విషయం కూడా వెలుగులోకి వచ్చింది. మరొకపక్క నగరాల శివార్లలో మత్తుపదార్థాల తయారీకి కర్మాగారాలు ఏర్పర్చుకుంటున్నారు. ఈ మత్తు తయారీ వ్యాపారం ఇప్పటికిప్పుడు ఆరంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం ఎనిమిది వందల టన్నులకు మించిపోయిందని, మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక (వరల్డ్ డ్రగ్ రిపోర్టు) వెల్లడించిందంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కాకేంద్రాలు, మరికొన్ని వ్యాయామ శాలలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగరాల శివార్లలోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన దుష్టసంస్కృతి జాతి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. మరొకపక్క దేశవ్యాప్తంగా అధికారులను ఎంతో మందిని అరెస్టు చేశారు. మరెందరినో జైళ్లకుపంపారు. అయినా ఇది ఏమాత్రం ఆగడం లేదు. రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ వంటి మాదకద్రవ్యాలు అంచనాకు అందని విధంగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నాయి. లక్షలాది కోట్ల వ్యాపారం జరుగుతున్నది. గతంలో హైదరాబాద్‌లో కూడా పెద్దఎత్తున ఈ రాకెట్ బయటపడింది. ఎవరెవరు వినియోగిస్తున్నారు? మరెవరు సరఫరా చేస్తున్నారు? తదితర విషయాలు కూడా పోలీసులకు అందింది. ఎంతటి పెద్దవారు ఉన్నా వదిలిపెట్టేది లేదని అప్పటి పాలకులు పెద్దపెద్ద ప్రకటనలే చేశారు. అప్పట్లో చాలామంది రాజకీయనాయకుల పుత్రరత్నాల పేర్లు, సినీప్రముఖులు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారం జరిగాయి. తర్వాత ఆ కేసు ఏమైందో ఇప్పటికీ వెలుగు చూడలేదనే చెప్పొచ్చు. అప్పుడప్పుడు నైజీరియన్లు పట్టుబడుతున్నారు. కేసులను నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. శిక్షలు అనుభవించి తిరిగి వచ్చి అదేవ్యాపారంలో మునిగి తేలుతున్నారు. పోలీసులన్నా, చట్టాలన్నా ఆ వ్యాపారులకు భయంభక్తి లేదనే విషయం మళ్లీ మళ్లీపట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. పట్టుబడిన కేసుల్లో పదిశాతం మంది కూడా శిక్షలు పడకపోవడం ఈ వ్యాపారానికి ఊతమిస్తున్నాయి. ముఖ్యంగా దర్యాప్తులో జరుగుతున్న లోపాలకారణంగానే శిక్షలనుంచి తప్పించుకుంటున్నారనే ఆరోపణలుఉన్నాయి. ఫలితంగా ఈ రక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారు. గత నెలలో హైదరాబాద్ పోలీసులకు చాక్లెట్లలో మత్తుమందు కలిపి అమ్ముతున్న ముఠా పట్టుబడింది. ఇంత తీవ్రంకావడానికి, పొగమంచులా విస్తరించడానికి రకరకాల కారణాలున్నాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లో పకడ్బందీగా చర్యలుచేపట్టి నిరోధించినా పొరుగురాష్ట్రాల నుంచి ఆ మాటకొస్తే ఇతర దేశాల నుంచి తరలివచ్చే అవకాశాలున్నాయి. రకరకాల మార్గాల్లో ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలతో రూపాలతో నిర్దిష్టప్రదేశాలకు చేరవేస్తున్నారు. వినియోగదారులకు అందిస్తున్నారు. ఇందులో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కూడా అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. సిగరెట్లలో కూడా ఏకంగా మత్తు పదార్థాలు నింపి అమ్మే కార్యక్రమం నిరాటంకంగానే జరుగుతున్నది. ఇటీవల హైదరాబాద్‌లో రేవ్‌పార్టీలో పట్టుబడిన యువతీయువకుల్లో కొందరు ఈ మత్తులో జోగుతున్నట్లు వెలుగుచూసింది. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా గంజాయిసాగు విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. కొన్ని ప్రయోగశాలల్లో నిషేధ మాదకద్రవ్యాల తయారీ గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నట్లు చెప్తున్నారు. ముఖ్యంగా అంతర్‌రాష్ట్ర ముఠాలు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడులతో మత్తుపదార్థాలను సరిహద్దులు దాటిస్తున్నాయి. దీనికితోడు ఉగ్రవాదులకు ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందనే విషయం పోలీసులనిఘాలో వెలుగుచూసింది. ఈవ్యాపారాన్ని, వాడకాన్ని ఏ రూపంలో ఎక్కడ ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. పాలకులు ఆ కోణంలో అడుగులు వేస్తున్నా మాటల్లో ఉన్న ఆరాటం మత్తుపై పోరాటంలో కన్పించడం లేదు.

> భాష ఎలక్ట్రిక్ బల్బ్‌లోని ఫిలమెంట్‌లాగా ప్రజ్వలిస్తుంది. కానీ మౌనం తీగలో ప్రవహించే విద్యుత్ ప్రవాహం వంటిది.
>
> 
>
> రమణమహర్షి

> కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైంది.
>
> 
>
> ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు



### మనుషులలో మార్పు రావాలి

మనసును నిర్మలంగా ఉంచుకోవడం, వీలయినంత వరకూ ఇతరులలో మంచిని చూడటం, శక్తి మేరకు ఇతరులకు సహాయం చేయడం, ఎదుటివారిని నొప్పించకుండా నడుచుకోవడం మంచి వ్యక్తుల ముఖ్య లక్షణాలు. కాని, నేడు సమాజంలో మనుషుల మధ్యఆత్మీయత, ఆప్యాయత, అనురాగం, అనుబంధాలు మచ్చుకైనా కనపడటంలేదు. బతకడానికి తిండి, బట్టఎంత అవసరమో మనసు సంతోషంగాఉండాలంటే పరస్పర పలకరింపులు అంత అవసరం. ఇరుగుపొరుగుల రాకపోకలు, స్నేహితుల మధ్య బంధాలుకల్మషరహితంగా అంతులేని ఆనందాన్ని కలిగిస్తాయి. మనుషుల మధ్యమాటలు ఎంతో ఉత్సాహాన్ని, ధైర్యాన్ని కలిగిస్తాయి. ప్రస్తుతం ఎవరిపనుల్లో వాళ్లు బిజీఅయిపోయి ఇంటా, బయటా పలకరింపులు కరవయ్యాయి. ఎదురుపడితే ఎవరు ముందు మాట్లాడాలి? అనే అహంకారం సమాజానికి మంచిది కాదు. జీవితం శిథిలాయాల్లో గబ్బిలంలా కాకుండా ఉదయించే సూర్యుడిలా బయటపడాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### మౌలిక వసతులు కల్పించాలి

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన జరగాలి. నేటికీ చాలా వరకు గ్రామాలకు సరైనరోడ్ల మార్గం లేక, మట్టిరోడ్లు దర్శనం ఇస్తున్నాయి. కొన్నిగ్రామాలకు బి.టి రోడ్లు ఉన్నప్పటికీ, కొన్ని బిటి రోడ్లు వర్షాకాలంలో పడిన వర్షాలకు ధ్వంసం కావడం జరిగినది. అలాంటి బిటి రోడ్లను మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఉంది. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను కూడా బాగు చేయాలి. దేశానికి వెన్నుముక అయిన గ్రామాలలో మరింత అభివృద్ధి జరగాల్సిన అవశ్యకతఉంది. అందుకు తగ్గట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సంక్షేమ బడ్జెట్ రావాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం వారిని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయడానికి 2023-34 వార్షిక బడ్జెట్ రూపకల్పనలో ఎస్సీ, ఎస్టీ బిసి మహిళ వికలాంగులు కూలీలు నిరుద్యోగులు పేదరిక నిర్మూలన వంటి అంశాలపై ఎక్కువ దృష్టిసాధించి బడ్జెట్ రూపకల్పన ఉండాలి. గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన పురాతనమైన సంక్షేమ పథకాలను కొన్నింటిని రద్దు చేసి వాటి స్థానంలో నూతన సంక్షేమపథకాలను ప్రవేశపెట్టాలి. ఉపాధికల్పన, గృహ నిర్మాణం, వంటి అంశాలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### మితిమీరుతున్న పోలీసుల జులుం!

రాష్ట్రంలో రోజురోజుకు పోలీసుల దురుసు ప్రవర్తన మితిమీరిపోవడం సామాన్యులు తట్టుకోలేక ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న దుర్ఘటనలు పత్రికల్లోవస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లోబాధ్యులైన పోలీసులపై గట్టి చర్యలు తీసుకోకుండా తూతూమంత్రంగా విచారణ జరిపించి చేతులు దులుపుకోవడం పరిపాటి అయింది. చాలాసందర్భాల్లో అధికార పార్టీ నేతల ఒత్తిడి కూడా కారణంగా చెబుతున్నారు. పోలీసులు ప్రజల మానవ, ప్రజాస్వామ్యహక్కులను గౌరవించాలి, కాపాడాలి. రానున్న కాలంలో వచ్చేప్రభుత్వం తిరిగివిచారణ జరిపిస్తే పోలీసులు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. పోలీసులు ఎటువంటి రాజకీయ ఒత్తిడికి తలొగ్గక చట్టపరంగా విధులు నిర్వహించాలి. సామాన్యులుపోలీసుస్టేషన్‌కు రావాలంటేనేభయపడేదుస్థితి పోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పొత్తుల విషయంలో రోజుకో మాట!

రాష్ట్రరాజకీయాల ముఖచిత్రాన్ని సమూలంగా మార్చివేస్తానంటున్న జనసేనాని పొత్తులవిషయంలో రోజుకొక విధంగా మాట మారుస్తున్నారు. వైసిపిను ఓడించడం కోసం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా చూస్తానంటున్న ఆయన మొదటి నుండి బిజెపితో పొత్తు ఉంటుందన్నారు. తర్వాత రెండు పర్యాయాలు ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట టిడిపితో దోస్తీ అన్నారు. మోడీ విశాఖ పర్యటన తర్వాత బిజెపితోనే ఉంటామంటున్నారు. తాజాగా ఎవ్వరితో పొత్తుఅనేవిషయంలో ఇంకా తేల్చుకోలేదని, ఎన్నికల షెడ్యూల్ తర్వాతేపొత్తు విషయంలో ఆలోచిస్తామన్నారు. నీరు, నిప్పులా ఉన్న బిజెపి, టిడిపిల దగ్గర చేసే ప్రయత్నాలు మరొకవంక చేస్తున్నారు. పూటకొక విధానం, రోజుకొక ప్రకటనలతో ప్రజలనే కాక సొంత పార్టీకేడర్‌ను కూడా గందరగోళంలోకి ఆయన నెట్టేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నేతలకు మాట మీద నియంత్రణ, నిలకడ ఎంతో అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్య పరికరాల కొరత, వైద్యుల్లో సమయపాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, దేశాలు అవలంభిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకురావాలి.

-ఎస్.రామారావు, నెల్లూరు

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉత్తరాంధ్రపై వివక్ష ఇంకెన్నాళ్లు?

*రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయి స్తేనే ఈ ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని కోణాల్లోఉత్తరాంధ్ర అభి వృద్ధి జరుగుతుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయించాలి. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జీవనాడి అయిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి సాగునీటి ప్రాజెక్టుకు రెండువేల కోట్ల నిధులు, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఐదువేల కోట్లు, వెనుకబడిన ప్రాంతంలో వలసల నివారణకు పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతోపాటు ప్రణాళికలు రూపొందించాలి.*



కొణతాల రామకృష్ణ

పోరాటాల పోరుగడ్డగా ఉత్తరాంధ్రకు పేరుంది. నక్సలైట్ ఉద్యమం కూడా ఈ ప్రాంతం నుండే ప్రారంభమైంది. కానీ ఆపోరాటాలకు ఫలితంగా ఇంతవరకూ సంపూర్ణ న్యాయమైతే జరగలేదు. వి.వి.గిరి, ఆచార్య ఎన్జీ రంగా, గౌతు లచ్చన్న, పివిజి రాజు, తెన్నేటి విశ్వనాథం, ఎన్టీరామారావు లాంటి ఉద్దండులను చట్టసభలకు పంపిన చరిత్ర ఉత్తరాంధ్రది. కానీ కనీసం ఇక్కడి ఉద్దానంలో కిడ్నీసమస్యల్ని పరిష్కరించుకోలేని నిస్సహాయత కూడా ఈ నేలదే. ఉత్తరాంధ్రలో ఏ పార్టీగెలిస్తే, రాష్ట్రంలోఅదే పార్టీ అధికారంలోకి వస్తుందన్న నమ్మకం రాజకీయాల్లో ఉంది. కానీ దశాబ్దాలుగా ఇక్కడ గెలిచి అధికారం దక్కించుకున్న పార్టీలన్నీ ఏరుదాటగానే తెప్ప తగలేస్తున్నాయి. ఉత్తరాంధ్ర సముద్ర తీరం, ప్రకృతి వరం, సహజవనరులకు ఆలవాలం! ఇక్కడ వెలసిన కార్పొరేట్ కంపెనీలు వాటికి భూములు దోచిపెట్టిన నాయకులు దర్జాగా జీవిస్తుంటారు. కానీ ఈ మట్టిలో పుట్టిన సగటు ఉత్తరాంధ్ర బిడ్డ జీవితంలో ఏమార్పూ ఉండదు. ఇక్కడ పేరుకు అతిపెద్ద సముద్రతీరం ఉంటుంది. కానీ, సముద్రంలో పొట్టపోసుకునే మత్స్యకారుల జీవితాల్లో వెలుగుండదు. ఇక్కడ సారవంతమైన భూమి ఉంటుంది. ఈ భూమికి సాగునీరు అందించగల 16 జీవనదులు పారుతుంటాయి. కానీ 16లక్షల ఎకరాలకు యేటా రెండు పంటలుపండే సాగునీటి సౌకర్యమే ఉండదు. ఉత్తరాంధ్రలో ఉన్నవేల కోట్ల రూపాయలవిలువైన ఆస్తులను తాకట్టుపెట్టి అప్పులు తెచ్చి మొత్తంరాష్ట్రాన్నే పోషించగలరు. కానీ ఈ ప్రాంతప్రజలు మాత్రం చదువుకోసం, ఉపాధి కోసం వలస బాటపడుతుంటారు. ఉత్తరాంధ్రలో అభివృద్ధిలేమికి, అన్యాయానికి ప్రధాన కారణం ఈ ప్రాంతం నుండి స్థానికేతరులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికకావడం. వారు ప్రతీఅంశంలో పెత్తనం చేయడం. ఉత్తరాంధ్ర ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ పొలికేకల మధ్య తన ఆత్మఘోష వినిపించడంలోనూ వెనుకబడిపోయింది. ఎన్నోఏళ్లుగా నీళ్ల, నిధులు, నియామకాలు విషయంలో జరుగుతున్న అన్యాయం, ఉత్తరాంధ్ర బిడ్డలకే అర్థమయ్యే బాధ. మన ప్రాంతం పట్ల సాగుతున్న పక్షపాత పాలన, వనరుల విధ్వంసం, అభివృద్ధిరాహిత్యాన్ని అడ్డుకోవడానికి కనీసం ఒక్క అడుగు ముందుకెయ్యాల్సిన బాధ్యత ఉత్తరాంధ్ర బిడ్డలుగా అందరిపైనాఉంది. ముఖ్యంగా యువతరంపై ఈ బాధ్యత ఉంది. బహుదా, మహేంద్ర తనయ, వంశధార, నాగావళి, పెద్దగెడ్డ, కందివలసగెడ్డ, చంపాతి, జంఝావతి, సీలేరు, శబరి, గోస్తని, నర్వ గెడ్డ, శారత, వరాహ, తాండవ వంటి జీవనదులు ప్రవహించే అరుదైన ప్రాంతం ఉత్తరాంధ్ర. కానీ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం కేవలం 46.3శాతం గ్రామీణులకే తాగు నీటి సౌకర్యం ఉంది. ఇది జాతీయ సగటు 68.8 శాతానికి చాలా దూరంలో ఉండటం ఈ ప్రాంతపు దౌర్భాగ్యం. సముద్ర తీరాన్ని కాలుష్యకారక పరిశ్రమలతో కలుషితం చేస్తున్నారు. కలుషిత నీరు తాగలేక, తమసొంత గ్రామాల నుంచి తరలించాలని ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి తీసుకొచ్చారు. ఉత్తరాంధ్రలో అతిపెద్ద నది అయిన వంశధారపైరెండో దశ నిర్మాణం ఇంతవరకూ పూర్తి చేయలేదు. ఇక సాగునీటి విషయంలో ఎవరిఊహకు అందనంతగా ఈ ప్రాంతం వెనుకబడిఉంది. ఉత్తరాంధ్ర సస్యశ్యామలం కావాలంటే 207 టిఎంసిల సాగునీరు అవసరమవుతుంది. ఈ నీటికిఅక్కడి నదుల కింద ప్రాజెక్టుల్ని ప్రణాళిక ప్రకారం పూర్తిచేస్తే కల సాకారమవ్వడం అసాధ్యమేంకాదు. కానీ పెండింగ్ ప్రాజెక్టులవల్ల ఉత్తరాంధ్రకు 100 టిఎంసిల నీళ్లే అందుతున్నాయి. దీంతో 30లక్షల ఎకరాల్లో రెండు పంటలు పండే అవకాశం ఉన్నా ఉపయోగించుకోలేకపోతున్నాం. ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు, 1200గ్రామాలకు తాగునీరు కల్పించే ఉత్తరాంధ్ర సుజల ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఉత్తరాంధ్ర రిజర్వు ఫారెస్టులో బాక్సైట్, లాట్రైట్ తవ్వుకొని తీసుకెళ్లడం చేతనవుతుంది. కానీ ఉత్తరాంధ్ర ప్రజల కడుపు నింపడం మాత్రం ప్రభుత్వాలకు చేతకావడం లేదు. ఇక్కడి నుంచి వచ్చే ఆదాయాన్ని తరలించుకుపోవడానికి రకరకాల



మాస్టర్ ప్లాన్స్ వేయడం ప్రభుత్వాలు తెలుసు కానీ, దానిలో న్యాయంగా రావాల్సిన నిధులను తిరిగి ఈ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయడానికి మాత్రం చెయ్యిరాదు. శ్రీకాకుళం జిల్లాకు 193 కిలోమీటర్ల పొడవైన సముద్రతీరం ఉంది. అపారమైన మత్స్య సంపద ఉత్పత్తి అయ్యే భావనపాడు దగ్గర ఫిషింగ్‌హార్బర్ నిర్మించమని మత్స్యకారులు వేడుకుంటున్నారు. వారి గోడు పట్టించుకోకుండా ప్రభుత్వాలు మత్స్యకారులను నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో మత్స్యకారులు విధిలేక గుజరాత్ వలసపోతున్నారు. రోడ్లు, రవాణా కమ్యూనికేషన్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వల్ల పెద్ద పరిశ్రమలేమీ ఉత్తరాంధ్రకు రావడం లేదు. ఇక్కడున్న కొన్నిపరిశ్రమలు కూడా చిన్నవి కావడంతో ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లాయి. రాష్ట్ర విభజన ద్వారా హక్కుగా రావాల్సిన ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అందలేదు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాలవాంఛ విశాఖ డివిజన్‌తో కూడిన రైల్వేజోన్ ఏర్పాటుతోపాటు, విశాఖ రైల్వే స్టేషన్‌కు అనుబంధంగా ఎన్ఎడి జంక్షన్ బిహెచ్‌పివి మధ్యశాటిలైట్ రైల్వేస్టేషన్ నిర్మాణం చేసి ఉత్తరాంధ్ర ప్రజల చిరకల వాంఛను తీర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. పదేళ్లయినా విద్యాసంస్థలు నిర్మాణం పూర్తికాలేదు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు, వారు చేయాల్సిన పనులపై నిలదీయడంలో ఈ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు ఘోరంగా విఫలమయ్యారు. విశాఖ ఉక్కు -ఆంధ్రుల హక్కు' అని ప్రాణత్యాగాలు చేసి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి., విశాఖస్టీల్ ప్లాంట్‌నుప్రభుత్వరంగంలోనే నడపడంతోపాటు క్యాపిటివ్‌మైన్స్ కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. డిసిఐ, ఇతర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని ఉపసంహరించే విధంగా చర్యలు చేపట్టాలి. మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించాలి. ఆదివాసుల అభివృద్ధికోసం 2012లో వంద మంది ఎమ్మెల్యేలతో కూడిన సమావేశం తీర్మానించిన అరకులోయ డిక్లరేషన్ అమలు చేయాలి. ఆదివాసుల భూముల్ని తిరిగి వారికి అప్పగించి, వారి అస్తిత్వాన్ని కాపాడాలి. ప్రస్తుతం ఏజెన్సీప్రాంతాల్లో మైనింగ్ విచ్చలవిడిగా జరుగుతుంది. కోట్లరూపాయల ప్రజాధనాన్ని మైనింగ్ మాఫియా దోచుకుంటుంది. లాట్రైట్ పేరిట బాక్సైట్ తవ్వకాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి, గిరిజనుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఎటువంటి కార్యక్రమాలు ఏజెన్సీ ప్రాంతంలో చేపట్టకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి. ఉత్తరాంధ్ర మరో భోపాల్‌గా మారకుండా రక్షించాలి. విద్యావైద్యసదుపాయాల విషయాల్లోనూ ఉత్తరాంధ్ర ఎంతగానో వెనుకబడిఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరాంధ్ర అక్షరాస్యత 67.5శాతం. ఇది జాతీయ సగటు 74.04శాతంకంటే తక్కువ. ప్రాథమి, ఉన్నత విద్యస్థాయిలో 42 శాతం మంది ఈ ప్రాంతంలో డ్రాపౌట్ అవుతున్నారు. చదువుకోవాలంటే కూడా ఇక్కడివారు వలసపోవాల్సిన పరిస్థితులు ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఈ ప్రాంతంలోనే ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 90శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లోనే ఇలాంటి పరిస్థితి ఉందంటే ఇక ఇక్కడ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యాబోధన ఎలా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ ప్రకారం ఉత్తరాంధ్రలో 8.9 శాతం మంది నిరుద్యోగులు ఉన్నారు. ఇది కూడా జాతీయ సగటు 6.1శాతం కంటే చాలా ఎక్కువ. ఉత్తరాంధ్రలో 29.3శాతం మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్నారు. ఇది జాతీయసగటు 25.7 శాతంతో పోలిస్తే అధికమే. ఉత్తరాంధ్ర అభివృద్ధిచెందాలంటే కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ వెంటనే ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం భిక్షవేసినట్టు సంవత్సరానికి 50 కోట్లు చొప్పున కేటాయించింది. ఈ నిధులుకూడా వారుమంజూరు చేయడంలేదు. ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధ్యతారాహిత్యం. రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయిస్తేనే ఈ ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని కోణాల్లోఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు ఉత్తరాంధ్రకు కేటాయించాలి. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు జీవనాడి అయిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి సాగునీటి ప్రాజెక్టుకు రెండువేల కోట్ల నిధులు, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఐదువేల కోట్లు, వెనుకబడిన ప్రాంతంలో వలసల నివారణకు పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతోపాటు ప్రణాళికలు రూపొందించాలి. ఈ సంవత్సరం జరిగే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర విభజన తర్వాత ఈ ప్రాంతం అభివృద్ధి ఎంత ఖర్చు చేశారు, ఎంత కేటాయించారు తదితర అంశాలపై ఒక శ్వేతపత్రాన్ని ప్రభుత్వం విడుదల చేసి దీనిపైన సమగ్రమైన చర్చ అసెంబ్లీలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. పార్టీలకు అతీతంగా సమిష్టి కృషి చేస్తేనే ఈ లక్ష్యసాధనకు ఒకదారి ఏర్పడి ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది. ●

(రచయిత: మాజీ పార్లమెంట్‌సభ్యులు)

# భాషా పండితులతో వెట్టిచాకిరి!

**యాడవరం చంద్రకాంత్ గౌడ్**

ద్వితీయ శ్రేణి భాషా పండితులుగా నియామకమైనటువంటి వారు ఎలాంటి పదోన్నతులు పొందకుండా అలానే విరమణ చేస్తున్నారు. అదే ఎస్జిటి ఉద్యోగం పొందిన వారు అతి తొందరలోనే స్కూల్ అసిస్టెంట్‌గా, ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్లు పొంది పదవీ విరమణ చేస్తున్నారు. ఈ విధంగా సమానమైన కేడర్‌కు రెండు రకాల రూల్స్ ఉండడం భాషా పండితులకు శాపమైంది. ఇది పండితులు అవమానకరంగా భావించి, పండితులకు వెంటనే స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్నతీకరణ చేయాలని దశలవారీగా ఉద్యమాలు చేసింది. డిగ్రీ స్థాయిలో తెలుగును ప్రత్యేకమైన సబ్జెక్టుగా చదివి ఒక ఏడాది పండిత శిక్షణను భాషలలో చేసిన వారిని విస్మరించి కేవలం పదోన్నతుల కోసం పిజీ తెలుగుచేసిన యస్‌జిటి వారిని స్కూల్ అసిస్టెంట్లుగా నియమించడంచాలా బాధాకరం. మాతృభాష బోధకులుగా భాషా పండితులు పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పుడు తీరుతాయో, సరైన గౌరవం కోసం పండితుల లోకం వేయికళ్లతో ఎదురుచూస్తోంది. సెకండరీ గ్రేడ్ హోదాతో స్కూల్ అసిస్టెంట్‌స్థాయి బోధన చేస్తున్న పండితులకు కేవలం నెలకు 150 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇది వారిని అవమానించడమే. విద్యాహక్కుచట్టం ప్రకారం ఉన్నత పాఠశాలలో భాషలు, ఆప్షనల్ సబ్జెక్టులకు తప్పనిసరిగా స్కూల్ అసిస్టెంట్‌లే ఉండాలి. ప్రాథమిక స్థాయిలో ఎస్జిటి కేడర్ ఉండాలని చెప్పింది. అందుకు విరుద్ధంగా కేవలం భాషల విషయంలో గ్రేడు టు భాషా పండితులతో పైస్థాయి తరగతులకు బోధన చేయిస్తూ సెకండరీ గ్రేడ్‌స్థాయి హోదాను, జీతాన్ని ఇవ్వడం నిజంగా హాస్యాస్పదం. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరుసగా 2017, 2019, 2021లో భాషాపండితుల పట్ల సవతి ప్రేమతో పండిత పోస్టులను ఉన్నతీకరిస్తున్నామని ఆర్భాటంగా ప్రకటనలు చేయించి ఓట్లు దండుకొని తీరా సమస్యలను మళ్లీ మొదటికి తీసుకురావడం సర్వసాధారణమైంది. భాషా పండితులకు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా అర్హత లేదు. సెకండరీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ ఆప్షనల్ సబ్జెక్టులుగా ప్రమోషన్‌పొందే అవకాశం ఉంది. ఇది చాలదన్నట్టు పిజిలో భాషలు చేసి స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా పదోన్నతులు తీసుకుంటూ గ్రేట్ టు భాషా పండితులకు అవరోధంగా నిలిచారు. ఇది భాషాపండితుల ఎదుగుదలకు ప్రధానమైన అడ్డంకిగా మారింది. భాషాపండితుల మేరకు ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2021లో భాషలు భాషేతర్లకు ప్రత్యేకమైన సర్వీస్ రూల్స్ జీవో 2,3 విడుదల చేసింది. దీనిప్రకారం భాషలు చదివినవారు ఇతర సబ్జెక్టుల్లోకి ఇతరులు భాషల సబ్జెక్టుల్లోకి రాకూడదనేది ప్రధానమైన అంశం. దీనిని సెకండరీ ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం భాషా పండితుల పదోన్నతులు ఆగిపోవడం జరిగింది. వారి ఆశలు అడియాశలైనవి. ఎన్నో పోరాటాల ద్వారా, మంత్రులను అధికారులను కలిసి భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలనే లక్ష్యంతో విన్నపాలను విన్నవించుకున్న పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత నిర్వహించిన ప్రపంచతెలుగు మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి లక్షల జనం ముందు మాతృభాషను బోధించే భాషా పండితులను పక్షం రోజుల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఇది భాషాపండితులకు ఎనలేని సంతోషాన్నికలుగచేసింది. దేవుడువరమిచ్చిన పూజారి కరుణించలేదన్నట్లు అధికారులు చిత్తశుద్ధితో కృషిచేయకపోవడం ఫలితంగా భాషా పండితుల ఆశలు అడియాశలైనవి. ఎన్నికల ముందు హడావుడి చేస్తూ ఏదో ఒకజీవో తీసుకురావడం, అది ఆచరణ సాధ్యం కాకపోవడం, కోర్టులకువెళ్లడం పండితులను తీవ్రమైన నైరాశ్యంలోకి నెట్టివేసింది. ఇకనైనా ఉద్యోగసంఘాలు భాషా పండితులను స్కూల్‌అసిస్టెంట్లుగా గుర్తించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడిచేసి ముఖ్యమంత్రి హామీనెరవేరేలా కృషిచేయాలి. త్వరలో రాబోయే బదలీలు ప్రమోషన్ల షెడ్యూల్‌లో స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు కల్పించాలనీ, లేనిపక్షంలో పదవ తరగతికి బోధన ఆపివేస్తామని పండితులు నిశ్చయించుకున్నారు. కాబట్టి అధికారులు చిత్తశుద్ధితో భాష పండితుల సమస్యను తీర్చాలి. ●

# స్మగ్లింగ్ నిరోధంలో తీర రక్షణ దళం పాత్ర



రామకిష్టయ్య సంగన భట్ల

భారత తీర రక్షణదళం1977 ఫిబ్రవరి 1వ తేదీ ఉనికిలోకి వచ్చింది. భారత తీర రక్షణ దళం నావికాదళం, మత్స్యశాఖ, రెవెన్యూశాఖ, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పనిచేస్తుంది. 1960లో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖవారికి తీరగస్తీకి నౌకాదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలియం సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికా దళాన్ని పిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానికదళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళ స్థాపనకోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్రసేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళంభాగస్వామ్యంతో నాగ్‌చౌధురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో భారతదేశంలోని విస్తారమైన తీర ప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణశక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం స్మగ్లింగ్ నిరోధక, చట్టంఅమలు పనుల కోసం భారత నావికాదళానికి చెందినసిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికా దళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్రనాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేశారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ అవశ్యకతను, దానిస్థాపనలోని సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. పర్యవసానంగా 1974 సెప్టెంబరు లో భారత మంత్రివర్గంఖుస్రో ఫరాముర్జ్‌రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీకమిటీని ఏర్పాటుచేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత, చట్టం అమలులో అంతరాలను




పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసుదళాలు, బొంబాయి హై నుండి చమురు ఆవిష్కరణ సముద్ర చట్టఅమలు, రక్షణ సేవ, అవసరాన్ని మరింత నొక్కి చెప్పింది. ఈ కమిటీ 31 జులై 1975న రక్షణ మంత్రిత్వశాఖలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈ సేవను హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ కింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ కింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫారసును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977న తాత్కాలిక ఇండియన్ కోస్ట్ గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు, ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదలీ చేయబడ్డాయి. కోస్ట్‌గార్డ్ చట్టంలో రక్షణ దళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనిని భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికిచెందిన వైస్ అడ్మిరల్ వి.ఎ కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీదేశాయ్ గార్డ్ఆఫ్‌ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయడానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరులసంక్షోభం కారణంగా ఈప్రణాళిక పూర్తి లక్ష్యం నెరవేరలేదు. ఇండియన్ కోస్ట్‌గార్డ్ అధికారికంగా 18 ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఒక ప్రత్యేక సముద్ర నేవీ చట్టం కలిగి ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ. రక్షణ మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ప్రపంచంలోని ఇతర కోస్ట్ గార్డ్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తుంది. మే 2005లో పాకిస్థాన్, మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీతో సంబంధాలు ఏర్పరచుకోవడానికిఐసిజి అంగీకరించింది. 2006లో ఇండియన్ కోస్ట్‌గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008 ముంబైదాడుల తరువాత భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్, ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టరేట్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్ని విషయాలలో కేంద్ర, రాష్ట్రసంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరంగురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ, ప్రాదేశిక, అంతర్జాతీయ జలాల్లో చట్టఅమలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ●

# విమానంలో సిబ్బందిని కొట్టి వీరంగం సృష్టించిన మహిళ!



**ముంబయి, జనవరి 31:** విమానంలో ప్రయాణికుల అసభ్య చేష్టలు ఇటీవల తరచూ వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా విస్తారా విమానంలో ఇటలీకి చెందిన ఓ 45 ఏళ్ల మహిళ వీరంగం సృష్టించింది. సిబ్బందిపై దాడి చేయడమేగాక విమానంలో అర్ధనగ్నంగా తిరుగుతూ తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించింది. దీంతో ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. అబుదబీ నుంచి ముంబయి వచ్చిన విస్తారా విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎకానమీ క్లాస్ టికెట్ తీసుకున్న ఆ మహిళ తాను బిజినెస్‌క్లాసులోనే కూర్చుంటానని పట్టుబట్టింది. అందుకు సిబ్బంది అంగీకరించకపోవడంతో వారితో వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడింది. అంతటితో ఆగకుండా విమానంలో అర్ధనగ్నంగా అటు ఇటూ తిరిగింది. ఎన్నిసార్లు హెచ్చరించినా ఆమె వినిపించుకోకపోవడంతో కెప్టెన్ వార్నింగ్ కార్డ్ జారీ చేశారు. అనంతరం సిబ్బంది ఆమెను అదుపులోకి తీసుకుని ముంబయి ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారమిచ్చారు. విమానం ల్యాండ్ అయిన తర్వాత ఆమెను అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత ముంబయి పోలీసులు ఆ ప్రయాణికురాలిని అరెస్టు చేశారు. ప్రయాణికురాలి అసభ్య, హింసాత్మక ప్రవర్తన కారణంగా ఆమెను అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఘటన గురించి ఎయిర్‌పోర్టులో భద్రతా సిబ్బందికి సమాచారమిచ్చాం. వారు తగిన చర్యలు తీసుకున్నారు అని విస్తారా ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల విమాన ప్రయాణికుల వికృత చేష్టల ఘటనలు తరచూ వార్తల్లో వినిపిస్తున్నాయి. ఆ మధ్య ఎయిరిండియా విమానాల్లో మూత్ర విసర్జన ఘటనలు చేసుకోగా, ఇటీవల గగనతలంలో కొందరు ప్రయాణికులు విమానం ఎమర్జెన్సీ తలుపులు తెరిచేందుకు ప్రయత్నించడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనల నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చర్యలకు ఉపక్రమించింది. మూత్ర విసర్జన ఘటనల్లో ఎయిరిండియాకు జరిమానా విధించింది.

# బడ్జెట్ సమావేశాలకు ముందే

## ప్రపంచం నుంచి సానుకూల సందేశాలు!



**న్యూఢిల్లీ, జనవరి 31:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ముందు ప్రధాని నరేంద్రమోడీ మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశాలు ప్రారంభానికి ముందే విశ్వసనీయ వర్గాల నుంచి సానుకూల సందేశాలు అందాయని ప్రధాని అన్నారు. ఈ రోజు బడ్జెట్ సమావేశాల ప్రారంభం నుంచే ఆర్థిక ప్రపంచంలోని విశ్వసనీయ వర్గాల నుంచి సానుకూల సందేశాలు వెలువడ్డాయి. కొత్త ఉత్సాహానికి నాంది పలికాయి. ఆర్థిక అనిశ్చితుల వేళ ప్రపంచం మొత్తం భారత్ బడ్జెట్ వైపు చూస్తోంది. మంగళవారం మొదటిసారి రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ తొలి ప్రసంగం రాజ్యాంగానికి ప్రత్యేకించి మహిళలకు గర్వకారణం. సభ సజావుగా జరిగేందుకు సభ్యులంతా సహకరించాలి. విపక్షాలు తమ అభిప్రాయాల్ని సభలో వ్యక్తపరచాలి. అందరి ఆకాంక్షలు నెరవేర్చేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపొందించారని భావిస్తున్నా. ఇండియా ఫస్ట్, సిటిజన్ ఫస్ట్‌ల ముందుకు తీసుకువెళతాం అని పార్లమెంట్‌కు చేరుకున్న అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెల్లడించారు.

గత యేడాది జులై 25న రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ద్రౌపదీ ముర్ము లోక్‌సభ, రాజ్యసభల సంయుక్త సమావేశంలో ప్రసంగించడం ఇదే తొలిసారి.

# మరో మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు ఇంకా సిద్ధం కాలేదు: రెడ్‌క్రాస్ ఆందోళన

**జెనీవా, జనవరి 31:** తదుపరి మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు సిద్ధంగా లేవని రెడ్‌క్రాస్ ఆందోళన వ్యక్తం చేసింది. భవిష్యత్‌లో ఆరోగ్య సంక్షోభం, వాతావరణ విపత్తులు సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. కరోనా వల్ల తీవ్ర పరిణామాల్ని ఎదుర్కొన్న అనుభవం ఉన్నప్పటికీ..అన్ని దేశాలూ బలమైన సంసిద్ధ వ్యవస్థల్ని ఏర్పాటు చేసుకోవడంలో అశ్రద్ధ చూపాయని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్‌క్రాస్ (ఐఎఫ్‌ఆర్‌సి) సోమవారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. కొవిడ్..19ను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఒ) ప్రజా ఆరోగ్య అత్యవసరస్థితిగా ప్రకటించి మూడేళ్లయిన సందర్భంగా భవిష్యత్‌లో సంభవించే అలాంటి విషాదాలను తగ్గించడానికి రెండు నివేదికనలను రెడ్‌క్రాస్ సిఫారసు చేసింది. తదుపరి ఆరోగ్య సంక్షోభాన్ని దీటుగా ఎదుర్కొనేలా ఇప్పుడే సిద్ధమయ్యేందుకు కరోనా మహమ్మారి ఒక మేల్కొలుపు కావాలి అని ఐఎఫ్‌ఆర్‌సి సెక్రటరీ జనరల్ జగన్ చాపాగైన్ సూచించారు. ఈ క్రమంలో విశ్వాస పెంపుదల, సమానత్వ చర్యలు, స్థానిక ఆరోగ్య నెట్‌వర్క్‌లను నిర్మించడం చాలా ముఖ్యమని ఐఎఫ్‌ఆర్‌సి పేర్కొన్నది.

ఆరోగ్య, సామాజిక, ఆర్థిక లోపాలను పరిష్కరించాలని సిఫారసు చేసింది. ప్రపంచ దేశాలు 2025 నాటికి దేశీయ ఆరోగ్య రంగానికి కేటాయింపులను స్థూల దేశీయో త్పత్తిలో ఒక శాతానికి పెంచాలని, గ్లోబల్ హెల్త్ ఫైనాన్స్‌ను యేడాదికి కనీసం 15 బిలియన్ డాలర్లు పెంచాలని సూచించింది. కేవలం ఒకటి మాత్రమే కాకుండా వివిధ రకాల విపత్తులను ఏకకాలంలో ఎదుర్కొనేందుకు దేశాలు సం సిద్ధంగా ఉండాలని పేర్కొంది.



# కీలకంగా చైనా రక్షణ బడ్జెట్

**న్యూఢిల్లీ,జనవరి 31:** ఇటీవలి కాలంలో చైనా చొరబాట్లు భారీగా పెరిగాయి. దీనికి తోడు దాయాది పాక్ ఉగ్రవాదాన్ని దేశంపైకి ఉసిగొల్పుతూ భారత వృద్ధిఇ అడ్డుకోవడానికి ప్రయత్నాలు మానుకోవడం లేదు. ఈ క్రమంలో సైన్యంపై భారత వ్యయాలు చాలా కీలకంగా మారాయి. సైన్యం ఆధునీకీకరణ, కీలక ప్రదేశాల్లో మౌలిక వసతులు, ఆధునిక రక్షణ వ్యవస్థలు అత్యవసరంగా మారాయి. ఈ క్రమంలో మనం చైనా, పాకిస్థాన్‌లతో పోలిస్తే ఎక్కడ ఉన్నామనేది చాలా కీలకంగా మారింది. ఆధునిక భారత్ మోడీ ప్రభుత్వం హయాంలో మిలిటరీని శక్తివంతంగా మార్చే ప్రయత్నం వేగం పుంజుకుంది. భారత్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు ఎంత విద్వేషంగా ఉన్నా మన భద్రతకు అతిపెద్ద సవాలు పాకిస్థాన్ కాదు, చైనా అన్నది భారత్ గ్రహించింది. పాక్ ఉద్దేశాలు దారుణంగా ఉన్నప్పటికీ ఆయుధాల వ్యూహాత్మక తయారీ, రక్షణ బడ్జెట్ వంటి విషయాల్లో మన ముందు ఎక్కడా నిలబడలేదు. అందుకే చైనాపై భారత్ గురి చాలా కీలకమైంది. 2021లో పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 11.3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇదే కాలంలో భారత్ రక్షణ బడ్జెట్ 76.6 బిలియన్ డాలర్లుగా ఉండడం విశేషం. అంటే ఇది పాక్ వెచ్చిస్తున్న దాని కంటే దాదాపు 7 రెట్లు అధికం. అయితే చైనాతో గణాంకాలను పోల్చినప్పుడు ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. రక్షణ బడ్జెట్ కేటాయింపుల విషయంలో అమెరికా మొదటిస్థానంలో ఉండగా, రెండవ స్థానంలో చైనా, మూడవ స్థానంలో భారత్ నిలిచాయి. భారత్ తన రక్షణ బడ్జెట్ క్రమంగా పెంచుకుంటూ ముందుకు సాగటం ప్రాముఖ్యతను చూపుతోంది. ప్రస్తుతం భారత్ వెచ్చిస్తున్న మొత్తం రోణకు సరిపోతుందా అనే అనుమానాలు చాలా మందిలో ఉన్నాయి. భారత ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రక్షణ కోసం రూ.5.25 లక్షల కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్‌ను ఉంచింది. ఇది ప్రభుత్వం చేస్తున్న మొత్తం వ్యయంలో దాదాపు 13.3 శాతంగా ఉంది. 2020లో భారత్ రక్షణకోసం 72.94 బిలియన్ డాలర్లు అంటే జిడిపిలో 2.9శాతానికి సమానమైన మొత్తాన్ని ఖర్చు చేసింది. ప్రపంచ బ్యాంకు వివరాల ప్రకారం 2021లో చైనా సైనిక వ్యయం 239.35 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ఇది భారత్ వెచ్చిస్తున్న మొత్తం కంటే దాదాపుగా నాలుగు రెట్లు అధికమైనది. గడచిన దశాబ్దకాలంగా చైనా-భారత్ చేస్తున్న రక్షణ వ్యయాల మధ్య వ్యత్యాసం భారీగా పెరుగుతూ వచ్చింది. 2010లో భారత్ సైనిక వ్యయం 46.09 బిలియన్ డాలర్లుగా ఉండగా, చైనా ఇదే సమయంలో రక్షణ రంగం కోసం 105.22 బిలియన్ డాలర్లను ఖర్చుచేసింది. ఈ క్రమంలో భారత్ కంటే వేగంగా చైనా తన రక్షణ వ్యయాన్ని వేగంగా పెంచుకుంటూ పోతోంది. ప్రపంచ పెద్దన్న అమెరికాను తలదన్నే స్థాయిలో తన సైన్యాన్ని నిలపాలనేది చైనా అసలు వ్యూహంగా కనిపిస్తోంది.

# పుతిన్ నాపై క్షిపణి దాడిచేస్తానన్నాడు బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్



**లండన్, జనవరి 31:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతన్ తనపై క్షిపణిని ప్రయోగిస్తానని బెదరించారని, ఉక్రెయిన్‌పై రష్యాదళాల దండయాత్రకు ముందే ఈ హెచ్చరికలుచేసారని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ పేర్కొన్నారు. ఒక ఫోన్‌కాల్‌తో తనకు ఈ హెచ్చరిక అందిందని, గత ఏడాది ఫిబ్రవరి 24వ తేదీ ఉక్రెయిన్‌పై దండయాత్రకు ముందే ఈ హెచ్చరిక వచ్చిందని బోరిస్ జాన్సన్‌ప్రకటించిన ఈకథనాన్ని బిబిసి డాక్యుమెంటరీ ప్రసారంచేసింది. జాన్సన్ మరికొందరు పాశ్చాత్యదేశాల నాయకులు క్యీవ్‌పై ఆందోళన వ్యక్తంచేస్తూ వెంటనే ఉక్రెయిన్‌కు మద్దతు ప్రకటించి రష్యా దాడిని ప్రతిఘటించే ప్రయత్నాలుచేసినందుకే తనపై క్షిపణి దాడిని హెచ్చరించారని బోరిస్ వెల్లడించారు. నేను మిమ్మల్ని బాధించను, అయితే క్షిపణితో దాడిజరుగుతుంది, అది కేవలం ఒకే ఒక్కనిమిషం చాలు అని పేర్కొన్నట్లు జాన్సన్ వెల్లడించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీకి పాశ్చాత్యదేశాల నేతల్లో మద్దతుపలికిన మొట్టమొదటి వ్యక్తి బ్రిటన్ ప్రధాని. యుద్ధానికి ముందు ఉక్రెయిన్ నాటోలో చేరేందుకు అవకాశాలు లేవని కూడా రష్యా అద్యక్షుడికి నచ్చచెప్పామని యుద్ధం అంటూ జరిగితే నాటో మరింతగా విస్తరిస్తుందని, రష్యా సరిహద్దులకు నాటో విస్త రిస్తుందని కూడా చెప్పానన్నారు. నాకు తెలిసినంతవరకూ సమీపభవిష్యత్తులో నాటోలో ఉక్రెయిన్ చేరే అవకాశాలు లేవని స్పష్టంచేస్తే పుతిన్ ఆశ్చర్యం వ్యక్తంచేసాడన్నారు.

# భారత్‌లో గతేడాది 165 మందికి మరణశిక్షలు

**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశవ్యాప్తంగా ట్రయల్‌కోర్టులు 2022లో 165 మందికి మరణశిక్షలు విధించాయి. దీంతో గతేడాది చివరినాటికి మరణశిక్షను ఎదుర్కొంటున్న మొత్తం ఖైదీల సంఖ్య 539కి చేరింది. 2000 తర్వాత ఒక్క ఏడాదిలో ఇంతమందికి మరణశిక్షలు విధించడం ఇదే తొలిసారి. డెత్ పెనాల్టీ ఇన్ ఇండియా, యాన్యువల్ స్టాటిస్టిక్స్ రిపోర్టు 2022 పేరుతో జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలోని ప్రాజెక్టు 39ఎ ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం గతేడాది గుజరాత్‌లో అత్య ధికంగా 51 మందికి మరణశిక్షలు పడ్డాయి. అందులోనూ ఒక బాంబు పేలుడు కేసులో అహ్మదాబాద్ కోర్టు 38 మందికి ఉరిశిక్ష విధించింది. 2016 తర్వాత ఒక్క కేసులో ఇంతమందికి మరణ దండన విధించడం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఉరిశిక్ష పడ్డ 539 మంది ఖైదీల్లో అత్యధికులు ఉత్తరప్రదేశ్‌లో ఉండగా, తర్వాతి స్థానాల్లో గుజరాత్, ఝార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, హర్యానా, కేరళ, రాజస్థాన్,బీహార్, తమిళనాడు, తెలంగాణ, ఒడిశా, అస్సాం, పంజాబ్ ఉన్నాయి. 2022లో 2022లో కోర్టులు 57 హత్యకేసులు, 47 హత్య, లైంగిక నేరాల్లో, 39 ఉగ్రవాద నేరాల్లో, 8 కిడ్నాపింగ్, మర్డర్ కేసుల్లో, 5 చిన్నారులపై అత్యాచార కేసుల్లో మరణ శిక్షలు విధించాయి. ఇందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. గత యేడాది ట్రయల్ కోర్టులు మరణశిక్ష విధించిన కేసుల్లో 51.28 శాతం లైంగిక నేరాలకు సంబంధించినవే. 2015 తర్వాత మరణశిక్షలు పడ్డవారి సంఖ్య 40 శాతం పెరిగింది. అప్పిలేట్ కోర్టులు ఈ కేసులను వేగంగా పరిష్కరించక పోవడం వల్ల మరణశిక్ష పడ్డ వారి సంఖ్య నానాటికీ పెరుగుతూ వస్తోంది. 2022లో హైకోర్టులు 68, సుప్రీంకోర్టు 11 కేసులను మాత్రమే పరిష్కరించాయి. హైకోర్టులు విచారించిన 68 కేసుల్లో 101 మంది ఉండగా, అందులో ముగ్గురికి మరణశిక్ష ఖరారైంది. 48 మంది మరణశిక్ష యావజ్జీవశిక్షగా మారింది. 43 మంది నిరపరాధులుగా విడుదలయ్యారు. ఆరు కేసులను మళ్లీ విచారించమని ట్రయల్ కోర్టుకు పంపారు. ఒక దోపిడీ, హత్యకేసులో మాత్రం ట్రయల్‌కోర్టు విధించిన యావజ్జీవ శిక్షను బాంబే హైకోర్టు మరణశిక్షగా మార్చింది. హైకోర్టులు ఇలా శిక్ష పెంచడం 2016 తర్వాత ఇది రెండోసారి. సుప్రీంకోర్టు విచారించిన 11 కేసుల్లో 15 మంది నిందితులు ఉండగా అందులో అయిదు గురు నిర్దోషులుగా విడుదల య్యారు. 8 మంది మరణశిక్షను యావజ్జీవశిక్షగా మార్చింది. ఇద్దరి మరణశిక్షను ఖరారు చేసింది. దర్యాప్తు సరిగా లేకపోవడం, పోలీసులు, ప్రాసిక్యూషన్, ట్రయల్ కోర్టు లు నిబంధనలను సరిగా అనుసరిం చక పోవడం కారణంగా అయిదుగురికి దోషవిముక్తి కల్పించింది.



# రష్యా దాడుల్లో ఐదుగురు మృతి

**కీవ్, జనవరి 31:** రష్యా జరిపిన తాజా దాడిలో తమ దేశానికి చెందిన ఐదుగురు పౌరులు మరణించారని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఓ మహిళ ఉన్నారని, 13మంది గాయపడ్డారని తెలిపారు. ఈశాన్యప్రాంత నగరం ఖేర్సన్‌పై రష్యా దాడులకు పాల్పడుతోందని వారు తెలిపారు. ఖేర్సన్‌పై జరిగిన తాజా దాడుల్లో కొన్ని నివాస భవనాలు, ఓ ఆస్పత్రి, ఓ పాఠశాల, బస్‌స్టేషన్, బ్యాంక్, పోస్టాఫీస్ ధ్వంసమయ్యాయని వివరించారు. మరోవైపు ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో రష్యా,ఉక్రెయిన్ దళాల మధ్య పోరాటం జరుగుతోంది.

## పుతిన్‌నే ఎక్కువగా నమ్ముతా!

# ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జనవరి 31:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దేశ ఇంటెలిజెన్సీ గురించే సంచలన వ్యాఖ్యలుచేశారు. తన దేశ ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేసే వాళ్ల కంటే కూడా రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్‌నే విశ్వసిస్తా అంటూ ట్రంప్ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఒక్కసారిగా యుఎస్‌లోని రిపబ్లికన్లు, డెమొక్రటిన్ సభ్యులు విస్మయానికి గురయ్యారు. యుఎస్ ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేసే వాళ్ల గురించి, వారి పనితం గురించి తక్కువ చేసి మాట్లాడడాన్ని మిగతా నాయకులంతా తీవ్రంగా ఖండించారు. పైగా రష్యా అధ్యక్షుడి గురించి ప్రస్తావించడం వారికి మరింత ఆగ్రహం తెప్పించింది. ఈ మేరకు ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో తన నమ్మకాలు మారయంటూ, సిఐఎ, నాసా, ఎఫ్‌బిఐ వంటి సైబర్ సెక్యూరిటీతో సహా గూఢచార సంస్థలను తక్కువ చేస్తూ రాసుకొచ్చారు. పైగా ఇలాంటి స్థితిలో తాను రష్యా అధ్యక్షుడినే ఎక్కువగా నమ్ముతానంటూ పోస్ట్ పెట్టారు. 2018లో అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లో ఉండగా కూడా పుతిన్‌కి మద్దతుగా మాట్లాడుతూ నెగిటివ్ ఇంప్రెషన్‌ని కొని తెచ్చుకున్నారు. ఈ విషయమై ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ, పదవిని కోల్పోయినప్పుడూ పలు విమర్శలు ఎదుర్కొన్నారు కూడా. అదీకాకుండా 2016 యుఎస్ ఎన్నికల్లో రష్యా అధ్యక్షుడు ప్రమేయం ఉన్నట్లు ఇంటిలిన్సీ నిర్ధారించడాన్ని కూడా ట్రంప్ అంగీకరించడంతో విమర్శల పాలయ్యాడు.దీని ఫలితంగా రష్యా ప్రమేయానికి సంబంధించి యుఎస్ న్యాయశాఖకు చెందిన ప్రత్యేక న్యాయవాది రాబర్ట్ ముల్లర్ నేతృత్వంలో అతని అంతర్గత సభ్యులను సంవత్సరాల తరబడి విచారించింది. ఇది ఒక రకంగా ట్రంప్ రాజకీయ జీవితాన్ని నష్టపరిచేందుకు దారితీసింది. చివరికి అధ్యక్షుడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడమే కాకుండా సంబంధం లేని వ్యక్తులు కూడా ఈ ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇటీవలే ఆయన తాను అధ్యక్షుడిగా ఉంటే రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆరోపించేవాడిని అంటే పోస్ట్ పెట్టి వార్తల్లో నిలిచారు.



# ప్రపంచాన్ని హడలెత్తిస్తున్న మాయదారి కరోనా

## 67.5౹కోట్లకు పెరిగిన కరోనాకేసులు
## 67.6౹ లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 31:** ప్రపంచ దేశాల్లో కరోనా మహమ్మారి ఇప్పటికీ హల్‌చల్‌చేస్తూనే ఉంది. చిన్నదేశాల్లో అయితే మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 67.51 కోట్ల మందికి కరోనాసోకి 67.61 లక్షలమందిచనిపోయారు. మరో 42,136 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.74కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.09 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా సోకి 24.47 కోట్ల మందిసతమతం అవుతుంటే వారిలో 20.05 లక్షలమంది చనిపోయారు. రికవరీలపరంగా 24.04 కోట్లమంది కోలుకోగా మరో 23.20 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.33 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.96 లక్షలమందిచనిపోయారు. మంరో 11.82 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. మరో 8730 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.27 కోట్ల మందికికరోనాసోకి వారిలో 15.29 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 19.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.

దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.47 లక్షలమంది చనిపోయారు. మరో 10,233 మందికి విషమించింది. రికవరీలు 6.58 కోట్లకుపైగా నమోదు కాగా మరో 5.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల మందికికరోనా సోకి వారిలో 2,58,499 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లమందికిపైగ ఆనమోదుకాగా మరో 4,55,800 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.

ఇక 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదయి వాటిలో 25,232 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.37 కోట్లకు పైగా ఉంటే మరో 1,44,280 మంది మృత్యువుతో పోరాటం చేస్తు న్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఈ దేశాల నుంచి నివేదికలువెళ్లాయి.

# వీల్‌చెయిర్ కోసం ఎయిర్‌పోర్టులో వేచి ఉన్న ఖుష్బు సుందర్

**చెన్నై, జనవరి 31:** చలనచిత్రరంగంనుంచి రాజకీయాల్లోకి వచ్చిన నటీమణి ఖుష్బుసుందర్ ఎయిర్ ఇండియా సేవలపై ఆగ్రహం వ్యక్తంచేసారు. చెన్నై ఎయిర్‌పోర్టులో మోకాలికి జరిగిన శస్త్రచికిత్సతో ఇబ్బందిపడుతున్న తాను వీల్‌చైర్‌కోసం 30 నిమిషాలపాటు వేచి ఉండాల్సి వచ్చిందని ఆమె వాపోయారు. ఎయిర్‌ఇండియా సిబ్బంది వద్ద కనీసం వీల్‌చెయిర్‌కూడా లేదని, మోకాలి గాయంతో ఉన్న ప్రయాణీకులను తీసుకెళ్లేందుకు వీల్‌చెయిర్ వ్యవస్థ మీకు లేదా అని ప్రశ్నించారు. 30 నిమిషాలపాటు చెన్నై ఎయిర్‌పోర్టులో వేచి ఉండాల్సి వచ్చిందని, ఎంతో నొప్పి బాధను భరిస్తూ మరొక సంస్థనుంచి తాను వీల్‌చెయిర్‌ను రప్పించుకుని వెళ్లాల్సి వచ్చిందని ఇకనుంచిఅయినా సేవలను మెరుగుపరచాలని ఖుష్బు సుందర్ పేర్కొన్నారు. ఎయిర్‌ఇండియా ఖుష్బుకు జరిగిన అసౌకర్యంపై క్షమాపణలు చెప్పింది. మా చెన్నై ఎయిర్‌పోర్టు టీమ్‌తో వెంటనే సంప్రదించి తక్షణ చర్యలు తీసుకుంటామని ఎయిర్ ఇండియా ఖుష్బు సుందర్ ట్వీట్‌కు స్పందించింది. గత ఏడాదే మూడు అంతర్జాతీయ విమాన సంస్థల్లో ప్రయాణీకుల అనుచిత ప్రవర్తనలు జరిగిన సంఘటనలు మరువకముందే ఎయిర్ ఇండియాకు మరో ట్వీట్ కొంత చిక్కులు తెచ్చింది. 52 ఏళ్ల సుందర్ కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో 2020లో చేరారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 65

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,784

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 65 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,784కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,289 మంది కోలుకోగా 1755 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,133కి చేరగా,79,88,648 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,688కి చేరింది.అందులో 67,56,922మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,881 చేరింది.అందులో 40,32,433మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,655కి చేరింది.అందులో 35,56,560 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ట్రాన్స్‌జెండర్‌ను వివాహమాడిన పంజాబ్ యువకుడికి వేధింపులు

**చండీగఢ్, జనవరి 31:** ట్రాన్స్‌జెండర్‌ను వివాహం చేసుకున్న ఓ యువకుడిని బంధువులు వేధిస్తున్న ఘటన పంజాబ్‌లో వెలుగు చూసింది. అమృత్‌సర్‌కు చెందిన అర్జున్, రవి ఒకేచోట పని చేస్తూ దగ్గరయ్యారు. వారిద్దరి మధ్యా విడదీయలేని స్నేహం..ప్రేమగా మారింది. దాంతో, ఒకరితో ఒకరు కలిసి జీవించాలని నిర్ణయించు కున్నారు. అందుకు అనుగుణంగా రవి తనకు లింగ మార్పిడి శస్త్ర చికిత్స చేయిం చుకున్నారు. అనంతరం తన పేరును మీన్ రియాగా మార్చు కున్నారు. ఇరువురూ గతేడాది వివాహం చేసుకున్నారు. ఒక పాపను దత్తత తీసుకొని ఆనందంగా గడుపుతున్నారు. అయితే, తమ కుమారుడు అమ్మాయిగా మారడాన్ని రియా కుటుంబం జీర్ణించుకోలేకపోయింది. దాంతో, అర్జున్‌పై బెదిరింపులకు పాల్పడటం ప్రారంభించారు. ఈ ఏడాది జనవరి 14న భోగీ సందర్భంగా తమ ఇంటికి వచ్చి తనను అసభ్య పదజాలంతో తిట్టారని అర్జున్ తెలిపారు. తనపై భౌతిక దాడికి కూడా పాల్పడ్డారని ఆయన వాపోయారు. తనపై వేధింపులు ఆపకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని వారిని హెచ్చరించానని అర్జున్ తెలిపారు. మరోవైపు రియా కుటుంబసభ్యులు ఇప్పటికే(గతేడాది మార్చిలో) అర్జున్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడు రవికి అర్జున్ లింగమార్పిడి చేయించారని వారు తమ ఫిర్యాదులో పేర్కొ న్నారు. కాగా, తాను రియాలేని జీవితాన్ని ఊహించలేనని అర్జున్ అంటున్నారు. ఆమె తనకు దేవుడిచ్చిన వరమని అర్జున్ అన్నారు.




# అత్యాచారం కేసులో ఆశారాంకు మరోసారి జీవితఖైదు

**గాంధీనగర్, జనవరి 31:** ఆధ్యాత్మికవేత్త ఆశారాం బాపూ మరో అత్యాచార కేసులో దోషిగా తేలారు. ఈ కేసులో ఆయనకు జీవితఖైదు విధిస్తూ గుజరాత్ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. కాగా ఇప్పటికే ఆయన మరో రేప్ కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. దాదాపు పదేళ్లక్రితం నాటి అత్యాచారం కేసులో గాంధీనగర్ కోర్టు ఆశారాంను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. 2013లో గుజరాత్ మోతేరాలోని ఆశారం బాపూ ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు సూరత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001 నుంచి 2006 మధ్య ఆశారాం తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశారంతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో సుదీర్ఘ విచారణ చేపట్టిన గాంధీనగర్ సెషన్స్ కోర్టు ఆశారాంను దోషిగా తేల్చుతూ నిన్న తీర్పు వెలువరించింది. సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఆశారం బాపూ భార్య సహా మిగిలిన ఆరుగురు నిందితులను కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. నేడు ఆశారాంకు జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. కాగా గతంలో జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో ఓ 16 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసులోనూ ఆయన దోషిగా తేలారు. ఈ కేసులోనూ జీవితఖైదు పడటంతో 2018 నుంచి జోధ్‌పూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు.



# అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై యడియూరప్ప కీలక వ్యాఖ్యలు

**బెంగళూరు, జనవరి 31:** త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై మాజీ సిఎం, బిజెపి నేత బిఎస్ యడియూరప్ప కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తన వయసు 80 యేళ్లని ఇక ఎన్నికల్లో పోటీ చేయబోనని చెప్పారు. బెళగావిలో జరిగిన ఓ కార్యక్రమలో ఆయన ఈ మేరకు ప్రకటనచేశారు. అయితే తాను ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనప్పటికీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని యడియూరప్ప స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బిజెపిని మరోసారి అధికారంలోకి తెస్తానని పేర్కొన్నారు. అలాగే తనకు జాతీయ రాజకీయాల పట్ల ఆసక్తి లేదని, కర్ణాటకకే పరిమితం అవుతానని యడ్డీ స్పష్టం చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ తనను కేంద్రానికి రమ్మని అప్పుడే అడిగారని, కానీ తాను మాత్రం సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేశారు. తన ఇద్దరు కుమారులు రాఘవేంద్ర, విజయేంద్ర కూడా పార్టీ కోసం కష్టపడుతున్నారని, రాష్ట్ర నలుమూలలు తిరిగి బిజెపిని బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నారని యడ్డీ వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 140 స్థానాల్లో విజయం సాధిస్తుందని యడియూరప్ప ధీమా వ్యక్తంచేశారు. గలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని చెప్పారు. రెండు సార్లు సర్వే చేసిన తర్వాత గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని చెప్పారు. ఈ యేడాది ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మేఘాలయ, మిజోరాం, నాగల్యాండ్, త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో ఏప్రిల్ లేదా మేలో ఎన్నికలు నిర్వహించే అవకాశముంది.





దక్కన్ మాల్ కూల్చివేత సమయంలో

# కుప్పకూలిన భవనం

## తప్పిన పెను ప్రమాదం

హైదరాబాద్ (బేగంపేట), జనవరి 31,ప్రభాతవార్త: సికింద్రాబాద్ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్ట మినిస్టర్ రోడ్డులో గడచిన కొద్ది రోజుల క్రితం భారీ అగ్ని ప్రమాదం సంభవించిన భవనం కూల్చివేత పనులు చేపట్టిన విషయం పాఠకులకు విదితమే.అయితే మంగళవారం కూడా యధావిధిగా భవనం కూల్చివేత పనులు ప్రారంభించారు.భారీ యంత్రంతో ఈ భవనాన్ని కూల్చివేస్తుండగా ఒక్క సారిగా భవనం మొత్తం కుప్పకూలింది.5 అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలడంతో ఆ ప్రాంతంలోని వారు కొంత భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో భవనం సమీపంలో ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది.భవనం కుప్ప కూలిన ప్రాంతాన్ని జీహెచ్ఎంసీ,పోలీస్,రెవెన్యూ,తదితర విభాగాల అధికారులు సందర్శించి పరిశీలించారు.బస్తీవాసుల నివాసాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకపోవడంతో మంత్రితలసాని శ్రీనివాస్‌యాదవ్‌తోపాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



మంగళవారం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని . చిత్రంలో ఎమ్మెల్యేలు దానం, ముఠా తదితరులు

## క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి కృషి: మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: రాష్ట్రంలోని క్రిష్టియన్ మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభి వృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం నారాయణగూడలోని చర్చిలో జరిగిన యునైటెడ్ క్రిస్టియన్స్, పాస్టర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఐక్యతతోనే ఏదైనా సాధించగలమన్న విషయాన్ని గుర్తించి క్రిస్టియన్ మైనారిటీలు అంతా ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉదన్నారు. అన్ని జిల్లాలు మండలాలవారిగా కమిటీలను ఏర్పాటు చేసుకుంటే సమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఈ కమిటీల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైనవారికి అందించవచ్చునని చెప్పారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో కోనసాగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ అమలు జరగడం లేదని మంత్రి స్పష్టం చేశారు. క్రైస్తవుల ఆత్మగౌరవాన్ని మరింతగా పెంపోందించే విధంగా ఉప్పల్‌లో రెండు ఎకరాల భూమిలో 'క్రిస్టియన్ భవన్' నిర్మాణం కోసం పది కోట్ల రూపాయలు కేటాయించిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్, ప్రతినిధులు జోయెల్, రిచర్డ్, సురేష్‌మనోహరన్, ఆశీర్వాదం, పురుషోత్తం, అనిల్‌కుమార్, హేమలత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వి.హనుమంతరావు

## మార్చిలో భారత్‌జోడో అండర్ 19 క్రికెట్ టోర్నీ

### బిసిసిఐ జిఎస్ పదవికి జైషా తక్షణమే రాజీనామా చేయాలి: విహెచ్ డిమాండ్

హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 31 ప్రభాతవార్త: ఎఐసిసి నేత రాహుల గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర విజయవంతం అయిన సందర్భాన్ని పురస్కరించుకుని మార్చిలో భారత్ జోడో క్రికెట్ అండర్ 19 టోర్నమెంట్‌ను నిర్వహిస్తామని రాజ్యసభ మాజీ సభ్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఎల్‌డి స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర విజయవంతం అయ్యిందని, దేశవ్యాప్తంగా ప్రజలనుంచి అపూర్వ స్పందనలభించిం దన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా కుమారుడు జైషా బిసిసిఐ జనరల్ సెక్రటరీగా మూడేళ్ళపాటు పదవి కాలం ముగిసినప్పటికి ఇంకా పదవిలో కోనసాగుతున్నారని ఆరోపించారు.గత ఏడాది సెప్టెంబరు 30 నాటికి పదవి కా లం ముగిసందన్నారు. లోథా కమిటీ నిబంధనల్ని బిసిసిఐ పాటించడం లేదని విమర్శించారు. జైషా పదవి కాలం ముగిసినా బిసిసిఐలో వివాదాలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలనే కుంటి సాకుతో ఇంకా కోనసాగడం సరైన పద్ధతి కాదని, తక్షణమే పదవికి రాజీనామా చేయాలని హనుమంతరావు డిమాండ్ చేశారు. జైషా బిసిసిఐ ఎన్నికల్లో తిరిగి ఎన్నికైతే తమకు ఏలాంటి అభ్యంతరం లేదని ఆయనకు నిజంగా బలం ఉంటే ఎన్నికలకు వెళ్ళాలని, వాళ్లచేతుల్లో అధికారం ఉందని ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని హనుమంతరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేత శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రేడ్-2 భాషా పండితుల సహాయ నిరాకరణ

## 9, 10 తరగతులకు పాఠాలు బోధించకుండా నిరసన

### పదోన్నతుల్లో మొండిచేయి చూపడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని గ్రేడ్-2 భాషా పండితులు నేటి(బుధవారం) నుంచి సహాయ నిరాకరణ చేపట్టనున్నారు. తాము పనిచేస్తున్న ఉన్నత పాఠశాలల్లోని 9, 10 తరగతి విద్యార్థు నేటి నుంచి విద్యా బోధన చేయబోమని పండిత జేఏసీ ప్రకటించింది. రాష్ట్రంలో పండితులకు దక్కాల్సిన పదోన్నతులను కోర్టు కేసులు అంటూ మొండిచేయి చూపించి ఇతర ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వం, అధికారులు యుద్ధప్రాతిపదికన పనులను వేగవంతం చేయడంతో తాము రాష్ట్ర వ్యాప్తంగా సహాయనిరాకరణ చేయాలని నిర్ణయించినట్టు పండిత జేఏసీ నాయకులు జగదీష్, నర్సింహులు, చక్రవర్తుల శ్రీనివాస్, గౌరీ శంకర్‌రావు, కాంతి కృష్ణ, ఎండీ అబ్దుల్లా మంగళవారం ప్రకటించారు. ఈ విషయాన్ని పండిత జేఏసీ నాయకుల ఇప్పటికే విద్యాశాఖ మంత్రి, విద్యా శాఖ కార్యదర్శి,పాఠశాల విద్య డైరెక్టర్‌తోపాటు జిల్లా విద్యాశాఖాధికారులకు తెలియజేశారు. మంగళవారం తాము పనిచేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కూడా లేఖ ద్వారా తెలియజేసినట్టు జేఏసీ నేత చక్రవర్తుల శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భాషలను, సంస్కృతిని గౌరవిస్తూ చారిత్రకంగా ఇచ్చిన మాట, వెలువరించిన జీవోలు 2, 3, 9, 10 అలా ఉండగానే వాటిని అమలు చేయకుండా.. గ్రేడ్-2 భాషా పండితులకు పదోన్నతుల్లో నెలకొన్న సందిగ్ధతను తెల్చకుండా కోర్టు కేసులను త్వరగా పరిష్కరించకుండా గ్రేడ్-2 పండితులకు పదోన్నతులు ముప్పట లేకుండానే ఇతర సంఘాల ఒత్తిడితో ముందుకు వెళ్లడానికి అధికారులు నిర్ణయించడాన్ని పండిత జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే తమ జాబ్‌చార్ట్ ప్రకారం నేటి(బుధవారం 1) నుంచి ఉన్నత పాఠశాలల్లోని 6, 7, 8 తరగతుల విద్యార్థులకు మాత్రమే బోధన చేస్తామని, 9, 10 తరగతుల వారికి చేయబోమని (గ్రేడ్-2 తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులు, పీఈటీలు స్పష్టం చేశారు. తమ అప్‌గ్రేడేషన్ వ్యవహారం కోర్టులో ఉన్నందున తమకు పదో న్నతులు ఇవ్వకుండా పక్కన బెట్టిన నేపథ్యంలో అందుకు నిరసనగా తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు పండిత జేఏసీ స్పష్టం చేసింది. జాబ్ చార్ట్ మేరకు తాము పనిచేయాల్సిన 6, 7,8 తరగతుల వారికి మాత్ర మే బోధన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వంలోని పెద్దలు ఈ సమస్యపై దృష్టి సారించి సమస్య పరిష్కారానికి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావడం, కోర్టు తుది తీర్పుకు లోబడి పదోన్నతులు కల్పించడం ద్వారా సమస్యను పరిష్కరించాలని పండిత ఐక్యవేదిక ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేస్తుంది.

# సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారం విశిష్టమైంది

## పద్మభూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

### కుప్పిలి పద్మకు సాహితీ పురస్కారం ప్రదానం

హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 31 ప్రభాతవార్త : శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి పురస్కారం విశిష్టమైనది మాత్రమే కాదు చాలా పవిత్రమైనదన్న పద్మభూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. తన శ్రీమతిని మనస్సులో నిండుగా నింపుకొన్న సినారె, తల్లిపట్ల అవ్యాజానురాగాలు, ఆరాధనాతత్వాన్ని ప్రోదిచేసి ఏర్పాటుచేసిన ఈ సాహితీ పురస్కారంపట్ల సినారె కుటుంబ సభ్యులు, కుమార్తె గంగ, అల్లుళ్ల, మనువరాళ్లకు అభినందనలు తెలిపారు. చినవీరభద్రుడు మాట్లాడుతూ కుప్పిలి పద్మ ఒక ఈస్థటిక్ హీలర్ అని, ఒక స్త్రీ చదువుకుంటే ఒక కుటుంబమే చదువుకొంటున్నట్లని క్రితంలో అనేవారు కానీ నేడు ఒక స్త్రీ చదువుకొంటే ఒక తరం చదువుకున్నట్టేనన్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి, శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో మంగళవారం రాత్రి రవీంద్రభారతిలో రచయిత్రి కుప్పిలి పద్మకు శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మభూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆత్మీయ అతిథు లుగా ప్రముఖ సాహితీవేత్త డా. వాడ్రేవు చినవీరభద్రుడు, డా. సినారె మనువరాల్లు మనస్విని, అఃలలు, రసమయి వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎం.కె.రాము, వ్యాఖ్యాతగా కళారత్న ఎం.కె.ఆర్.ఆశాలత తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభకు డా. ఎం.కె.రాము స్వాగతోప న్యాసంలో గత 4 దశాబ్దాలుగా ఈ పురస్కారాన్ని రసమయి తరఫున అందజేస్తున్నామని తెలియజేస్తూ పురస్కార నేపథ్యం, పూర్వాపరాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఇతర అతిథుల చేతుల మీదుగా కుప్పిలి పద్మను ఘనంగా సత్కరించి శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారాన్ని, లక్షరూపాయల చెక్కును ప్రదానం చేశారు.



మంగళవారం రవీంద్రభారతిలో రచయిత్రి పద్మను సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారంతో సత్కరిస్తున్న లక్ష్మీప్రసాద్, చిరవీరభద్రుడు, మనస్విని, అఖిల, ఎం.కె.రాము తదితర అతిథులు

# బాలుడి జీవితాన్ని చిదిమేసిన మైనర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్

హైదరాబాద్ (హాయత్‌నగర్),జనవరి 31 ప్రభాతవార్త:మైనర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ బాలుడి జీవితాన్ని చిదిమేసింది. బాలుడు సైకిల్‌పై వెళ్తుండగా అతివేగంగా వచ్చిన బైక్ సైకిల్‌ను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతిచెందాడు. హాయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.... నాగోలు ఇంద్రప్రస్త కాలనీకి చెందిన ముదుగంటి సురేందర్‌రెడ్డి, స్వర్ణలక్ష్మిలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. వారు కొన్నేళ్ల పాటు న్యూజిలాండ్‌లో ఉన్నారు. వారికి కుమార్తె శ్రీజ, కుమారుడు సాయిశ్రీశాంత్‌రెడ్డి(13) ఉన్నారు. కొంత కాలం పాటు పిల్లలను అక్కడే చదివించినా ఐదేళ్ల క్రితం స్వదేశానికి వచ్చి ఇక్కడే ఉంటూ పిల్లలను కూడా ఇక్కడే చదివిస్తున్నారు. సాయి శ్రీకాంత్‌రెడ్డి సాగర్ రింగురోడ్డు సమీపంలోని అక్షర స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం 5.15 గంటలకు సాయి శ్రీశాంత్‌రెడ్డి మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ఇందు అరణ్య ఎదురుగా ఉన్న కొత్తరోడ్డులో సైకిల్ తొక్కడానికి వెళ్లారు. రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన 17 ఏళ్ల యువకుడు మరో యువకుడితో కలిసి బైక్‌పై అతివేగంగా వెళ్తూ సాయిశ్రీశాంత్‌రెడ్డి సైకిల్‌ను వెనుకనుంచి బలంగా ఢీకొట్టాడు. ప్రమాదంలో సాయి శ్రీశాంత్‌రెడ్డి తీవ్రంగా గాయపడగా... సమాచారం అందుకున్న శ్రీశాంత్‌రెడ్డి తండ్రి అతన్ని సొంత కారులో కామినేని ఆసుపత్రికి తరలించారు. కాగా... అతను చికిత్స పొందుతూ అర్ధరాత్రి దాటిన తరువాత 1.55 గంటలకు మృతిచెందాడు. సాయిశ్రీశాంత్‌కు ద్వంద్వ పౌరసత్వం ఉంది. తల్లిదండ్రులకు న్యూజిలాండ్ పౌరసత్వం ఉండడంతో పిల్లల చదువుకోసం వంతుల వారిగా నగరంలో ఉంటున్నారు. ప్రస్తుతం స్వర్ణలక్ష్మి న్యూజిలాండ్‌లో ఉన్నారు. ఆమె బుధవారం ఉదయానికి నగరానికి వచ్చిన తరువాత బాలుడి అంత్యక్రియలు జరుగనున్నాయి. ప్రమాదంలో బైక్‌నడుపుతున్న యువకుడితో పాటు వెనుకకూర్చున్న వ్యక్తి సైతం గాయాలపాలవగా... వారు సైతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బైక్‌నడుపుతున్న యువకుడిపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు బైక్‌ను ఇచ్చిన వారిపై కూడా కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

**బైక్ రైడింగ్ చిత్రీకరణ కారణంగా ...**

ఇందు అరణ్య ఎదురుగా కొత్తగా వేసిన రోడ్డు విశాలంగా ఉంటుంది. అటుగా వాహనాల రద్దీకూడా తక్కువగా ఉం టుంది. దీంతో ఆరోడ్డులో తరుచుగా అసాంఘీక కర్యాకలాపాలు కొనాసాగు తున్నాయన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. బైక్‌లతో అటువైపు రేసింగులు కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో మైనర్లు ఆదివారం సాయంత్రం మద్యం తాగి వాహనాలపై వేగంగా వస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సదరు రైడింగ్‌ను చిత్రీకరించడం చేస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలో బైక్‌ను నిర్లక్ష్యంగా నడిపి సైకిల్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది.

# విద్యుత్ బకాయిలు రూ.3,441.78 కోట్లను చెల్లించండి

## తెలంగాణ డిస్కంలపై ఎపి విద్యుత్ ఉత్పత్తి సంస్థ

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: విద్యుత్ బకాయిల కింద 3,441.78 కోట్ల రూపాయలను చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పిటీషన్‌లో బకాయిలను క్లియర్ చేయడంలో తెలంగాణ విద్యుత్ సంస్థల వైపు నుండి విపరీతమైన జాప్యం జరిగిందని దీని ఫలితంగా గత ఏడేళ్లలో దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు బకాయిలు పెరిగాయని పేర్కొంది. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన 3,441.78 కోట్ల రూపాయల బకాయిల్లో అసలు మొత్తానికి సంబంధించి ఎలాంటి వివాదం లేదని ఎపి విద్యుత్ ఉత్పత్తి సంస్థ (జెన్‌కో) అధికారులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల నుండి ఉన్నతాధికారులు ఒక ఒప్పందంపై సంతకం చేశారని, దీని ఆధారంగా అసలు మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. 3,411.78 కోట్ల రూపాయల అసలు బకాయిపై 15 శాతం వార్షిక వడ్డీ రేటు విధిస్తున్నందున ఆలస్య చెల్లింపు చార్జీలు ఇప్పటికి సుమారు 4 వేల కోట్ల రూపాయలకు పెరిగాయని ఎపి జెన్‌కో పేర్కొంది. అసలు మొత్తం చెల్లించడంలో జాప్యం, ఎక్కువ ఆలస్య చెల్లింపు చార్జీలు ఇవన్నీ తెలంగాణ విద్యుత్ సంస్థలపై మరింత ఆర్థిక భారాన్ని కలిగిస్తోందని తెలిపింది. అంతేకాకుండా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ నుండి విద్యుత్ ఉత్పత్తి, మరియు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు సరఫరా చేయడానికి తీసుకున్న రుణాన్ని గూర్చి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ప్రస్తావించింది. ఇందు కోసం తాము రుణాలు తీసుకొచ్చిన ఫైనాన్షియర్లకు 11.5 శాతం చొప్పున నెలవారీ చక్రవడ్డీని చెల్లించాల్సి ఉంటుందని ఎపి జెన్‌కో తెలిపింది.

దీన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు కనీసం అసలు మొత్తాన్ని క్లియర్ చేస్తే రుణ దాతలకు చెల్లించాల్సిన బకాయిలను క్లియర్ చేయడానికి తమకు ఎంతో సహాయం చేసినట్లవుతుందని తెలిపింది. కాగా తెలంగాణ విద్యుత్ బకాయిల విచారణ విషయమై ఈ నెల మొదటి వారంలో హైకోర్టులో మూడు సార్లు జాబితా చేయబడినప్పటికీ సమయాభావం కారణంగా విచారణ వాయిదా పడింది.

## 100 శాతం దాటిన యాసంగి

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: తెలంగాణలో ప్రస్తుత యాసంగి సాగు 100 శాతం దాటింది. రాష్ట్ర వ్యాప్తంగా 47,85,513 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా, 106.58 శాతం మేర 51,00,446 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో వరి 33,53,921 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను, 113.14 శాతం చొప్పున 37,94,492 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఈ మేరకు వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం కంది, మొక్కజొన్న, వరి తదితర ఆహార ధాన్యాలు 110.45 శాతం చొప్పున 47,82,235 ఎకరాల్లో సాగయ్యాయి. జొన్న 85,867 ఎకరాలు, మొక్కజొన్న 4,89,876 ఎకరాల్లో, శెనగలు 3,45786 ఎకరాల్లో సాగయ్యాయి.

అయితే వేరుశెనగ, సన్‌ఫ్లవర్ తదితర ఆయిల్ పంటల సాగు మాత్రం 68.72 శాతంగా 2,69,326 ఎకరాల్లో వేశారు. వేరుశెనగ 2,20,055 ఎకరాల్లో, సన్‌ఫ్లవర్ 18,972 ఎకరాల్లో వేశారు. ఇక రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 4,60,542 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు.

## ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాల గడువు పెంపు

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునే గడువును పొడిగిస్తూ ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మగళవారం ఒక ప్రకటనలో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు మంగళవారంతో గడువు ముగిసిందని సంస్థ అధికారులు తెలిపారు. ఈ గడువును ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకూ పొడిగించినట్లు వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దగ్గరలోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీల్లో సంప్రదించాలని సూచించారు.

## ఆర్టీసీ విజిలెన్స్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: ఆర్టీసీ విజిలెన్స్ విభాగం ఎస్పీగా డాక్టర్ సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్ భవన్‌లో మంగళవారం విధులు చేపట్టారు. ఇప్పటి వరకూ ములుగు ఎస్పీగా పనిచేసిన ఆయన్నుఇటీవల ఐపీఎస్‌ల బదిలీల్లో ఆర్టీసీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసంస్థ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు- 6

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31:రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 6 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,505 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4112 మందికి కరోనాపరీక్షలు నిర్వహించారు.ఇప్పటివరకు రాష్ట్రంలో 3,84,00, 499 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,369మంది కోలుకోగా (99.51శాతం) మంగళవారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 25కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 3 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# త్వరలో పిఆర్‌సి ప్రకటిస్తాం: మంత్రి జగదీశ్వర్‌రెడ్డి


హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు త్వరలోనే పిఆర్‌సిని ప్రకటిస్తామని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి విద్యుత్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ ఎన్.శివాజీ నేతృత్వంలో టిఈఈజేఏసీ ప్రతినిధులు మంగళవారం మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కలిశారు. విద్యుత్ ఉద్యోగులకు పిఆర్‌సి ఇప్పటికే పది నెలలు అలస్యం అయిందని, వెంటనే పిఆర్‌సిని ప్రకటించాలని మంత్రిని కోరారు. పిఆర్‌సి కోసం చిన్న ఉద్యోగులు, ఆర్టిజన్ కార్మికులతో పాటు విద్యుత్ ఉద్యోగులు ఎదురు చేస్తున్నారని మంత్రికి తెలిపారు. పిఆర్‌సితో పాటు ఈపిఎఫ్ నుంచి జిపిఎఫ్‌కు మార్పు, హెచ్ఆర్ఎ, ఇటీవల తెలంగాణ ట్రాన్స్‌కో ,జెన్‌కోలో 166మంది ఇంజనీర్ల రివర్షన్ విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఈసందర్భంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జేఏసీ ప్రతిని ధులతో మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ ఇంజనీర్లకు ఒక్కరికి కూడా అన్యాయం జరగన్వీమని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అలస్యం అయినాసరే ఆశించిన పిఆర్‌సి ఇవ్వడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. రివర్షన్ వచ్చిందని ఆందోళన అవసరం లేదని, కొంత ఆలస్యమైనా వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యలపై సిఎండీ ప్రభాకర్‌రావుతో చర్చించి ,ఇద్దరం కలిసి సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రిని కలిసినవారిలో టిజాక్ కన్వీనర్‌శివాజీ, రామేశ్వరయ్యశెట్టి, మాతంగి శ్రీనివాస్, ఆరోగ్యరాణి,నాజర్ షరీఫ్, తుల్జారాంసింగ్, సురేందర్‌రెడ్డి, తిరుపతయ్య,కరెంట్‌రావు,కార్తీక్ ,భాస్కర్ మాధవి, బాలాజీ, అంజన్‌రెడ్డి, పున్నానాయక్, ప్రవీణ్‌కుమార్,రాములు,యూసుఫ్, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జగదీశ్వర్‌డ్డికి వినిపత్రం ఇస్తున్న జేఏసీ కన్వీనర్ శివాజీ, రామేశ్వరయ్యశెట్టి తదితరులు

## ఎసిబికి చిక్కిన ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి

### రూ.2.25లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



పట్టుబడిన ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి కిరణ్‌కుమార్

ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకం కోసం ఓ ప్రైవేటు ఏజెన్సీ నుంచి రూ.రెండు లక్షల 25వేలు లంచం తీసు కుంటూ ఆదిలాబాద్ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కిరణ్ కుమార్ ఏసీబీకి చిక్కారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీ కేర్ యూనిట్‌లో 24 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకం కోసం దుర్గం లేబర్ ఏజెన్సీ కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి ఆదిలాబాద్ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు మూడు లక్షలు డిమాండ్ చేశారు. ఇందుకోసం దుర్గం ఏజెన్సీ యజమాని దుర్గం శేఖర్ 2.25లక్షల రూపాయలు లంచం ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. లంచం కోసం వేధిస్తున్న సంఘటనపై దుర్గం శేఖర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. మంగళవారం జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో పక్కాప్లాన్ ప్రకారం రూ.2.25లక్షల నగదు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కిరణ్‌కుమార్‌కు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారుల శాఖ డీఎస్పీ భద్రయ్య ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఉపాధి కార్యాలయంలో ఇంత పెద్ద మొత్తంలో లంచం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎంప్లాయిమెంట్ అధికారి కిరణ్‌కుమార్, జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి విజయలక్ష్మి మధ్యవర్తిగా ఉన్న రిమ్స్ జూనియర్ అసిస్టెంట్ తేజలపై వెంటనే కేసు నమోదు చేసుకొని నిందితులను కరీంనగర్ జిల్లా ఏసీబీ కోర్టుకు తరలించారు. ఏసీబీ దాడుల్లో డీఎస్పీ భద్రయ్యతో పాటు ఇన్స్ పెక్టర్ రవీందర్‌రెడ్డి, జానిరెడ్డి, తిరుపతి, సునీల్‌కుమార్ ఉన్నారు.

## నేటితో ఉపాధ్యాయుల బదలీల దరఖాస్తు గడువు ముగింపు

### మంగళవారం సాయంత్రం వరకు 63వేల దరఖాస్తులు

### రేపటితో సర్టిపికెట్ వెరిఫికేషన్ పూర్తి

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలకు దరఖాస్తుల ప్రక్రియ నేటి(బుధవారం)తో ముగియనుంది. గత నెల 28 నుంచి ఉపాధ్యాయుల బదలీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌లో భాగంగా దరఖాస్తులను 30 వరకు స్వీకరించాలని నిర్ణయించారు. అయితే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటున్న నేపథ్యంలో సర్వర్‌లో సమస్యలు తలెత్తడంతో దరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజుల సమయం పొడిగించడంతో నేటి వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. మంగళవారం సాయంత్రంవరకు రాష్ట్ర వ్యాప్తంగా 63వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు ప్రకటించారు.ఉపాధ్యాయుల బదలీలకోసం సమర్పించిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ఈప్రక్రియ ఫిబ్రవరి 2వరకు కొనసాగనుంది. ఇప్పటివరకు 63 వేల దరఖాస్తులు వచ్చాయని, నేడు కూడా దరఖాస్తులకు అవకాశం కల్పించిన నేపథ్యంలో మరో 10వేలకు పైగానే దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా సుమారు 72వేల వరకు దరఖాస్తులు వస్తాయని, వాటిలో 40వేల నుంచి 50వేల వరకు బదలీలు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# హైదరాబాద్‌లో ఆలస్యం కానున్న కొత్త జోన్ల ప్రారంభం

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: హైదరాబాద్ పోలీసు విభాగంలో కొత్తగా ఏర్పాటైన రెండు శాంతి భద్రతల జోన్‌ల ప్రారంభం ఆలస్యం కానుంది. ఇప్పటికే వున్న తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, మధ్య మండలాలతో పాటు తూర్పు..దక్షిణ మండలం, దక్షిణ..పశ్చిమ మండలాల పేరిట రెండు శాంతి భద్రతల మండలాలను సర్కారు ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ మండలాలకు ఇద్దరు డిసిపి స్థాయిలో గల ఇద్దరు డిసిపిలను నియమించడం విదితమే. వీరిద్దరు సిటీ కమిషనర్ ఆనంద్‌కు రి పోర్టు కూడా చేశారు. ఇద్దరు ఐపిఎస్‌లు విధుల్లో చేరడంతో సాంకేతికంగా ఈ జోన్లు ప్రారంభమైనట్లుగానే చెప్పాలి. కాని వాస్తవంలో నెలకొన్న మౌలిక వసతుల లేమి, కార్యాలయాల ఏర్పాటు వంటి అంశాల నేపథ్యంలో ఈ రెండు జోన్లు ఇంకా ప్రారంభం కాలేదు. ఇందులో తూర్పు..దక్షిణ మండలం పాతబస్తీలోని సైదాబాద్ వద్ద గల ఐఎస్ సదన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఇదివరకే నిర్ణయం తీసుకున్నారు. తూర్పు, దక్షిణ మండలాల పరిధుల్లోని కొన్ని పోలీసు స్టేషన్లను విడదీసి ఈ జోన్‌ను ఏ ర్పాటు చేస్తుండడం తెలిసిందే. అయితే ఐఎస్ సదన్ వద్ద డిసిపి స్థాయి విధులు నిర్వహించేందుకు వీలుగా కార్యాలయం ఏదీ లేకపోవడంతో కార్యాలయం ప్రారంభంపై అధికారులు వెనక్కు తగ్గారు. ఇదే ప్రాంతంలో గల సంతోష్ నగర్ ఎసిపి కార్యాలయాన్ని తూర్పు..దక్షిణ మండల జోన్ కార్యాలయంగా మార్చే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించినా సాంకేతికంగా ఇది కుదరలేదు. దీంతో తూర్పు..దక్షిణ మండల జోన్ కార్యాలయ ప్రారంభ వాయిదా పడింది. ఒకవేళ ఈ జోన్ కోసం తగిన కార్యా లయం అందుబాటులో లేకుంటే ఐఎస్ సదన్ పరిసరాలలో బల్దియా, రెవెన్యూ విభాగాల భవనాలలో తాత్కాలికంగా దీనిని ఏర్పాటు చేసే అవకాశాన్ని అధికారులు పరి శీలిస్తున్నారు. దీనిపై నాలుగైదు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకునే వీలుంది. అప్పటి వరకు పురాని హావేలిలోని దక్షిణ మండల డిసిపి కార్యాలయంలోనే ఈ జోన్ విధు లు నిర్వహించే వీలుందని తెలుస్తోంది. ఈ జోన్ విషయం ఇలావుంటే దక్షిణ..పశ్చిమ మండల జోన్ విషయంలోనూ ఇం కా స్పష్టత రాలేదు. వాస్తవానికి ఈ జోన్ ప శ్చిమ, మధ్య మండలాల పరిధుల్లోని కొన్ని పోలీసు స్టేషన్లను విడదీసి ఏర్పాటు చేస్తుండడం విదితమే. ఈ జోన్ కార్యాలయాన్ని మొహదీపట్నం చౌరస్తాలో నూతనం గా నిర్మిస్తున్న హుమాయూన్ నగర్ పోలీసు స్టేషన్ బడా బంగళాలలో ఏర్పాటు చేయాలని అనుకున్నారు. అయితే ఈ భవనం ఇంకా పూర్తి కాలేదు. ఇదే సమయంలో ఈ భవనం పక్కనే గల ఆసిఫ్‌నగర్ ఎసిపి కార్యాలయాన్ని ఈ జోన్ కోసం కేటాయించాలని అనుకున్నా శాంతి భద్రతల కోణంలో ఆసిఫ్‌నగర్ ఎసిపి కార్యాలయం ఇక్కడ వుండడమే మంచిదని అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ జోన్ కార్యాలయం ఏర్పాటుపైనా ఇంకా స్పష్టత రాలేదు. ఈ జోన్ కార్యాలయం మొహదీపట్నం ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. అందుకు అనువైన సర్కారీ భవనం కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.

# అదానీ గ్రూప్ ఆస్తులు, లావాదేవీలపై సుప్రీంకోర్టులో విచారణ జరిపించాలి

## ప్రజలకు నిజా నిజాలు తెలియజేయాలి

## సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: అదానీ గ్రూప్ ఆస్తులు, లావాదేవీలపై సుప్రీంకోర్టులో విచారణ చేపట్టాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అదానీ గ్రూప్ దొడ్డిదారిన నిధులను తరలిస్తుందని, మూల ధనాన్ని ఎక్కువ చేసి చూపించిందని హిండెన్‌బర్గ్ అమెరికాకు చెందిన పరిశోధన సంస్థ తరపున గుట్టురట్టు చేశారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్ర గుర్తు చేశారు. దిక్కుతోచని అదానీ జాతీయవాదం పేరుతో తన డొల్లతనానిన కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అదాని సంస్థ మోడీ కనుసన్నల్లో ఉండటంతో కార్పొరేట్ వ్యవహారాలు చూసే ఈడీ, సెబీ, ఆర్‌బీఐ నిమ్మకుండటంతో అదానీ దోపిడీకి అంతులేకండుడా పోయిందన్నారు.

పరిశోధన సంస్థ ఆరోపణలపై నిజానిజాలు తేల్చడానికి సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సంబంధిత మంత్రిత్వ శాఖలన్నింటినీ కలుపుకుని ఒక ఉన్నతస్థాయి బృందాన్ని ఏర్పాటు చేసి.. అదానీ గ్రూప్ ఆస్తులు.. లావాదేవీలపై పారదర్శకంగా విచారణనను జరిపించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్ వ్యవహారమంతటికీ కేంద్ర బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించి ఆ గ్రూప్ డొల్లతనాన్ని బయటపెట్టి ఇలాంటి ఆర్థిక దోపిడీ పద్ధతులను అరికట్టాలని డిమాండ్ చేశారు.

## మోడీ చేసిన అప్పులు100 లక్షల కోట్లు

≫ భవిష్యత్తు ఇచ్చిన తండ్రి లాంటి కేసీఆర్‌ని అలా మాట్లాడడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా ఉందని అన్నారు.ఎవరి పాలన దేశానికి అదృష్టమో బిజెపి నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. రాజకీయంగా జన్మనిచ్చిన పార్టీని దూషిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల ఖాతాల్లో రూ. 15 లక్షలు వేస్తామని ప్రధాని మోడీ చెప్పారని ఆ పదిహేను లక్షల ఎవరి ఖాతాలో పడ్డాయో చెప్పాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ప్రధాని మోదీ దేవుడని అంటున్నాడని, మోడీ ఎవరికి దేవుడని కేటిఆర్ ప్రశ్నించారు. పెట్రోల్, డిజీల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచినందుకు మోడీ దేవుడా అని ఆయన నిలదీశారు. మసీదులు తవ్వడం కాదు బండి దమ్ముంటే కాలువలు తవ్వుదాం అని బండి సంజయ్ కి కేటిఆర్ సవాల్ విసిరారు. మాట్లాడితే హిందుస్థాన్, పాకిస్తాన్ అంటారని మండిపడ్డారు. బండి సంజయ్, ఈటల రాజేందర్‌లకు గుజరాతీయుల చెప్పులు మోసే సోకు వాళ్ళకు ఉండవచ్చని ఆయన ఎద్దేవా చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నరేంద్ర మోదీ కంటే ముందు 14 మంది ప్రధాన మంత్రులు రూ. 54 లక్షల కోట్లు అప్పు చేస్తే ఏడేళ్ళలో నరేంద్ర మోదీ రూ. 100 లక్షల కోట్లు అప్పులు చేశారని ప్రతి ఒక్కరిపై రూ. ఒక లక్షల ఇరవై వేల అప్పు ఉందంటే దానికి కారణం నరేంద్ర మోదీ అని కేటిఆర్ తెలిపారు. 100 లక్షల కోట్లతో నరేంద్ర మోదీ చేసిన ఒక్క మంచి పని లేదని అదే కేసీఆర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అతి పెద్దదైన కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించిందని అన్నారు. రాష్ట్రంలో అప్పు తెచ్చి ఉత్పాదక రంగానికి పెట్టుబడి పెట్టి భవిష్యతరానికి భరోసా కల్పించామని వివరించారు. మహారాష్ట్రలో కట్టిన అక్రమ ప్రాజెక్టు వల్ల ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టు ఉనికిని కోల్పోతుంటే కట్టిన అక్రమ ప్రాజెక్టు వల్ల ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టు ఉనికిని కోల్పోతుంటే పునర్ జీవనం పథకం ద్వారా బాగు చేసింది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. అప్పు చేసిన ప్రజల అవసరాల కోసమేనని మోడీ లాగా కార్పొరేట్లకు దోచిపెట్టి అప్పులు చేయలేదని చురకలు అంటించారు. 2014లో పెట్రోల్ ధర రూ. 70, ఈరోజు పెట్రోల్ ధర 110 రూపాయలు ఉంది. సెస్, ఎక్సైజ్ సుంకంపేరున 8 ఏళ్ళలో ప్రజల నుంచి రూ. 35 లక్షల కోట్లు ముక్కు పిండి వసూలు చేశారని, లెక్కలు లేవు తెలిసిందల్లా ఒక్కటే హిందూస్థాన్, పాకిస్తాన్, హిందూ ముస్లీం ఇది తప్ప పనికొచ్చే పని ఒక్కటి లేదని అన్నారు. కార్పొరేట్ దోస్తులకు 12 లక్షల కోట్లు మాఫీ చేసింది వాస్తవం కాదా అని కేటిఆర్ ప్రశ్నించారు. రైతు బంధు పథకం ద్వారా రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 65వేల కోట్లు చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్‌పి చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపిపిలు, రాష్ట్ర ఎస్‌సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్‌పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, దేశిని స్వప్న కోటి, కేడిసిబిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, పోల్నేని సత్యనారాయణ రావు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, సింగిల్ విండో అధ్యక్షులు,సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖకు నవీన్ మిట్టల్

≫రెవెన్యూ శాఖకు బదిలీ అయ్యారు. ఆయనకు ల్యాండ్ రెవెన్యూ,రిజిస్ట్రేషన్ శాఖ ముఖ్యకార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. సిసిఎల్ఏ చీఫ్ కమిషనర్‌గా ఆయనకు అదనపు బాధ్యతలు కూడా ఇచ్చారు. మంచిర్యాల జిల్లా కలెక్టరుగా పనిచేస్తున్న భారతి హోళికేరిని మహిళా శిశు సంక్షేమ శాఖకు బదిలీ చేసి అక్కడ ప్రత్యేక కార్యదర్శిగా, కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. హన్మకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును నిజామాబాద్ కలెక్టరుగా, రంగారెడ్డి జిల్లా కలెక్టరు డి అమోయ్ కుమార్‌ను మేడ్చల్‌కు, ఆదిలాబాద్ జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్‌ను హన్మకొండకు, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరు రాహుల్ రాజ్‌ను ఆదిలాబాద్‌కు బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టరుగా నారాయణరెడ్డిని నియమించారు. వనపర్తి జిల్లా కలెక్టరు షాహిక్ యాస్మీన్ భాషాను ఆసిఫాబాద్‌కు, జగిత్యాల జిల్లా కలెక్టరు జి రవిని మహబూబ్‌నగర్‌కు బదిలీ చేశారు. సూర్యాపేట్ జిల్లా కలెక్టరుగా ఎస్ వెంకట్రావును నియమించారు. మెదక్ జిల్లా కలెక్టరు ఎస్ హారీష్‌ను రంగారెడ్డి జిల్లాకు, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ బద్వత్ సంతోష్‌ను మంచిర్యాల జిల్లా కలెక్టరుగా, సంగారెడ్డి అదనపు కలెక్టర్ రాజర్షి షాయ్‌ను మెదక్ జిల్లా కలెక్టరుగా, మహబూబ్‌నగర్ అదనపు కలెక్టరు తేజస్ నందలాల్ పావర్‌ను వనపర్తి జిల్లా కలెక్టరుగా, ఉట్నూరు ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్వీ కర్ణన్‌ను జగిత్యాల జిల్లా కలెక్టరుగా బదిలీ చేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా అమోయ్‌కుమార్‌కు అద నపు బాధ్యతలు కొనసాగిస్తున్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌కు మాతృవియోగం

### చంద్రబాబు,లోకేశ్ సంతాపం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31: తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాతృమూర్తి కౌసల్య(93) మంగళవారం సాయంత్రం కన్నుమూశారు.. వృద్ధాప్య అరోగ్య సమస్యలతో ఆమె గత నెల రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కాసాని జ్ఞానేశ్వర్ స్వగ్రామం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో కౌసల్య అంత్యక్రియలు జరుగనున్నాయి. కాసాని జ్ఞానేశ్వర్ తల్లి కౌసల్య బాచుపల్లి సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మాతృమూర్తిని కోల్పోయిన కాసాని జ్ఞానేశ్వర్‌కు ఆ పార్టీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాసాని మాతృమూర్తి కోల్పోవడంపై టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కౌసల్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాసాని కౌసల్య ముదిరాజ్ మరణం చాలా బాధాకరమంటూ హిందూపురం ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ సంతాపం తెలిపారు. కౌసల్య మరణం పట్ల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు,టిడిపి తెలంగాణ వ్యవహారాల సమన్వయకర్త,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ మోహన్‌రావు, పొలిట్‌బ్యూరో సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి తదితర నేతలు కాసాని జ్ఞానేశ్వర్‌కు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గ్రామ స్థాయి వరకు ఇంటింటికి టిడిపి

### జిల్లా పార్టీ శ్రేణులతో కాసాని టెలికాన్ఫరెన్స్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31: తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కావడం ఖాయమని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. త్వరలో ప్రారంభించనున్న ఇంటింటి టిడిపి కార్యక్రమాన్ని గ్రామ,వార్డు స్థాయి వరకు తీసుకెళ్లి విజయవంతం చేయాలని పార్టీ నాయకులను, శ్రేణులను ఆదేశించారు. మంగళవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నుంచి వివిధ జిల్లాల్లోని టిడిపి శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి టిడిపి కరపత్రాలను పంపిణీ, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. గ్రామ,వార్డు,మండల,డివిజన్ స్థాయిలో అన్ని కమిటీలను పూర్తి చేసుకో వాలని ఆదేశించారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు అబ్జర్వర్లను నియమకం చేస్తామన్నారు.

# హైదరాబాద్‌కు మరో గ్లోబల్ కేపబిలిటీ కేంద్రం

### 1800 వందల మంది ఉద్యోగులు కేంద్రంలో పనిచేస్తారని వెల్లడించిన శాండోస్

### జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబోరేటరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపిన కంపెనీ

### గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేస్తున్న కంపెనీకి ధన్యవాదాలు తెలిపిన కెటిఆర్

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో ఫార్మ, గ్లోబల్ క్యాపబిలిటీ క్యాంపస్ కేంద్రం తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసేలా మరో లైఫ్ సైన్సెస్ దిగ్గజ కంపెనీ శాండోస్ తన గ్లోబల్ కేపిబిటీ కేంద్రాన్ని హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కేంద్రం ద్వారా కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న తన కార్యకలాపాలకు నాలెడ్జ్ సర్వీసెస్‌ని అందిస్తున్నట్లు తెలిపింది. ఈ గ్లోబల్ కేపబిలిటీ కేంద్రంలో తొలుత 800 మంది ఉద్యోగులు పనిచేస్తారని, తద్వారా దశల వారీగా వీరి సంఖ్యను 1800 మందికి పెంచనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ శాండోస్ కంపెనీ సిఈఓ రిచర్డ్ సెయ్ నోర్ ప్రతినిధి బృందం మంత్రి కెటిఆర్‌తో ప్రగతి భవన్‌లో సమావేశం అయ్యారు. ఈ మేరకు తన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటును ప్రకటించింది. ఈ సందర్భంగా శాం డోస్‌కంపెనీ ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో ఉన్న తన అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రంను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపింది. తమ సంస్థ రానున్న రోజుల్లో ఆటోమేషన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ప్రపంచ స్థాయి లేబోరేటరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది.

హైదరాబాద్ కేంద్రంగా శాండోస్ కంపెనీ తన గ్లోబల్ కేపిబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో ఉన్న వ్యాపార అనుకూలత, అద్భుతమైన మానవ వనరుల ఆధారంగా లైఫ్‌సైన్సెస్ రంగం మరింత వృద్ధి సాధిస్తున్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన మంత్రి శాండోస్ కంపెనీ నిర్ణయాన్ని స్వాగతించారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే ప్రపంచ దిగ్గజ సంస్థ నోవార్టీస్ తన రెండవ అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఉందని, ఇదే స్థాయిలో శాండోస్ తన కంపెనీ కూడా హైదరాబాద్ నగరంలో తన కార్యకలాపాలను విస్తరిస్తుం దన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ పరిశ్రమఉ అందిస్తున్న ప్రోత్సాహాని, ఆ పరిశ్రమ అభివృద్ధి కోసం చేపడుతున్న భవిష్యత్తు ప్రణాళికలపైన కంపెనీ ప్రతినిధి బృందానికి మంత్రి కెటిఆర్ పలు వివ రాలు అందిం చారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న హైదరాబాద్ ఫార్మాసిటీ గురించి వివరించి అందజేసిన కెటిఆర్, శాండోస్ లాంటి కంపెనీకిఫార్మాసిటీ అందు బాటులో ఉన్న ఉత్తమైన పెట్టుబడి గమ్యస్థా నంగా ఉంటుందన్నారు. హైదరాబాద్ ఫార్మాసిటీలో తమ తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కంపెనీకి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో తమ గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రతినిధి బృందం, హైదరాబాద్ నగరంలో ఉన్న లైఫ్ సైన్సెస్ అనుకూల అంశాలే ఇందుకు ప్రధాన కారణమని తెలిపింది. ఇప్పటికే తమ గ్రూప్ సంస్థ నోవార్టీస్ హైదరాబాద్ కేంద్రంగా భారీ ఎత్తున కార్యకలాపాలను నిర్వహిస్తుందన్నారు. తద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చే పరిశోధనలను ఇక్కడి నుంచి నిర్వహిస్తున్న ఈ విషయాన్ని ప్రస్తావించింది. ఇప్పటికే తమ సంస్థ వెయ్యికిపైగా మాలూక్యుల్‌ని కలిగి ఉందని, దాదాపు పది బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. తమ కంపెనీ కార్యకలాపాలకు భవిష్యత్తు ప్రణాళికలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా మంత్రి కెటిఆర్ అందిస్తున్న సహాయ సహకారాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



శాండోస్ ప్రతినిధులతో మంత్రి కెటిఆర్

# దేశానికి దిశ-దశ చూపేలా రాష్ట్రపతి ప్రసంగం

### తక్షణమే మహిళలకు బిఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి

### మేం తలుచుకుంటే బిఆర్ఎస్ నేతలెవరు బయట తిరగలేరు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ ఫైర్



హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: రాష్ట్రపతి ప్రసంగాన్ని బిఆర్ఎస్ ఎంపిలు బహిష్కరించడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ తప్పుపట్టారు. ఆదివాసి మహిళా రాష్ట్రపతి తొలిసారి పార్లమెంటులో ప్రసంగిస్తుంటే జీర్ణియించుకోలేక బిఆర్ఎస్ బహిష్కరించిందన్నారు. దళిత, గిరిజన, బలహీన వర్గాల మహిళలంటే బిఆర్ఎస్‌కు అసహ్యమని, ద్రౌపరి ముర్ము రాష్ట్రపతి కాకుండా ఓడించేందుకు యత్నించారన్నారు. కెసిఆర్ తొలి కేబినెట్‌లో మహిళలకు చోటు కల్పించలేదన్నారు. తక్షణమే మహిళలకు మహిళలకు బిఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్‌లో మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా ఏబివిపి కార్యకర్తలపై పోలీసుల, బిఆర్ఎస్ నేతల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తాము తలుచుకుంటే బిఆర్ఎస్ నేతలెవరూ బయట తిరగలేరని హెచ్చరించారు. న్యూఢిల్లీలో విజయ్ చౌక్ వద్ద ఈ రోజు పార్టీ ఎంపిలు ధర్మపురి అరవింద్, సోయం బాపూరావులతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. మారుమూల ప్రాంతానికి చెందిన ఆదివాసి మహిళ రాష్ట్రపతి ఎన్నికైన తరువాత పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి మొట్టమొదటిసారి ప్రసంగిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీ బహిష్కరించడం సిగ్గుచేటు. ఎందుకు బహిష్కరించారో కారణం లేదు, రాష్ట్రపతి రాజకీయ నాయకురాలుకాదు, రాష్ట్రపతి ప్రసంగం విన్న తరువాత ఎవరూ బహిష్కరించాలని కూడా అనుకోరు. రాష్ట్రపతి ప్రసంగం దేశానికి దిశా, దశ చూపేదిగా ఉన్న ప్రసంగం, గత తొమ్మిది ఏళ్లలో దేశం ఏ విధంగా అభివృద్ధి చేశారో రాబోయే 25 ఏళ్లలో దేశం ఎట్లా కీలకం కానుందో చెప్పారు. రాష్ట్రంలో ప్రసంగంలో ఏమైనా అభ్యంతరాలుంటే దన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొని అభిప్రాయాలు చెప్పొచ్చు. అభ్యంతరాలు తెలపొచ్చు, కానీ బిఆర్ఎస్‌పైకి చెబుతున్న ఒకటి లోపలున్నది పేరు, దళిత, గిరిజన, ఆదివాసి, బలహీన వర్గాల మహిళలంటే కెసిఆర్‌కు ద్వేషం అన్నారు. గతంలో మైనారిటీ, ఎస్సీ, వ్యక్తులకు రాష్ట్రపతిని చేసిన బిజెపి ఈ సారి ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదిస్తే ఇదే బిఆర్ఎస్ పార్టీ ఓడించేందుకు యత్నించింది. కెసిఆర్ తొలి కేబినెట్‌లో ఒక్క మహిళ కూడా లేరన్నారు. మహిళా కమిషన్ లేదు, మహిళా గవర్నర్‌ను అడుగడుగునా అవమానిస్తారు. కోర్టుకు వెళతారు. కోర్టు చెంప చెళ్లుమనిపిస్తే తిరిగి గవర్నర్‌ను పిలుస్తారు. కెసిఆర్ కొడుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తుంటే ఏబివిపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు. రెండురోజులుగా వారిని ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్‌లో పెట్టారన్నారు. పై నుంచి ఆదేశాలున్నాయంటూ విడుదల చేయడం లేదన్నారు. గతంలో మైనారిటీ, ఎస్సీ వ్యక్తులను రాష్ట్రపతిని చేసిన బిజెపి ఈ సారి ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదిస్తే ఇదే బిఆర్ఎస్ పార్టీ ఓడించేందుకు యత్నించిందన్నారు. కెసిఆర్ తొలి కేబినెట్‌లో ఒక్క మహిళలలేదన్నారు. సిఎం కెసిఆర్ కొడుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తుంటే ఏబివిపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నారన్నారు. రెండు రోజులుగా వారిని ముందస్తు అరెస్టులు చేసి స్టేషల్‌లో పెట్టారన్నారు. ఏబివిపి కార్యకర్తలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ నేతలను ఉరికించి కొట్టే రోజు తెలుచ్చుకోవద్దన్నారు. ఏబివిపి కార్యకర్తలు తెగిస్తే మీరు తట్టుకోలేని అన్నారు. కెసిఆర్ కుటుంబం పర్యటిస్తుంటే ప్రజలు చెప్పులు నెత్తిన పెట్టుకుని పోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే ఏబివిపి కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వాళ్లపై దాడులు చేసిన నాయకులను అరెస్టు చేయాలన్నారు.



## ధాకాలో చార్‌మినార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీ స్టాల్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31: బంగ్లాదేశ్ రాజధాని ధాకాలో ఇటీవల జరిగిన ఓ బిజినెస్ ఎగ్జిబిషన్‌లో హైదరాబాద్‌కు చెందిన చార్‌మినార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఒక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఆ స్టాల్‌లో పెయింటింగ్‌కు సంబంధించి బ్రష్ రోలర్, హార్డ్‌వేర్ తదితర ఉత్పత్తులను ఎగ్జిబిట్ చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చినటు వంటి సందర్శకులు ఆ స్టాల్ ను సందర్శించి చార్‌మినార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఉత్పత్తులపై సంతోషం వ్యక్తం చేశారు. అభినందించారు. ఈ గ్రూప్ వారు భారత్‌లో ఫ్రోజన్‌ఫుడ్ అండ్ ఎగ్(గుడ్డు)కు సంబంధించి పెద్ద స్థాయిలో వ్యాపారం జరిపారు.

## త్వరలో మటన్ క్యాంటీన్లు ప్రారంభం

### గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ బాలరాజు

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: త్వరలో మటన్ క్యాంటిన్లను ప్రారంభిం చనున్నట్లు గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ డి బలరాజు తెలిపారు. రాబోయే రోజుల్లో గొర్రెల, మేకల పెంపకదారులకు పించన్ సౌకర్య, జీవాలకు బీమా కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సంస్థ వార్షిక పురోగతి సంపుటిని మంగళవారం పశుసంవర్ధక శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ క్షేత్ర స్థాయి లో గొర్రెల పెంపకందారుల సమస్యలను తెలుసుకునేందుకు పల్లె నిద్ర కార్యక్ర మాన్ని చేపట్టామన్నారు. అలాగే గొర్రెలకు వ్యాక్సినేషన్, నట్టల నివారణ తదితర కార్యక్రమం జరుగుతున్నాయని చెప్పారు. పశువుల కోసం అంబు లెన్స్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గొర్రెల పంపిణీ పథకం దేశ వ్యాప్తంగా పేరు తెచ్చిందన్నారు.

## విద్యుత్ శాఖలో 1,601 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి

### విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో ఖాళీగా ఉన్న 1,601 పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్‌రెడ్డి ఆ విభాగం అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లా డుతూ వీటిలో 1,553 జూనియర్ లైన్‌మెన్, 48 అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు ఉన్నాయన్నారు. ప్రతీ ఏటా రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదవు తోందని చెప్పారు. గత ఏడాది యాసంగిలో 14160 మెగావాట్లకు చేరిందని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డిసెంబరు 30వ తేదీన 14017 మెగావాట్లుగా నమోదైందన్నారు. కాగా యాసంగి పంటలు ఎండి పోకుండా నిరంతరం కరెంటు సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే వేసవిలో విద్యుత్ డిమాండ్ మరింతగా పెరిగి 15500 మెగావాట్లకు మించే అవకాశం ఉందని, అందుకు తగినట్లుగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు, ఎస్పీడీసీఎస్ సిఎండి రఘుమారెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# నకిలీ బంగారంతో యూకో బ్యాంక్‌కు టోకరా

### గోల్డ్ అప్రయిజరే ప్రధాన నిందితుడు

కాకినాడ సిటీ,జనవరి 31, ప్రభాతవార్త: కాకినాడ నగరంలో ఉన్న యూకో బ్యాంక్‌కు రూ.2 కోట్ల 45 లక్షల 84 వేలను టోకరా వేసిన ఇంటి దొంగ ఘరానా మోసంను కాకినాడ పోలీసులు చేదించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.శ్రీనివాస్ బ్యాంక్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నగరంలో యూకో బ్యాంక్ నుండి రూ.2 కోట్ల 45 లక్షల 84 వేలను లోన్ రూపేనా కాజేసిన కేసులో ప్రధాన నిందితుడు గోల్డ్ అప్రయిజర్ తాడోజు శ్రీనివాసరావుతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.ఈ కేసు ప్రాధాన్యత రీత్యా కాకినాడ డీఎస్పీను ధర్యాప్తు అధికారిగా నియమించినట్లు తెలిపారు.యూకో బ్యాంక్ జోనల్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ రవీంద్రబాబు ఆదేశాల మేరకు కాకినాడ-2 పట్టణ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు.యూకో బ్యాంక్‌లో అప్రయిజర్‌గా పని చేస్తున్న తాడోజు శ్రీనివాసరావు పలు ధపాలుగా బ్యాంక్‌లో నకిలీ బంగారం తనఖా పెట్టి 60 గోల్డ్ లోన్లు రూపేనా రూ.2,45,84,000 లను పొంది బ్యాంక్‌ను మోసం చేసినట్లు గుర్తించామని,ఈ కేసుకు సంబందించి బ్యాంక్ అధికారుల పాత్రపై కూడా ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కేసు నమోదుకు ముందే అప్రయిజర్ శ్రీనివాసరావు పరారీలో ఉన్నాడని,అతనిని పట్టుకోవడానికి నాలుగు బృందాలను ఏర్పాటు చేసి,పట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలిపారు.ప్రజాధనంనకు సంబందించిన విషయం కావున కేసును త్వరితగతిన చేధించడం కోసం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీనివాస్ నేతృత్వంలో కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.మొత్తంగా 30 మంది పేర్లపై 60 దఫాలుగా 8 కేజీల 316 గ్రాముల బంగారాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నట్లుగా గుర్తించామన్నారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన తాడోజు శ్రీనివాసరావుకు సహకరించిన అతని బందువులు కాకినాడకు చెందిన కొత్తల రాంబాబు, కొండేపూడి కొండరాజులను అరెస్టు చేయడం జరిగిందన్నారు.వారిని విచారించి కొన్ని వివరాలను రాబట్టడం జరిగిందని,వారిని రిమాండ్ నిమిత్తం సంబందిత కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.ముద్దాయిలను పోలీస్ కస్టడీకి ఇవ్వలసిందిగా గౌరవ కోర్టు వారిని కోరుచూ పిటీషన్ ఫైల్ చేయడం జరుగుతుందన్నారు.కోర్టువారి ఆదేశాలు వచ్చిన తర్వాత వారిని పోలీస్ కస్టడీకి తీసుకుని మరింత సమగ్రంగా ధర్యాప్తు చేస్తామన్నారు.ఈ కేసులో బ్యాంక్ అధికారులు,ఇతరుల ప్రమేయంపై కూడా పూర్తి స్థాయి ధర్యాప్తు కొనసాగుతుందన్నారు.ఈ కేసు ధర్యాప్తులో చురుకైన పాత్ర వహించిన కాకినాడ డీఎస్పీ పి.మురళీకృష్ణారెడ్డి,టుటౌన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర నాయక్, ఇతర అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అబినందించారు.పాత్రికేయుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.శ్రీనివాస్,కాకినాడ డీఎస్పీ పి.మురళీకృష్ణారెడ్డి,టుటౌన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర నాయక్‌లు పాల్గొన్నారు.

# సచివాలయ భవనం ప్రారంభం రోజు 3 కంపెనీల స్పెషల్ పోలీసులు

### నూతన సచివాలయానికి భారీ భద్రతపై సిఎస్ శాంతికుమారి సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31: ఫిబ్రవరి 17న ప్రారంభించే నూతన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయ భవన సముదాయంలో భద్రతా ఏర్పాట్లు, ఫిబ్రవరి 11న జరుగనున్న ఫార్ములా ఈ-రేసింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన మంగళవారం బిఆర్కేఆర్ భవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఫిబ్రవరి 11న జరుగనున్న అత్యంత ప్రతిష్ఠాత్మక ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ సందర్భంగా తెలుగుతల్లి ఫ్లయ్ ఓవర్ నుంచి ఖైరతాబాద్ ఫ్లయ్ ఓవర్ వరకు,మింట్ కాంపౌండ్ నుంచి ఐ-మాక్స్ వరకు రోడ్‌లను ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ట్రాఫిక్ మూసివేయాలని అధికారులకు సిఎస్ సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాలపై నగరవాసులకు అవగాహన కల్పించాలి. ఫార్ములా ఈ-రేస్ సందర్భంగా సచివాలయ పనులకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 17వ తేదీన ప్రారంభించుకోనున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయానికి విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ శాఖ, రోడ్లు భవనాలు,జీఏడీ,తెలంగాణ స్పెషల్ పోలీస్,ఐటీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. 3 కంపెనీల తెలంగాణ స్పెషల్ పోలీసు,300 సిటీ పోలీస్ అధికారులతో భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిటీ ట్రాఫిక్ విభాగం నుంచి 22 మంది ట్రాఫిక్ అధికారుల కేటాయింపు చేయాలని చెప్పారు. భద్రతా పరమైన పరికరాలైన బ్యాగేజ్ స్కానర్లు,వెహికిల్ స్కానర్లు,బాడీ స్కానర్లు,ఇతర పరికరాలను సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు.మొత్తం 28 ఎకరాలలో మొత్తం 9.42 చ.అ. విస్తీర్ణంలో నిర్మించిన ఈ నూతన సచివాలయంలో 560 కార్లు,900లకు పైగా ద్విచక్ర వాహనాల పార్కింగ్‌కు సదుపాయం ఉంది. సచివాలయం చుట్టూ ఆరు సెంట్రీ పోస్టుల ఏర్పాటు చేయనున్నారు. 300 సీసీ టీవీల ద్వారా భద్రతా పర్యవేక్షణ,సీసీ టీవీలతో పాటు ఇతర భద్రతా పరమైన చర్యల పర్యవేక్షణకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్‌ఏర్పాటు చేయనున్నారు. అధునాతన కార్పొరేట్ కార్యాలయాల మాదిరిగా సచివాలయంలోకి వచ్చి వెళ్లే సందర్శకులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులతోకూడిన మానిటరింగ్ ఏర్పాటు చేయనున్నారు. 34 మంది సిబ్బంతో రెండు ఫైర్ ఇంజన్లు, సచివాలయ భవనంలో ఫైర్ సెఫ్టీ ఏర్పాట్లు చేస్తున్నారు. 6వ అంతస్తు మినహా అన్ని అంతస్తులకు సందర్శ కులకు పరిమితమైన అనుమతి ఇవ్వనున్నారు. ఇప్పటికే జలమండలి ద్వారా నీటి సరఫరా ఏర్పాటు, సీవరేజ్ పనుల పురోగతి జరిగింది.



## రాష్ట్ర బడ్జెట్ సమావేశాలపై కోర్టు మార్గదర్శనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: రాష్ట్ర బడ్జెట్ సమావేశాలపైన కోర్టు మార్గదర్శనం చేయాల్సిన దుస్థితి నెలకొందని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌వి ఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తొమ్మిదేళ్లలో హైకోర్టు ప్రభు త్వానికి ఎన్నో సార్లు మొట్టికాయలు వేసిందన్నారు. సిఎస్, అక్రమ కట్టడాలు, ఎస్ఐ కానిస్టేబుల్ అంశాల విషయంలో మొట్టి కాలు వేసిందన్నారు. గవర్నర్ ప్రసంగంలోనైనా రాష్ట్ర ప్రభుత్వ వాస్తవాలను ప్రతిబింబిచేలా ఉండాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను ప్రతిబింబించేలా ఉండాలన్నారు.మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదన్న వాస్తవాలను ప్రభుత్వం ఒప్పుకోవాలన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించామని గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించాలన్నారు. ఆర్థిక పరిస్థితి గాడి తప్పిందని, వేతనాలు ఇవ్వలేని దుస్థితిని ప్రభుత్వం ఒప్పుకోవా లన్నారు. స్థానిక సంస్థలకు సంబంధించిన నిధులు, విధులకు కేంద్రం కేటాయించిన నిధులను ఆపుకున్నది గవర్నర్ ప్రసంగంలో స్పష్టం చేశారు. నోటీసులు, విచారణలు ఎదుర్కొన్న వారికి ప్రగతి భవన్ నిలయంగా మారింది. కేంద్రంగా, రాజ్‌భవన్‌ను విమర్శించడం కేసిఆర్ సర్కారుకు పరిపాటైందన్నారు. రాష్ట్రంలో క్షిణించిన శాంతి భద్రతలు, ఆత్మహత్యలపై గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు పొందుపరచాలన్నారు.

## టెక్నికల్ సమస్యలతోనే కొన్ని చోట్ల విద్యుత్ ఆదా: సిఎండి ప్రభాకర్‌రావు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి31: రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా లేదంటూ వస్తున్న వార్తలో నిజం లేదని సిఎండీ ప్రభాకర్‌రావు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. టెక్నికల్ సమస్యలతో కొన్ని చోట్ల తాము విద్యుత్ ఆదా చేస్తున్నామని వివరించారు. పవర్ కట్ కోసం ఎవరికీ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో రైతులు ఎక్కడా ఆందోళనలు చేయడం లేదని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి 3వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని ఆయన చెప్పారు. ఏ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉండదని సిఎండీ ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.

# 15 నుంచి కోడికత్తి కేసు విచారణ

విజయవాడ క్రైం,జనవరి 31,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఆయనపై జరిగిన కోడికత్తితో దాడి కేసులో ఫిబ్రవరి 15 నుండి విచారణ జరుగనుంది. ఎన్ఐఏ కోర్టులకు ముందు నేటి సిఎం జగన్‌పై విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో శ్రీను అనే యువకుడు కోడికత్తితో దాడి చేసిన విషయం విదితమే. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ కేసు దర్యాప్తును ఎన్ఐఏ చేపట్టింది. కోర్టులో ఛార్జ్ షీటును దాఖలు చేసింది. కేసులో నిందితుడైన శ్రీను అనేక సార్లు బెయిలు పిటీషన్లను దాఖలు చేసినప్పటికి వాటిని కోర్టు తిరస్కరించింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఈ కేసు విజయవాడ లోని ఎన్ఐఏ కోర్టులో విచారణకు వచ్చింది. అయితే

### తొలి సాక్షి అయిన ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్‌కు సమన్లు

ప్రధాన సాక్షి అయిన విశాఖ ఎయిర్‌పోర్ట్ అసిస్టెంట్ కమాండెంట్‌గా పనిచేస్తున్న దినేష్‌కుమార్ మంగళవారం సాక్ష్యం చెప్పడానికి గాను హాజరుకావాల్సి ఉంది. కాని ఆయన తండ్రి మృతిచెందడంతో ఆయన సాక్ష్యం చెప్పే నిమిత్తం కోర్టుకు హాజరుకాలేదు.

దాంతో కేసును విచారణ నిమిత్తం ఫిబ్రవరి 15కు వాయిదా వేస్తూ తొలి సాక్షి అయిన దినేష్‌కుమార్‌ను కోర్టు ముందు సాక్ష్యం చెప్పే నిమిత్తం హాజరుకావడానికి గాను సమన్లను జారీ చేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో సిఎం జగన్మోహన్‌రెడ్డి కూడా బాధితునిగా ఒక సాక్షిగా ఉన్నట్లు సమాచారం.

## జిఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీలో భారీ పేలుడు

### ఇద్దరు మృతి, ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలిలో గల జీఎఫ్ఎంఎస్ ఫార్మా కంపెనీలో మంగళ వారం భారీ పేలుడు సంభవించింది. ఈ కంపెనీ రియాక్టర్ పేలడంతో ఇద్దరు మృతి చెందగా ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరగగానే భయంతో కార్మికులంతా పరుగులు తీశారు. పెద్ద ఎత్తున మండల రావడంతో వీటిని అదపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కర్మాగారంలో ఉన్న కార్మికులను బయటకు పంపిస్తున్నారు.

# నాచురల్‌స్టార్ నాని చిత్రం ప్రారంభం

నాచురల్‌స్టార్ నాని 30వ చిత్రానికి నూతన దర్శకుడు శౌర్యున్ దర్శ కత్వం వహించనున్నారు.. మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందంర్‌రెడ్డి తీగల, మూర్తి కెఎస్ ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై భారీఎత్తున, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో



నిర్మించనున్నారు.. ఈ సినిమా మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రారంభమైంది.. ముహూర్తం షాట్‌కు మెగాస్టార్ చిరంజీవి క్లాప్ కొట్టగా, అశ్వినీదత్ కెమెరా సిచ్చాన్ చేశారు.. బుచ్చిబాబు, కిషోర్ తిరుమల , హను రాఘవపూడి, వశిష్ట, వివేక్ ఆత్రేయ కలిసి తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు.. అంతకుముందు విజయేంద్ర ప్రసాద్ ప్రొసీడింగ్స్ ప్రారంభించడానికి మేకర్ స్ కు స్క్రిప్టును అంద

జేశారు.. పలాస కరణ్‌కుమార్, గిరీష్ అయ్యర్, దేవకట్టా, చోటాకె నాయుడు, సురేష్‌బాబు, దిల్‌రాజు, 14 రీల్స్ గోపీ రామ్ ఆచంట, ఎకె అనిల్ సుంకర, మైత్రి రవి, డివివి దానయ్య, స్రవంతి రవికిశోర్, కెఎస్‌రామారావు, సాహుగారపాటి, ఏషియన్ సునీల్, అభిషేక్ అగర్వాల్, నిహారిక కొణిదెల, కళ్యాణ్ దాసరి తదితరులు పాల్గొన్నారు.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది..మృణాళ్ ఠాకూర్ ఈ చిత్రంలో నానికి జోడీగా నటించనున్నారు. కొంతమంది ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. సాన జాన్ వర్గీస్ ఐఎస్‌సి డిఓపీగా, హృదయం ఫేమ్ కంపోజర్ హీషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిచనున్నారు

# దళపతి విజయ్ మూవీలో సంజయ్ దత్

దళపతి విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో7 స్క్రీన్ స్టూడియో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రాన్ని అధికారికంగా అనౌన్స్ చేశారు.. మాస్టర్, వారసుడు వంటి బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత మూడవ సారి విజయ్‌తో కలిసి ప్రొడక్షన్ హౌస్ చేస్తున్న ఈచిత్రానికి దళపతి 67





అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. మాస్టర్‌తోమాసీవ్ సక్సెస్ అందుకున్న విజయ్, లోకేష్ కనగరాజ్ కలయికలో వస్తున్న రెండో ప్రాజెక్టు ఇది.. లలిత్ కుమార్ నిర్మించారు.. జగదీష్ పళనిసామి సహనిర్మాత.. జనవరి 2న ప్రారంభమైన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఈ క్రేజీ ప్రాజెక్టులోచేరారు.. ఈచిత్రంలో భాగం అయినందుకు ఆనందం వ్యక్తంచేశారు.. దళపతి 67 వన్ లైనర్ విన్నపుడే ఈచిత్రంలో భాగం అవుతానని తెలుసు, ఈ ప్రయాణాన్ని ప్రారంభించినందుకు చాలా థ్రిల్‌గా ఉందన్నారు. ఈసినిమాలో ప్రియా ఆనంద్ కూడ భాగం కానుంది.. ఈచిత్రంలో అద్భుతమైన తారాగణం, టీంతో కలిసిపనిచేయటానికి ఎదురుచూస్తున్నానని ఆమె తెలిపారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి రామ్‌కుమార్‌బాలసుబ్రమణియన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

## 10న వస్తున్న 'అల్లంత దూరాన'

గతంలో బాలనటుడిగా , ఆతర్వాత హీరోగా రాణిస్తున్న విశ్వకార్తికేయ తాజాగా నటించిన సినిమా అల్లంత దూరాన.. ఇందులోఆయనకు జోడీగా ప్రముఖ నటి ఆమని మేనకోడలు హ్రితక శ్రీనివాస్ నాయికగా నటించింది... చలపతి పువవ్వల దర్శకత్వం వహించారు. ఆర్‌ఆర్‌క్రియేటివ్ కమర్షియల్ పతాకంపై శ్రీమతి కోమలి సమర్పణలో నిర్మాత ఎన్.చంద్రమోహనరెడ్డి తెలుగు, తమిళ భాషల్లో నిరి ్మంచిన ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది... ఫిబ్రవరి



10న ఈసినిమాను విడుదల చేయనున్నారు. కథ కథనాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ తీసిన సినిమాగా చెప్పారు.. హైదరాబాద్‌తోపాటు కార్వేటినగరం, పుత్తూరు, తిరుపతి, ఆర్‌కెవి పేట, కేరళ, తదితర ప్రాంతాల్లో షూటింగ్ చేశామని తెలిపారు. తెలుగుతోపాటు కొందరు ప్రముఖ తమిళ నటీనటులు నటించారన్నారు. చిత్ర దర్శకుడు చలపతి పువ్వల మాట్లాడుతూ, ఫీల్‌గుడ్ లవ్ స్టోరీ అన్నారు..చాలా క్వాలిటీగా చిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. హీరో విశ్వకార్తికేయ మాట్లాడుతూ, ఇలాంటి చిత్రంలో నటించటం తన కెరీర్‌కు మంచి మలుపు అవుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## 'పొన్నియిన్ సెల్వన్ -2' అప్‌డేట్



ప్రముఖ దర్శకుడు మణిరత్నం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన చిత్రం పొన్నియిన్ సెల్వన్. థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది..ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.. ఈచిత్రం తమిళనాట ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం రెండో భాగంపై తాజాగాయూనిట్ ఒక ప్రకటన చేసింది.. పొన్నియిన్ సెల్వన్2 ఏప్రిల్ 28న థియేటర్లలో విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇందులో విక్రమ్ , కార్తీ, ఐశ్వర్యరాయ్ బచ్చన్, జయం రవి, త్రిష, ఇతరులు ప్రధానపాత్రల్లో నటించారు. ఈ ఎపిక్ పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. పొన్నియిన్‌సెల్వన్ 1 కూడ ఇదే ఫార్మాట్‌లోవిడుదల అయ్యింది. మద్రాస్ టాకీస్‌తో కలిసి లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ పాన్‌ఇండియన్‌కు ఆస్కార్ విజేత, సంగీత దర్శకుడు ఎఆర్‌రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.

## 'గ్యాంగ్‌లీడర్' రీరిలీజ్ డేట్



మెగాస్టార్ చిరంజీవి తాజాగా వాల్తేరు వీరయ్య విజయంలో ఉన్నారు.. బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షంకురుస్తుందనే సంగతి తెలిసిందే..కాగా లేటెస్ట్ టాలీవుడ ట్రెండ్‌లో మెగాస ఆర్‌ఆల్‌టై బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రాల్లో ఒకటైన గ్యాంగ్‌లీడర్ చిత్రం రీరిలీజ్‌కు డేట్ ఫిక్స్‌చేసుకుంది.. ఈఏడాది ఫిబ్రవరి 11న గ్రాండ్‌గా విడుదల కాబోతున్నట్టుతెలుస్తోంది. మెగాస్టార్ కెరీర్‌లో తన మాస్‌ని మరో లెవల్లో చూపించిన సినిమా ఇది.. అందుకే దీనికి మెగా ఫ్యాన్స్‌లోఓ ప్రత్యేక స్థానం ఎపుడూ ఉంటుంది.. ఈచిత్రంలో విజయశాంతి హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే..

## స్టార్ డైరెక్టర్ వారసుడు పుట్టాడు..



దక్షిణాది స్టార్ డైరెక్టర్లలో ఒకరైన అట్లీ.. రాజా రాణి, మెర్సల్ , తేరి, బిగిల్ వంటి కొన్ని భారీ బ్లాక్‌బస్టర్లను అందించటంతో స్టార్ డైరెక్టర్‌గా ఎదిగారు. 2024లో ప్రియాను వివాహం చేసుకున్నారు. ఇటీవల ఆయన ప్రియా గర్భం గురించి శుభవార్త తెలిపారు. తాజాగా అట్లీ తన సోషల్‌మీడియా ప్రొఫైల్‌కు వెళ్లి ,వారికి మగబిడ్డ పుట్టాడని గుడ్‌న్యూస్ ప్రకటించారు. ప్రపంచంలో ఇలాంటి అనుభూతి మరెక్కడా లేదని, పేరెంట్ హుడ్‌యొక్క కొత్త ఉత్తేజకరమైన సాహసం ఇవాళ ప్రారంమైందని ఆయన పేర్కొన్నారు.వర్క్ ఫ్రంట్‌లో, అట్లీ తదుపరిది బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్‌తో చిత్రానికి జవాన్ అని పేరు పెట్టారు. ఈచిత్రం జూన్ 2న పాన్‌ఇండియామూవీగా విడుదల కానుంది.. ఈచిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది.. యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



## నందమూరి కళ్యాణ్‌రామ్ అమిగోస్‌లో బాలయ్య మూవీ సాంగ్ రీమిక్స్‌సాంగ్

డిఫరెంట్ చిత్రాలు, విలక్షణమైన పాత్రల్లో నటిస్తూ తనకంటూ ఓప్రత్యేక గుర్తింపుసంపాదించుకున్న నందమూరి కళ్యాణ్‌రామ్ త్రిపాత్రాభినయంతో నటించినచిత్రం అమిగోస్.. రాజేంద్రరెడ్డి దర్శకత్వంలోప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్‌యెర్నేని,వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 10న భారీగా విడుదలకానుది.. ఈసినిమా ప్రమోషనల్ యాక్టివిటీస్ జోరుగాసాగుతున్నాయి.. ఇప్పటికే విడుదలైన అమిగోస్ మూవీ టీజర్, సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. మంగళవారం ఈసినిమా నుంచి సెకండ్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది..నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ధర్మక్షేత్రం చిత్రంలో మంచి మెలొడీగా ఉన్న ఎన్నో రాత్రు లొస్తాయిగానీ.. సాంగ్‌కు ఇది రీమిక్స్ సాంగ్.. ధర్మక్షేత్రంలోని ఈపాటను ఎస్పీబాలు ఆలపించారు.. యాధృచ్ఛికంగా ఇపుడు అదే పాటకు రీమిక్స్ సాంగ్‌నుకూడ ఆయనతనయుడు చరణ్ ఆలపించారు. ఈ వీడియోసాంగ్ కళ్యాణ్‌రామ్, అషికా రంగనాథ్ మధ్య సాగే బ్యూటిఫుల్ రొమాన్స్‌ను చక్కగా ఎలివేట్ చేస్తోంది.. చక్కటి ట్యూన్‌కు తగ్గ సాహిత్యం విజువల్స్‌ఆడియెన్స్ కళ్లకు ట్రీట్‌లాగా ఉంది.. శాండిల్‌వుడ్‌బ్యూటీ ఆషికా రంగనాద్ ఈ మెలొడీ మ్యూజిక్‌లోమరింత అందంగా కన్పిస్తుంట్పం.. కళ్యాణ్‌రామ్ స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకున్నారు. బెస్ట్ సాంగ్స్ ప్లే లిస్ట్‌లో ఈ రీమిక్స్ సాంగ్ స్థానందక్కించుకుంటుందనటంలో సందేహం లేదు. జిబ్రాన్ సంగీతం అందించారు. ఫిబ్రవరి 10 ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు ఈచిత్రంరాబోతోంది.

## వరల్డ్ ప్రీమియర్‌కు రెడీ



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో హరి హరీష్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్‌థ్రిల్లర్ యశోద... ఉన్ని ముకుందన్, మురళి శర్మ, వరలక్ష్మీశరత్‌కుమార్, రావు రమేష్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రం గతఏఆది థియేటర్లలో విడుదలై సూపర్ హిట్ అయ్యిది. ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.. అయితే ఈచిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అలరించటానికి సిద్ధమైంది.. ఈచిత్రం ఈటీవి తెలుగులో ఆది వారం సాయంత్రం ప్రసారం కానుం దని తెలిపారు. శ్రీదేవిమూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.

## 'ఊహకు అందనిది' ప్రారంభం

రంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రముఖ నేపథ్య గాయని చిత్ర పాడిన శ్రీ రాముడా , ఈశ్వరుడా అనే పాట రికార్డింగ్‌తో ఎంఎన్‌ఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎంతో గ్రాండ్‌గా ప్రారంభమైన నూతన చిత్రం ఊహకు అందనిది... ఈసినిమాను భారీ బడ్జెట్ తరహాలో హైగ్రాఫిక్స్‌తోపాటు అత్యంత హైటెక్నికల్ వాల్యూస్ కలిగిన నిర్మాణ విలువలతో నిర్మించబోతున్నారు.. ఈసినిమా టైటిల్ చదివినపుడు టైటిల్‌లోనే సినిమా బా ్యగ్రౌండ్ లైన్ ఎవరి ఊహకు అందరు అనే కాన్సెప్ట్‌ను రివీల్



చేశారు.. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తోవస్తున్న భారీ బడ్జెట్ మూవీ. అనేది అందరికీ అర్థమవుతోంది.. నిర్మాతలు మంచి కంటెంట్‌తోతెరకెక్కిస్తున్న ఈసినిమాలో భారీ తారాగణంతోపాటు అత్యంత భారీ బడ్జెట్ సినిమాలకు ఏమాత్రం తీసిపోనివిధంగాతీస్తున్నారు.. ఏప్రిల్‌లోషూటింగ్ మొదలుపెట్టి డిసెంబర్‌లో చిత్రాన్ని పూర్తిచేసి జనవరిలో విడుదల చేయాలని యూనిట్ భావిస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలోవెల్లడిస్తామన్నారు.

## స్వల్ప చికిత్స పొందుతున్నా: ఇలియానా

తెలుగు ఇండస్ట్రీలో క్రేజీ భామగా ఇలియానా అందరికీ సుపరిచితమే..దేవదాసు మూవీతో టాలీవుడ్‌కు హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది..తొలి చిత్రంతోనే మంచి విజయం అందుకుంది.. ఆ తర్వాత పెద్ద దర్శకులు, స్టార్ హీరోల సరసన కూడ నటించి మెప్పించింది.. తెలుగు, తమిళ,





హిందీ భాషల్లో పలుచిత్రాలు చేసింది.. విఫషయానికొస్తే తరచూ సోషల్‌మీడియా అకౌంట్స్‌ద్వారా అభిమానులకు టచ్‌లో ఉండే ఈభామ ఇటీవల కొంత అనారోగ్యం కలిగిందని, అందువల్ల తనకు డాక్టర్లు ట్రీట్మెంట్ ఇస్తున్నారని సెలైన్‌పెట్టి ఉన్న ఫొటోను షేర్ చేసింది.. తనకు పెద్దగా ప్రమాదమేమీ లేదని త్వరలోనే కోలుకుంటున్నట్టు తెలిపారు. ఇక అది చూసిన పలువురుఅభిమానులు ఆమెకు ఏమైందో అని ఆందోళన చెందారు. పెద్దగా ప్రమాదం ఏదీ లేదని తెలియటంతో ఆమె త్వరగా కోలుకోవాలని సంతోషంగా తిరిగి రావాలని కామెంట్లు పెడుతున్నారు.

## బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల వర్షం



షారూఖ్‌ఖాన్ హీరోగాదీపికా పడుకొనే హీరోయిన్‌గా బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ యష్‌రాజ్‌ఫిలింస్ బ్యానర్‌పైరూపొందిన భారీ మూవీ పఠాన్.. సిద్ధార్థ ఆనంద్ తెరకెక్కించిన ఈమూవీలో జాన్‌అబ్రహం నెగటివ్ రోల్ చేశారు. ఇక ఇటీవల విడుదలైన పఠాన్ మూవీ ఫస్ట్‌డే షో నుంచి ఫ్యాన్స్, ఆడియెన్స్ నుంచి సూపర్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం ఇంకా అనేక ప్రాంతాల్లో కలెక్షన్లు అదరగొడు తోంది.. షారూఖ్ కెరీర్‌లోనే కాకుండా ఇటీవల రిలీజ్ అయిన పలు భడా మూవీస్ కలెక్షన్లు రికార్డులను సైతం బద్దలు కొడు తోందని మేకర్స్ తెలిపారు. సోమవారం ఈమూవీ రూ.25.5 కోట్లు నెట్ కలెక్షన్లను సొంతంచేసుకుందని పేర్కొన్నారు. మొత్తంగాచూస్తే రూ.296.5 కోట్ల నెట్ కలెక్షన్ రాబట్టి రూ.300 కోట్లకు చేరువు అవుతోంది. ఈచిత్రంలో సల్మాన్‌ఖాన్ ఒక క్యామియో పాత్రలోనటించారు.

# చీరె కట్టులో చిట్కాలు

మిగతా వేడుకలు ఎలాగున్నా.. పండగ సమయంలో చీరే అందం. ఇబ్బందల్లా. ఆ రోజంతా మనకు పని హడావుడే! చీర త్వరగా కట్టాలి. అందంగా కనిపించాలి.. సౌకర్యంగా ఉండాలి.. ఎన్ని ఇబ్బందులు తప్పించుకోవాలా.. ఈ చిట్కాలు పాటించేస్తే సరి..

- కావాల్సిన పిన్నులు, బ్లౌజు, పెట్టికోట్, నగరలు సహా ముందే సిద్ధం చేసుకోండి. బ్లౌజు సరిపోతోందా, ఇస్త్రీ సరిగా ఉందా అన్నవీ చూసుకుంటే ఆ రోజుకి ఇబ్బందుండదు. కొంగునీ ముందే సిద్ధం చేసుకుంటే సగం పని పూర్తవుతుంది.
- సరైన షేప్‌లో కనిపిస్తేనే చీర అందం. కాబట్టి సాధారణ పెట్టికోట్‌కి బదులుగా షేప్‌వేర్ పెట్టికోట్‌ను ఎంచుకోండి. శరీరానికి చీర అద్దినట్లుగా కనిపిస్తుంది.
- చీర కట్టేముందే చాలామంది కాస్త కిందకి కడతారు. చెప్పులు వేసినా పైకి వెళ్లినట్లుగా కనిపించకూడదని! తీరా వేసుకున్నాక కొన్నిసార్లు కింద ఈడుస్తున్నట్లు కనిపించడమో, కొద్దిగా



పైకి వెళ్లనట్లో కనిపిస్తుంటుంది. ఈ సమస్య తీరాలంటే చెప్పులు వేసుకొని చీరకట్టుకోండి.
- ముందు చీర కొనను చిన్న ముడిగా వేసి దాన్ని లోపలికి దోపి, ఆపై మిగతా ప్రక్రియను కొనసాగించండి. మీ కాళ్ల కింద పడినా, ఎవరైనా తొక్కినా జారుతుందన్న భయం ఉండదు. చీర పక్కన కుచ్చులుగా కనిపిస్తోంటేనే చూడ్డానికి బాగుంటుంది కదా! ఫిష్ కట్‌గా పిలిచే ఇది సరిగ్గా అమరాలంటే.. కుచ్చిళ్లు పెట్టగా పక్కన మిగిలిన వస్త్రాన్ని వాటి కిందగా పక్కకులాగి తిప్పినట్లుగా చేసి, ఆపై దోపితే సరి.
- సాధారణంగా కుచ్చిళ్లను చీరతో కలిపి ఒకే పిన్ను పెడుతుంటాం. అలా కాకుండా కుచ్చిళ్లన్నింటినీ కలిపి ఒక పిన్ను పెట్టండి. చివరగా చీరతోకలిపి పెడితే లాగినట్లుగా అయినా సమస్య ఉండదు. కదలకుండానూ ఉంటాయి.
- పెద్ద పనుండదు. కూర్చోవడమే అంటే ఏ చీర కట్టినా ఫర్లేదు. ఎక్కువ నడక, హడావుడి ఉంటే మాత్రం తేలికగా కదలడానికి వీలైనవి ఎంచుకోవాలి. పొయ్యి దగ్గర పని ఉంటుందనిపిస్తే వేడిని తట్టుకునేవి, చెమట చిరాకు కలిగించనివై ఉండాలి. ఇలా ఎంచుకుంటే అందంతోపాటు చీర సౌకర్యంగానూ అనిపిస్తుంది. ❑

# విశ్వ విజేతలయిన అమ్మాయిలు

**క్రికెట్ అంటే అబ్బాయిలదే అనే తీరును మారుస్తున్నారు అమ్మాయిలు. తాజా అండర్-19 మహిళల ప్రపంచకప్ గెలుపే అందుకు ఉదాహరణ. ఆడపిల్లలకు.. క్రికెట్టా అన్న ప్రశ్నలకు ఆటతోనే జవాబు చెప్పారు. అందు కోసం సూటిపోటి మాటలు, అవమానాలు దాటారు. వేలెత్తి చూపినవారి చేతే చప్పట్లు కొట్టించుకుంటున్నారు. వారిలో ముగ్గురు తెలగమ్మాయిలూ ఉన్నారు.**



**గెలుపుతో జవాబు...** అమ్మాయిలకు ఆటలెందుకు? క్రికెట్ అవసరమా? ఈ ప్రశ్నలన్నింటికీ తన ఆటతోనే జవాబిచ్చింది **గొంగడి త్రిష!** నాన్న రామిరెడ్డి హాకీ ఆటగాడైనా.. త్రిషని క్రికెట్‌లో ప్రోత్సహించారు. కూతురు కోసంఉద్యోగాన్నీ, సొంతూరునీ వదిలి హైదరాబాద్ మకాం మార్చారు. కూతురిపై ఆయనకున్న నమ్మకమది. దాన్ని నిజం చేస్తూ అండర్-19 ప్రపంచకప్‌లో రాణించిందీ భద్రాచలం అమ్మాయి. రోజుకు 7-8గం. సాధనకే కేటాయించే త్రిష.. ఓపెనింగ్ బ్యాటర్, లెగ్‌స్పిన్నర్. రాష్ట్రం తరఫున అండర్ 16, 19 టీమ్‌లకు ఆడిది. బిసిసిఐ నుంచి 'ఉత్తమ క్రికెటర్ పురస్కారం అందుకున్న త్రిష.. ప్రపంచకప్‌లో స్కాట్లాండ్‌పై అర్ధశతకంతో మెరిసింది. కీలకమైన ఫైనల్లో ఒత్తిడిన తట్టుకొని తన బ్యాటింగ్‌తో జట్టును ఆదుకుంది. అమ్మాయిలు మొదటి ప్రపంచకప్ సాధించడంలో పాత్ర పోషించింది. మిథాలి ధోనీలను ఆరాధించే ఈ అమ్మాయి. వాళ్లలాగే మరెందరికో స్ఫూర్తిగా నిలవాలనుకుంటోంది.

**ఆ నమ్మకం నిబెట్టాలనీ ....** నాన్న మహమ్మద్ షకీల్ నౌకాదళ అధికారి, క్రికెటర్ కూడా! ఆయన స్ఫూర్తితో ఎనిదేళ్ల వయసులో క్రికెట్‌ను ఎంచుకుంది **షబ్నమ్.** బ్యాటర్‌గా అడుగుపెట్టి పేసర్‌గా మారింది. వీళ్లది విశాఖపట్నం. చెల్లి కూడా క్రికెటరే. ఇద్దరమ్మాయిలూ ఆటలంటూ తిరుగుతోంటే చుట్టూ ఉన్నవాళ్లు షకీల్‌ని నానా మాటలనేవారు. 'అమ్మాయిలూతేనేం.. ఎవరికీ తీసిపోర'ని నాన్న ఇచ్చే సమాధానం షబ్నమ్ మనసులో నాటుకుపోయింది. ఆయన నమ్మకాన్ని నిలబెట్టాలని ఉదయం 4.45కే సాధన మొదలుపెడుతుంది. ఫిట్‌నెస్ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకుంటోంది. తన కష్టానికి ఫలితమన్నట్లుగా ప్రపంచకప్ జట్టులో స్థానం సంపాదించింది. రెండు మ్యాచ్‌ల్లో.. మంచి వేగంతో ఆకట్టుకుంది. తనని నమ్మిన నాన్న గర్వపడేలా చేసింది. మహిళా క్రికెట్‌లో అత్యుత్తమ ఫాస్ట్‌బౌలర్‌గా నిలవాలనుకునే షబ్నమ్ చదువులోనూ ముందే!





**నాన్న గర్వపడేలా....** మైదానంలో అడుగు పెట్టాక నా దృష్టంతా ఆటమీదే! ఆట ముగిశాకే మిగతా వాటి గురించి ఆలోచిస్తా'నంటుంది **శ్వేతా సహ్రావత్.** ప్రపంచకప్‌లో 297 పరుగులతో టాప్ స్కోరర్ తనే! అలాంటి శ్వేత గురించి టోర్నీ ముందు వరకూ ఎవరికీ తెలియదంటే నమ్ముతారా? 8 ఏళ్ల వయసులో అక్కని చూసి బ్యాట్ పట్టింది. అబ్బాయిలతో పోటీపడి ఆడుతూ కోచ్‌లను ఆకర్షించింది. అయితే వాలీబాల్, బ్యాడ్మింటన్, స్కేటింగ్‌లతోపాటుగా దీన్నీ ఆడిన శ్వేత 2016 భారత్-పాకిస్థాన్ వరల్డ్‌కప్ మ్యాచ్‌ను చూశక సీరియస్‌గా సాధన చేసింది. ఢిల్లీ జట్టులో స్థానం సంపాదించింది. ఆమెకు నాన్న సంజయ్‌తో తోడ్పాటు ఎప్పుడూ ఉండేది. తన ఆట గురించి ఆయన స్నేహితుల వద్ద ప్రస్తావించినా పెద్దగా పట్టించుకునేవారు కాదు. ఆయన్ని అందరిముందూ గర్వంగా తలెత్తుకునేలా చేయాలనుకున్న శ్వేత ఈ వరల్డ్‌కప్‌తో అనుకున్నది సాధించింది. అండర్ 19 వైస్‌కెప్టెన్ కూడా అయిన ఈ ఢిల్లీ అమ్మాయి మహిళా క్రికెట్‌లోనే ఇప్పుడో సంచలనం!

**ఆ లక్ష్యంతో.....** 13ఏళ్ల వయసులో అంతర్ పాఠశాలల టోర్నీ కోసం తొలిసారి బంతి పట్టింది **సొప్పదండి యషశ్రీ.** అత్యుత్తమ పేసర్‌గా ఎదగాలన్నది ఆమె లక్ష్యం. పిల్లల ఫిట్‌గా ఉండాలంటే ఆటలే దారనుకున్నారు ఆమె అమ్మానాన్న విద్య, వేణుగోపాల్. యషశ్రీకి బాస్కెట్‌బాల్, ఈత, కరాటేల్లో శిక్షణప్పించారు. కానీ ఆమె దృష్టి క్రికెట్‌పై పడింది. తక్కువ సమయంలోనే యషశ్రీ ఫాస్ట్‌బౌలింగ్ పై పట్టు సాధించిది. హైదరాబాద్ అండర్-19 జట్టుకు కెప్టెన్ అయ్యింది. ప్రస్తుతం డిగ్రీ రెండో ఏడాది చదువుతున్న తను గాయపడ్డ హర్లీ గలా స్థానంలో అనుకోకుండా జట్టులోకి వచ్చింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది.



**తల్లి కష్టానికి ఫలితం...** 'అమ్మాయిని తప్పుడు మార్గంలో పెంచుతోంది' అండర్ 19 మహిళల వరల్డ్‌కప్ గెలుపులో పాత్ర పోషించిన **అర్చన** తల్లి సామిత్రి ఎదుర్కొన్న ఇలాంటి అవమానాలెన్నో. భర్త క్యాన్సర్‌తో దూరమయ్యాడు. కొన్నాళ్లకు చిన్న కొడుకు పాము కాటుతో చని పోయాడు. అందరూ భర్తనీ, కడుకునీ బలి తీసుకున్న దెయ్యంగా నిందిస్తున్నా కూతురి క్రికెట్ కలను నెరవేర్చడానికే పూనుకున్నారామె. అర్చన కూడా అమ్మ పేరు నిలబెట్టాలని కసిగా ఆడేది. వీళ్లది యూపిలోని రతాయి పూర్వా అనే గ్రామం. దెయ్యాల కొంపంటూవీళ్లింటి వైపు చూడటానికీ ఎవరూ ఇష్టపడేవారు కాదు. వీటన్నింటికీ దూరంగా అమ్మ అర్చనను 20కి.మీ. దూరంలో బోర్డింగ్ స్కూల్లో చేర్చి చదివించింది. అక్కడి కోచ్ పూనమ్‌గుప్తా సిఫారసుతో అర్చనకు కాన్పూర్‌లో కపిల్‌పాండే (కుల్‌దీప్ యాదవ్ కోచ్) వద్ద శిక్షణ అవకాశ మొచ్చింది. ఆయన శిక్షణలో ఆమె రాటుదేలింది. ప్రపంచకప్‌లో 7 మ్యాచ్‌ల్లో 8 వికెట్లతో సత్తాచాటింది. ఒకప్పుడు వెలేసిన వారంతా వాళ్లింటికి వెళ్లి ఆమె అమ్మనీ, అన్నయ్యనీ శుభాకాంక్షలతో ముంచెత్తుతున్నారు. ❑



## బాధ్యతల్ని పంచుకుంటూ ..

సంసారం సంతోషంగా సాగిపోవాలంటే.. ఒకరి అభిప్రాయాల్ని మరొకరు గౌరవించుకుంటూ, బాధ్యతల్ని పంచుకుంటూ అడుగులేయాలి. అలాగన పూర్తిగా అన్ని విషయాలకూ భాగస్వామిపై ఆధారపడటం తప్పంటారు నిపుణులు.

**పెళ్లయ్యేవరకూ..** తమ ఇష్టాలకూ, ఆస్తకులకూ అత్యంత ప్రాధాన్యం ఇచ్చినవారు కూడా.. తరువాత ఆసక్తి చూపించరు. నచ్చిన అంశాలను కూడా పక్కన పడేస్తారు. తాము చేయాల్సిన చిన్న చిన్న పనులకు కూడా ఎదుటివారి అనుమతి తీసుకోవడం. ప్రతి ఆలోచనకూ భాగస్వామి అభిప్రాయాన్ని అడగడం వంటివన్నీ మొదట్లో



సంతోషాన్నిస్తాయి. అయితే క్రమంగా మీపై మీకు ఆసక్తిని తగ్గిస్తాయి. నిజానికి ఇద్దరి మధ్యా ఏ అరమరికలు లేకుండా ఉండటం మంచి విషయమే కానీ.. ఇది క్రమంగా ఎదుటి వారిపైనా ఒత్తిడిని కలగజేస్తుంది.

**ఒకే మాటతా...** కుటుంబం అన్నాక బోలెడు వ్యవహారాలు ఉంటాయి. ఇంటి అవసరాలూ, పిల్లల పెంపకం వంటివి ఏవైనా సరే.. అన్నింటికీ ఎదుటివారు చెప్పినదానికి తలూపేయొద్దు. మీ అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పాలి. ఒకవేళ తగ్గాల్సి వచ్చినా బెట్టు చేయొద్దు. ఎందుకంటే.. మన మాటే నెగ్గించుకోవాలన్న పంతంతో కాకుండా.. ఇంటి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఒకే నిర్ణయం తీసుకోగలిగితే మీ అను బంధం ఆనందంగా సాగిపోతుంది.

**మనసు తెలుసుకొని...** దంపతులిద్దరూ ఎదుటివారి మనసును తెలుసుకొన ఇనడవాలి. అలాగని తమకంటూ ఉండే స్పేస్‌ను వదిలేయకూడదు ఇద్దరూ కలిసి ఉన్న సమయాన్ని సంతోషంగా గడపడానికి ప్రాముఖ్యతనివ్వాలి. వ్యక్తిగత అభిరుచులకూ, ఇతరత్రా విషయాలకు సమయం కేటాయించడానికి తమ బాధ్యతల్నీ విస్మరించకూడదు. ప్రణాళితో సమన్వయం చేసుకోగలిగితే చాలు ఒత్తిడి ఆందోళనలకు చోటుండదు. ఎదుటివారు తమన ఇనిర్లక్ష్యం చేస్తున్నారనే భయం, తామేదో కోల్పోయామన్న అభద్రత ఉండవు.

# పాత బట్టలు వృథా కాకుండా..

పండగలు, శుభకార్యాలంటూ ప్రత్యేక సందర్భాలన్నింటికీ చీరలు కొంటాం. అందరిలో తళుకులీనాలనుకుంటాం. అయితే ఈ చీరల్లో కొన్ని ఒక్క సారి మాత్రమే ధరించి ఉంటాం. వాటిపై గతంలో కుట్టించిన మ్యాచింగ్ బ్లవుజులు ప్రస్తుతానికి పాత ఫ్యాషన్ కావడం లేదా కొలతలు మారడంతో మొత్తానికి ఆ చీరలు వార్డ్‌రోబ్‌లో అడుగున చేరతాయి. నేటి ఫ్యాషన్‌కు



తగినట్లుగా బ్లవుజు సిద్ధంచేసి, మూలపడిన చీరలకు కొత్త లుక్ తేవడమెలాగో నిపుణులు సూచిస్తున్నారు.

**డై చేసి..** ఎంతో ఖరీదుతో కొన్నది లేదా అమ్మ ప్రేమగా ఇచ్చిన చీరలను చూసినప్పుడల్లా మనసుకు కష్టమనిపిస్తుంది. అయితే జోడీగా సరైన బ్లవుజు లేకపోవడంత ధరించడానికి మనసు రాదు. ఇటువంటప్పుడు ఆ చీరలకు ట్రెండీగా బ్లవుజు తీసుకుంటే, చీరకూ కొత్తదనం వచ్చినట్లు ఉంటుంది. నేటి ఫ్యాషన్‌కు తగ్గట్లుగానూ మారుతుంది. దాంతో పా చీరలనూ కొత్తగా కట్టేయొచ్చు. పాత పట్టుచీరకు మ్యాచింగ్‌గా అదే తరహాలో బ్లవుజుకు వస్త్రం లభ్యం కావడంలేదంటూ ఆ చీరను మూల ఉంచనక్కర్లేదు. ఎందుకంటే ఇప్పుడు మనకు కావాల్సిన మ్యాచింగ్, షేడ్స్ చెబితే వస్త్ర దుకాణాల్లో నచ్చిన ఫ్యాబ్రిక్‌లో డై చేసి మరీ అందిస్తున్నారు. పట్టు మాత్రమే కాకుండా కాటన్, హ్యాండ్‌లూమ్ తరహా వస్త్రాలకు కూడా అవసరమైన షేడ్స్ డై చేసి ఇస్తున్నారు. దీంతో తగిన బ్లవుజును కోరిన మోడల్‌లో కుట్టించి స్నిన చీరను కట్టి మురిసిపోవచ్చు.

**ఒకేసారి.....** ఎప్పుడో కొన్న చీరకు ఎక్కువ ఖరీదుపెట్టి ఇప్పుడు తిరిగి బ్లవుజు కుట్టించడం అవసరమా అనుకోకూడదు. ఒకసారికి కొత్త చీర కొనుక్కోకుండా.. మూల ఉన్న నాలుగైదు చీరలను ఎంపిక చేసుకొని అన్నింటిపై మ్యాచ్ అయ్యేలా షేడ్స్ లేదా వర్క్ చేయించుకునేలా రెండు..మూడు బ్లవుజులను తీసుకోవడం మంచిది. ఇలా కొత్తచీరకు ఖర్చు పెట్టే నగదును.. ఒకేసారి బ్లవుజులకు ఉపయోగిస్తే.. పాత చీరలకూ కొత్త కళ తెచ్చినట్లు అవుతుంది. అందరిలో ఆకర్షణగానూ నిలవొచ్చు. అలాగే ఒక చీరకు రెండు బ్లవుజులు మ్యాచ్ అయ్యేట్లు ఉంటే సందర్భాన్ని బట్టి ధరించి మరీ.. మెరిసిపోవచ్చు.

**కొంగొత్తగా..** లేతవర్ణం చీరకు కాంట్రాస్ట్‌గా మదురువర్ణంలో ఎంచుకొనే బ్లవుజుపై ఆ చీరంతా పరుచుకున్న బుటా డిజైన్ ఉండేలా వెతకాలి. ఆ బ్లవుజును అదే వర్ణంలో ఉండే మరో చీరపైనా ధరించొచ్చు. అలాగే రెండు పట్టు చీరలను తీసుకొని ఒకదాని బోర్డరుకు, రెండో దానిపై ఉండే డిజైన్‌కు మ్యాచింగ్ వర్ణంలో పట్టులో బ్లవుజు ఎంపిక రెండింటికీ ఉపయోగపడుతుంది. ఇలా ఒకేసారి తీసుకొనే బ్లవుజులన్నీ ఒకే మోడల్‌లో కాకుండా రకరకాలుగా ఎంచుకుంటే మరింత కొత్తగా కనపించొచ్చు. ❑

## తాడుతో సాధన చేద్దామా..

మారిన జీవనశైలి.. ప్రభావం మొదట కనిపించేది శరీరంపైనే. అందుకే, అందంగా కనిపించాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా.. శారీరకంగా దృఢంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి. ఇందుకోసం జిమ్‌లకే వెళ్లక్కర్లేదు. ఇంట్లోనే చున్నీ, రెసిస్టెంట్ బ్యాండ్, తాడు వంటి వాటితోనూ ప్రయత్నించవచ్చు.



1. గుంజిళుల తీస్తూ.. తాడు లేదా చున్నీని ఒక స్తంభానికో, కిటికీ గ్రిల్‌కో వేయండి. రెండు కొనల్ని రెండు చేతులతో పట్టుకుని మీరు సులువుగా గుంజిళ్లు తీయవచ్చు. అలానే రెసిస్టెన్స్ బ్యాండ్‌ని పాదాలతో తొక్కి పెట్టి దాని కొనల్ని చేత్తో పట్టుకుని పైకి, కిందకీ లేస్తే సరి. దీనివల్ల నడుము, పిరుదుల దగ్గర ఉండే కొవ్వు సులువుగా కరుగుతుంది.
2. ముందుగా రెసిస్టెన్స్ బ్యాండ్‌ని వీపు వెనక నుంచి ముందుకు తీసుకుని బోర్లా పడుకోండి. ఆపై బ్యాండ్‌ని బలంగా చేతులతో కింద నొక్కిపెట్టి పుషప్స్ చేయాలి. రెసిస్టెంట్ బ్యాండ్‌కి సాగే గుణం ఉండటం వల్ల సులువుగా ఈ కసరత్తులు చేయొచ్చు. మొదటిసారి వ్యాయామం చేసేవారు. కాస్త లావుగా ఉండేవారు దీన్ని ఎంచుకుంటే సౌకర్యం. దీనివల్ల చేతుల కండరాలు దృఢమవుతాయి.
3. ముందు వెల్లకిలా పడుకోండి. బ్యాండ్‌ని రెండు పాదాలకు వేయండి. ఇప్పుడు ఒక కాలు ముందుకి, మరో కాలు వెనక్కి పెడుతూ సైక్లింగ్ చేయొచ్చు. ఈ క్రంచెస్ వల్ల కాలి కండరాలు దృఢపడతాయి. పొట్ట, గర్భాశయం ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణశక్తిమెరుగు పడుతుంది. అంతేకాదు.. శరీరం సౌకర్యవంతంగా కదులుతుంది. ❑

## ఈ నైపుణ్యాలు చెక్ చేసుకున్నారా ?

మంచి మార్కులు.. అదనంగా కొన్ని సాంకేతిక నైపుణ్యాలు ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా వీటిపై దృష్టిపెడుతుంటాం. సంస్థలకు అవే సరిపోవడం లేదు. ప్రవర్తనకీ ప్రాధాన్యమిస్తున్నారు. ఈ ఏడాది దృష్టిపెడుతన్న కొన్ని నైపుణ్యాలు ఇవి.. ఇంటర్వ్యూలోనూ వీటిని పరిశీలిస్తారు.



**ఆసక్తి...** కొత్తవాటి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి సాధారణంగానే మన ఆడవాళ్లకు ఎక్కువ. ఆలోచనా పరిధిని విస్తరించే ఈ నైపుణ్యం కోసం సంస్థలు చూస్తున్నాయట. అందుకోసమే.. ఇంటర్వ్యూ సమయంలో 'తరగతి గదిలో మీరడిగిన ఏ ప్రశ్న మీకు బాగా సాయపడింది/ప్రశంసలు కురిపించింది' వంటి ప్రశ్నలు అడుగుతున్నారట. దానికి ఉదాహరణతో మెప్పించగలిగితే ఉద్యోగం మీదే.

**నేర్చుకునే తత్వం..** చదువు. అయిపోగానే ఉద్యోగం అన్న రోజులు కావివి. కాలంతో పరుగు తీయాలన్నా.. మారుతున్న సాంకేతికతను అంది పుచ్చుకోవాలన్నా నేర్చుకుంటూ ఉండటం తప్పనిసరి. కొత్తగా నేర్చుకుని వాటిని ప్రాక్టికల్‌గా ఉపయోగించినవీ.. నేర్చుకుంటున్నవీ చెబితే సరిపోతుంది.


**ఎదగాలి..** కొత్తగా ఈత నేర్చుకుంటున్న వారికి ఒక్కసారే గోదారి ఈదమంటే కష్టమే. అలాగని చిన్న చిన్న లక్ష్యాలనూ ప్రయత్నించనంటే మాత్రం పొరపాటే. స్వల్ప స్థాయి లక్ష్యాలను పెట్టుకోండి. వాటిని సాధించడానికి ఎప్పుడూ ఎలా సిద్ధంగా ఉంటారో ఆలోచించుకోండి. ఈ క్రమంలో వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో కూడ ఆచెప్పగలగాలి. ఇక్కడ మీ ఓపిక, పోటీతత్వం, అవకాశాలను అందిపుచ్చుకునే గుణాలను పరిశీలిస్తారు.

**అవతలి కోణం...** ఏదైనా సమస్య వచ్చినప్పుడు మన కోణంలో చూడటం, దాని ప్రకారం నిర్ణయం తీసుకోవడం మామూలే. అవతలి వారి కోణం నుంచీ చూసేవారే నిజమైన నాయకులు. ఇలాంటివారికే సంస్థలూ ప్రాధాన్యమిస్తాయి. ఏదైనా తగాదా, గొడవ.. వచ్చినప్పుడు ఎదుటివారి కోణం నుంచీ చూసి మీరు వెనక్కితగ్గారా? విభేదాల సమయంలో అవతలి వ్యక్తిని నేరుగా కలిసి మాట్లాడారా? గుర్తు చేసుకోండి.

**కలిసి మెలసి..** జీవితంలో గెలవాలని ఎవరికుండదు? ఏదైనా తిరస్కరణ ఎదురైతే అవతలి వాళ్లపై కోపం తెచ్చుకోవడం సహజమే! మరి వాళ్లూ అలాగే ఆలోచిస్తారు కదా? లేదు.. కాదు అని చెప్పేప్పుడు మీరు మాత్రం కచ్చితంగా ఉండటం, ఎవరైనా చెప్పినప్పుడు కోపం ప్రదర్శించడం మంచి లక్షణం కాదు. ఇది బృందస్ఫూర్తికి విరుద్ధంకూడా. సౌమ్యంగా.. నొప్పించని సమాధానాలు.. అందరితోనూ కలుపుగోలు ధోరణి అవసరం. ఇవన్నీ ఉంటే.. ఇంటర్వ్యూలో మెప్పించడమే కాదు.. కెరియర్‌లో ముందుకెళ్లడమూ ఖాయం. ❑

## పంచముఖాలకు సంకేతం

శివుడికి అయిదు ముఖాలెలా వచ్చాయో శివపురాణం, శత రుద్ర సంహిత గ్రంథాలు వివరించాయి.



19వ కల్పంలో శివుడి తొలి అవతారం ఎరుపు, నలుపు, తెలుపు వర్ణాలతో సద్యోజాతుడిగా అవతరించాడు. అంటే తలవగానే పుట్టినవాడు, ఈ కారణంగానే బ్రహ్మదేవుడికి సృష్టించాలనే యోచన కలిగింది. 20వ కల్పంలో ఎరుపు రంగుతో ఉద్భవించి వామదేవుడై బ్రహ్మకు సృష్టించే శక్తి ఇచ్చాడు. 21వ కల్పంలో పసుపురంగులో తత్పురుషుడిగా పుట్టి బ్రహ్మకి సృష్టికి అవసరమైన పూర్తి జ్ఞానాన్ని ఇచ్చాడు. 23వ కల్పంలో శ్వేవర్ణంలో ఈశానుడిగా ఉద్భవించాడు. ఈ అయిదు అవతరాలే పంచ బ్రహ్మ అవతారాలు. ఇవి పంచభూత సంబంధమైనందున శివుడు ముఖ పంచకుడయ్యాడు. వీటిలో ఈశానం అనేది మన ప్రాణంలో ఉంటుంది. తత్పురుషుడు మనలోని సత్వ, రజ, తమో గుణాలకు అధిపతి, అఘోరుడు బుద్ధికి ప్రతినిధి. వామదేవుడు అహంకారానికి సద్యోజాతుడు మనసుకి అధికారులు. అందుకే మనందరిలో శివుడున్నాడు. శివుని అయిదు ముఖాలు చెప్పేదేమంటే పంచభూతాలను నియంత్రించకూడదు. లేదంటే అవి మనని నియంత్రించే శక్తులుగా రూపుదాలుస్తాయి. అలా ప్రకృతి బీభత్సాలకు మనమే కారణం అవుతాం. ❑

ఆధ్యాత్మికం



## రక్తపోటుకు స్ట్రాబెర్రీ !

పుల్లపుల్ల గా, కాస్త వగరుగా ఉండే ఎర్రటి స్ట్రాబెర్రీ పండ్లను ఇష్టపడని వారుండరు. కేవలం రంగు, రుచే కాదు ఆరోగ్యపరంగానూ ఎన్నో ప్రయోజనాల నిస్తాయివి. కప్పు స్ట్రాబెర్రీ పండ్ల నుంచి 11 గ్రాముల పిండిపదార్థాలు, 3గ్రా.. ప్రొటీన్ అందుతాయి. కొవ్వులు చాలా తక్కువ వీటి నుంచి 49 కెలోరీలు లభిస్తాయి. ఇందులోని విటమిన్-సి ఇమ్యూనిటీని పెంచడమే కాకుండా యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేసి వృద్ధాప్య ఛాయలను రాకుండా చూస్తుంది. అలాగే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఈ పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. కాబట్టి వీటిని తరచూ తీసుకుంటే రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే జలుబు, ఫ్లూ లాంటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. గుండెకు మేలు చేస్తాయి. కొవ్వును తగ్గించడంలో సాయపడతాయి. వీటిలోని విటమిన్-ఎ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆస్ట్రబెర్రీలను సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. వీటిలోని పీచు జీర్ణక్రియ చక్కగా సాగేలా చేస్తుంది. మలబద్ధకం సమస్య ఉండదు. పిల్లలు, పెద్దలు, గర్భిణులు అందరూ తినొచ్చు. నేరుగా తింటే ప్రయోజనాలన్నీ అందుతాయి. ఎర్రగా నిలనిలలాడే ఈ పండ్లు తింటే చర్మం కాంతిమతంగా మారుతుంది. ఈ పండులోని ఫ్లేవనాయిడ్స్ మెదడులో వాపులను తగ్గిస్తాయి. అలాగే వయసు రీత్యా వచ్చే మతిమరపును తొందరగా రానీ యవు. దీంట్లోని ఫోలేట్, విటమిన్‌s-సి, ఫ్లవ్ర నాయిడ్స్ క్యాన్సర్ రాకుండా అడ్డుకుం టాయి. ఇన్ని ప్రయోజనాలున్న దీన్ని తింటే సరి. ❑

### చెలి చిట్కా

చర్మంపై ఎర్రని దద్దుర్లు దురద వచ్చినప్పుడు వేణ్నీళ్లలో ఓట్‌మీల్ పొడిని వేసి అరగంటయ్యాక సమస్య ఉన్నచోట రాస్తే ఉప శమనం లభిస్తుంది.



## ఉమన్ ప్రీమియర్ లీగ్‌తో యువక్రికెటర్లకు ప్రోత్సాహం



**ముంబయి:** మహిళల ప్రీమియర్‌లీగ్ తొలిసీజన్ మార్చినెలలో ప్రారంభం అవుతున్ననేపథ్యంలోభారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లో ఉత్సాహం మరింతపెరిగింది. ఈ లీగ్‌వల్ల ఎంతోమంది ప్రతిభావంతులైన యువ క్రికెటర్లకు గుర్తింపుప్రోత్సాహం లభిస్తుందని ఆమె అన్నారు. మహిళల క్రికెట్ మరింత మెరుగుపడటానికి ఇది చక్కటి అవకాశం అన్నారు. ఐపిఎల్ ద్వారా పురుషుల క్రికెట్ ఎంతగా మెరుగుపడుతున్నదో మనంచూస్తూనే ఉన్నామని, మహిళాఐపిఎల్‌లోనూ కచ్చితంగా ఇదే జరుగుతుందని, భారత్‌లోనే కాకుండాప్రపంచ వ్యాప్తంగాఈలీగ్ ప్రాముఖ్యతను సొంతం చేసుకుంటుందని, దీనివల్లయువ ప్రతిభకుప్రోత్సాహం లభిస్తుందని దేశవాళీ అంతర్జాతీయ క్రికెట్‌మధ్య ఉన్న నిడివిని ఇది భర్తీచేస్తుందని యువ క్రీడాకారిణులు దేశవాళీ క్రికెట్ నుంచి నేరుగా అంతర్జాతీయ జట్టులోకి అడుగుపెట్టడం చాలా కష్టమనిఎన్నో అడ్డంకుల ను ఎదుర్కొవాల్సి ఉంటుందని అన్నారు. కాని ఈ లీగ్‌వల్ల అదిసులభం అవుతుందని అన్నారు.

## గవాస్కర్‌ట్రోఫీలో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడబోను

-మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్



**సిడ్నీ:** టీమిండియాతో బోర్డర్ గవాస్కర్‌సిరీస్ నేపథ్యంలో ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. 2017పర్యటనలో భారత క్రికెట్ నియంత్రణ మండలి తమను మోసం చేసిందన్నాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌లో స్పిన్ వికెట్‌కుబదులు గ్రీన్‌టాప్ వికెట్‌ను రూపొందించిందని తెలిపాడు. అసలు మ్యాచ్‌లకు మాత్రం స్పిన్ వికెట్లు తయారుచేసి ఆసీస్ టీమ్‌ను తప్పుదోవ పట్టించిందని గుర్తుచేసాడు. ఆ అనుభవం నేపథ్యంలోనే ఈసారి భారత్‌లో ప్రాక్టీస్‌మ్యాచ్ ఆడవద్దని నిర్ణయించుకున్నామని తెలిపాడు. భారత పర్యటనకుముందు సిడ్నీలోప్రాక్టీస్ క్యాంప్ ఏర్పాటుచేసుకుని స్పిన్‌పిచ్‌పై ఆడామని తెలిపాడు. ఈ సిరీస్‌లో నాలుగు టెస్టులకోసం ఆసీస్‌జట్టు మంగళవారమే భారత్‌బయలుదేరింది. బెంగళూరులోని ఆలూరుకుచేరుకున్న ఆసీస్ తమ సన్నాహకాలు ఆరంభించనుంది. భారత్‌పర్యటనకుముందు మాట్లాడిన స్మిత్ భారత్‌తో గవాస్కర్ సిరీస్ ఆడేందుకు మేం ఎదురుచూస్తున్నాం. భారత్‌లోప్రాక్టీస్‌గేమ్ ఆడకూడదని మేం సరైన నిర్ణయం తీసుకున్నాం. గత పర్యటన సమయంలో భారత ఉపఖండం సంబంధంలేని గ్రీన్‌టాప్ వికెట్‌నుప్రాక్టీస్‌మ్యాచ్‌కు తెచ్చారు. అందువల్లనేప్రాక్టీస్‌మ్యాచ్ ఆడకూడదని నిర్ణయించుకున్నాం. రెండుప్రాక్టీస్‌మ్యాచ్‌లు ఆడాలని ఉన్నా ఈ సారిభారత్‌లో ఎలాంటి టూర్‌గేమ్ ఆడకూడదని నిర్ణయించుకున్నామన్నారు. భారత పిచ్‌లకు సంబంధంలేని వికెట్లు తయారుచేస్తారని అందుకుబదులు నెట్స్‌లోనే స్పిన్‌ను ప్రాక్టీస్‌చేయడం ఉత్తమమన్నారు.

## మూడో టి20 కోసం

# ధీ అంటే ధీ

### నేడు అహ్మదాబాద్‌లో కివీస్ వర్సెస్ భారత్



**అహ్మదాబాద్:** న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడో టి20 మ్యాచ్‌ను ఆడుతున్న భారత సిరీస్‌ను సాధించే పట్టుదలతో ఉంది. వన్డేల్లో వైట్‌వాష్ అయిన కివీస్‌జట్టు తొలిటి20లో నెగ్గింది. ఇక రెండో టి20ల్లోను విజయవకాశం పోరాడింది. ఈ క్రమంలోమూడో టి20లో నెగ్గి సిరీస్‌ను చేజిక్కించుకోవాలనే ప్రయత్నంలో ఇరుపు భారత్, కివీస్ రెండుజట్లు పోటీపడుతున్నాయి. తొలిటి20లో ఓడిన భారత్ రెండో టి20లో తల్లకిందులుగా కృషిచేస్తూ నెగ్గి సిరీస్‌ను సమంచేసింది. మూడో టి20లో నెగ్గి టి20 సిరీస్‌ను కూడా సొంతంచేసుకోవాలనే పట్టుదలతోవుంది ఉంది. మూడో టి20 బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభం అవుతుంది. మూడో మ్యాచ్‌కోసం భారత్ ఒక మార్పుచేయనున్నది.లక్నోమ్యాచ్‌లో ఆడినయుజువేంద్రచాహాల్‌ను పక్కనపెట్టి ఆతడిస్థానంలో ఉమ్రాన్‌మాలిక్‌ను తీసుకునే అవకాశం ఉంది. దానితో పృథ్వీషా మరోసారి బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్‌లేకపోలేదు. ఈ సిరీస్‌లోభారత బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. ఓపెనర్లు శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు విఫలం అయ్యారు. ఇక రాహుల్‌త్రిపాఠికూడా ఆశించినస్థాయిలో ఆడటంలేదు. అయితే వీరికి మరో అవకాశం దక్కేఛాన్స్ ఉంది. ఇక బౌలింగ్‌లో భారత్ పర్వాలేదనిపిస్తుంది. లక్నో స్పిన్‌ట్రాక్‌పై భారత స్పిన్నర్లు పండగచేసుకున్నారు. ఇక అర్ష్‌దీప్‌సింగ్‌కూడా మళ్లీ లయ అందుకున్నాడు. ఈ క్రమంలో మూడో టి20లో భారత్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఇక మరోవైపు కివీస్‌కూడా ఈ మ్యాచ్‌లో ఎలాంటిచెమటోడ్చుబలేకుండానే బరిలోకి దిగుతోంది. అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. లక్నోపిచ్‌లా కాకుండా బ్యాటింగ్ అనుకూలంగా ఉంటుంది. ఈమ్యాచ్‌కోసం బ్యాటింగ్ వికెట్‌ను తయారుచేసినట్లు తెలుస్తోంది. అదే జరిగితే పరుగుల వరద ఖాయం. ఇక టీమిండియాలో హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్‌యాదవ్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, దీపక్ హుడా, శివమ్‌మావి, అర్ష్‌దీప్‌సింగ్, ఉమ్రాన్‌మాలిక్‌లుంటారు. న్యూజిలాండ్ జట్టులో శాంట్నర్, ఫిన్ అలెన్, డేవాన్ కాన్వే, డారిల్‌మిచెల్, గ్లెన్‌ఫిలిప్స్, బ్రేస్‌వెల్, మార్క్‌చాప్‌మన్, ఇష్‌సోధి, ఫెర్గుసన్, టిక్నర్, డఫీలుంటారు.





## పాక్‌జట్టుకు ఆన్‌లైన్ హెడ్‌కోచ్‌గా మిక్కీ ఆర్థర్

**కరాచి:** అంతర్జాతీయ క్రీడల్లో ఆన్‌లైన్‌కోచ్‌లను ప్రవేశపెట్టి ఇపుడు పాకిస్తాన్ ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించింది. ఆన్‌లైన్ హెడ్‌కోచ్‌ను నియమించుకుంటున్నది. తమతో కలిసి పనిచేసిన మిక్కీ ఆర్థర్ తిరిగి కోచ్‌గా రప్పించేందుకు పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు శతవిధాలుగా యత్నిస్తోంది. మిక్కీ ఆర్థర్ కోచ్‌గా ఉండగా 2017 ఛాంపియన్స్ ట్రోఫీని సర్ఫరాజ్ నేతృత్వంలోని పాక్‌జట్టు గెలిచింది. దీనితో ఆయన పట్ల పాకిస్తానీలకు ఎంతో ఇష్టం ఏర్పడింది. రమీజ్‌రజా స్థానంలో పిసిబికి నజామ్ సేథీ వచ్చారు. దక్షిణాఫ్రికాకు చెందిన ఆర్థర్‌ను తిరిగి కోచ్‌గా నియమించాలని చూస్తున్నారు. 2016 నుంచి 2019వరకూ హెడ్‌కోచ్‌గాపనిచేసిన ఆర్థర్ తర్వాత శ్రీలంక క్రికెట్‌కువెళ్లారు. 2021లో శ్రీలంకకోచ్‌బాధ్యతలనుంచి తప్పుకున్నాక ఇంగ్లిష్ కౌంటీ జట్టు డెర్బీ షైర్ హెడ్‌కోచ్‌గాచేరారు. ఇంగ్లీష్ కౌంటీలో ఆయన కాంట్రాక్టు 2025వరకూ ఉంది. అందువల్ల పాకిస్తాన్ వచ్చే అవకాశాలు లేవు. కానీ పిసిబి మాత్రం ఆర్థర్‌నే కోచ్‌గా నియమించుకునే పట్టుదలతో ఉంది ఈ చిక్కుముడిని విప్పేందుకు పిసిబి పెద్దలు ఆన్‌లైన్‌కోచ్‌గా ఆర్థర్‌ను నియమించాలనిభావించారు. అంటే ఆర్థర్ ఇంగ్లండ్‌నుంచి ఆన్‌లైన్‌లో కోచింగ్ పాఠాలు చెపుతుంటే అసిస్టెంట్‌కోచ్‌లుప్రత్యక్షంగా పాకిస్థాన్ ఆటగాళ్లపురోగతిని పర్యవేక్షిస్తారు. అక్టోబరులో మొదలయ్యే వన్డే వరల్డ్‌కప్ ప్రారంభంనాటికి జట్టుతో చేరతానని ఆర్థర్ పిసిబికి హామీ ఇచ్చారని వినికిడి.

## యుపి గ్రౌండ్ పిచ్‌క్యూరేటర్‌పై వేటు!

**న్యూఢిల్లీ:** భారత్‌న్యూజిలాండ్‌జట్లమధ్య ఆదివారం జరిగిన రెండో టి20కి తయారుచేసిన పిచ్‌పై విమర్శలు వ్యక్తం కావడంతో పిచ్ క్యూరేటర్‌పై సర్వత్రా అభియోగాలుపెరిగాయి. బంతి గింగిరాలు తిరిగిన ఈ పిచ్‌పై బ్యాటర్లు సెంచరీలుచేయడానికి ఎంతో కష్టపడ్డారు. రెండు ఇన్నింగ్స్‌లోకనీసం ఒక్కసిక్స్‌కూడా నమోదుకా లేదంటేనే పరిస్థితి అర్థం కావచ్చు. ధనాధన్ బ్యాటింగ్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన టీ20ల్లో ఏమాత్రం ఊహించని స్పిన్ వికెట్‌నుచూసిన ఇరుజట్ల ఆటగాళ్లు అభిమానులు ప్రేక్షకులు షాక్‌కు గురయ్యారు. ఏమాత్రం మెరుపులులేకుండా సప్పగా సాగినీమ్యాచ్‌పై అసంతృప్తిని కూడా వ్యక్తంచేసారు. టీమిండియా కెప్టెన్ హార్ధిక్ పాండ్యాకూడా ఇదో చెత్తపిచ్ అంటూ ఘాటువ్యాఖ్యలుచేసాడు. క్యూరేటర్లు మంచి పిచ్‌లు తయారీపై దృష్టిపెట్టాలని అన్నాడు. ఇదేపిచ్‌లు తయారుచేస్తే ఐపిఎల్ ఆడేందుకు ఎవ్వరూ కూడా భారత్‌కురారని సెటైర్లువేసాడు. దాంతో లక్నోవికెట్‌పై తీవ్ర చర్చజరిగింది. బిసిసిఐ అసంతృప్తి వ్యక్తంచేసింది. యుపి క్రికెట్ అసోసియేషన్‌ను కూడా వివరణకోరింది. దీనితో యుపి క్రికెట్ అసోసియేషన్ లక్నోపిచ్ క్యూరేటర్‌సురేందర్‌పై వేటువేస్తూ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. తక్షణమే ఆతడిని ఇక్యూరేటర్‌బాధ్యతలనుంచి తప్పించినట్లు యూపి మీడియా వెల్లడించింది. క్యూరేటర్‌పై చర్యలు తీసుకున్నామని చెప్పిన యుపిసిఎ త్వరలోనే ఈపిచ్‌స్థానంలో కొత్త వికెట్‌ను రూపొందిస్తామని వివరణిచ్చింది.





## టైటిల్ విన్నర్ అండర్19 జట్టుకు

## 'మోతేరా'లో బిసిసిఐ సత్కారం

**న్యూఢిల్లీ:** అండర్19 మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను టీమిండియా సాధించిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను చిత్తుచేసిమరీ విజేతగా నిలిచింది. దీనితో యువ ప్లేయర్లను అందరూ ప్రశంసలతో ముంచెత్తారు. జట్టులోని సభ్యులు సహాయక సిబ్బందికి రూ.5 కోట్ల నజరానాన్ను బిసిసిఐప్రకటించింది. ఈక్రమంలో భారత క్రీడాకారిణులను ప్రత్యేకంగా సత్కరించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. భారత్ కివీస్‌జట్లమధ్య మూడో టి20 మ్యాచ్ అహ్మదాబాద్‌లోజరుగనున్నది.

మ్యాచ్‌కు ముందు అండర్19 మహిళల ప్రపంచకప్ విజేతలను సత్కరించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. దక్షిణాఫ్రికానుంచి ముంబయికి భారత మహిళల అండర్19 జట్టు చేరుకుంది. అండర్19 మహిళల సత్కారం నిర్వహించడం సంతోషంగా ఉందని, అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో సాయంత్రం 6.30 గంటలకు ఈకార్యక్రమం జరుగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. భారత్‌జట్టు సభ్యులకు సచిన్ టెండూల్కర్, బిసిసిఐ కార్యవర్గం ఆధ్వర్యంలో ఈ సత్కారం జరుగుతుంది.

## భారత్ వృద్ధి 6.8 శాతమే: ఐఎంఎఫ్ అంచనా

**న్యూఢిల్లీ, జనవరి 31:** మాంద్యం భయాలతో ప్రపంచదేశాలు వణికిపోతున్న వేళ, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) మంగళవారం విడుదల చేసిన నివేదిక అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. 2023 ఆర్థిక సంవత్సరంలోనూ ప్రపంచ వృద్ధి రేటు 2.9 శాతానికి పడిపోతుందని అంచనా వేసింది. 2022లో 3.4 శాతం ఉండగా, 2023లో 2.9 శాతానికి పడిపోతుందని పేర్కొంది. ఆపై 2024లో 3.1 శాతంతో కొంత మెరుగుదల కనిపిస్తుందని అభిప్రాయపడింది. కానీ ఇండియా ఎకానమీపై మాత్రం సానుకూల దృక్పథం కనపరచింది. భారత్ ఆర్థిక వ్యవస్థలోనూ కొంత మందగమనం ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంది. మార్చి 31తో ముగియనున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను దేశ వృద్ధి 6.8 శాతంగా ఉంటుందని వెల్లడించింది. గత అక్టోబర్‌లో ప్రకటించిన తమ అంచనాలకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. కానీ 2023 ఆర్థిక సంవత్సరానికిగాను కొంత మేరకు క్షీణత ఏర్పడి, వృద్ధిరేటు 6.8నుంచి 6.1 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నట్లు ఐఎంఎఫ్ పరిశోధనా విభాగం డైరెక్టర్ పియర్ ఒలివియర్ గౌరించాస్ వివరించారు. 2024లో తిరిగి 6.8శాతానికి చేరుకుంటుందన్నారు. ఆసియాలో అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధిరేటులో పెద్ద తేడా ఉండబోదని ఐఎంఎఫ్ అభిప్రాయపడింది. 2023లో 5.3, 2024లో 5.2శాతం నమోదవుతుందని అంచనా వేసింది. 2022 సంవత్సరాంతంలో చైనా తన ఆర్థిక కార్యకలాపాలు నిలిపివేయడంతో గత 40యేళ్లలో మొదటిసారి ఆ దేశ వృద్ధి ప్రపంచ సగటు కంటే తక్కువగా నమోదైందని పేర్కొంది. 2023లో 5.2 శాతానికి పెరుగుతుందని అంచనా వేసినా, 2024లో తిరిగి 4.5శాతానికే పరిమితమవుతుందని వెల్లడించింది. ఆర్థికాభివృద్ధిలో భారత్ గొప్పగా ప్రకాశిస్తోందని ఓ బ్లాగ్ పోస్ట్‌లో గౌరించాస్ పేర్కొన్నారు. పొరుగు దేశం చైనాతో కలిపి చూస్తే, 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధిలో ఈ రెండు దేశాల వాటా 50శాతం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో యుఎస్, యూరప్ దేశాల వాటాను కలిసినా కేవలం పదో వంతు మాత్రమేనని అంచనా వేశారు.





## బిలియనీర్ల జాబితా నుంచి అదానీ ఔట్

**వాషింగ్టన్, జనవరి 31:** అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ అనే స్పెక్యులేటివ్ సంస్థ చేసిన ఆరోపణలు, ప్రపంచ కుబేరుల్లో అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ స్థానానికి ఎసరు పెట్టింది. మొన్నటి వరకు ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్న వ్యక్తిగా కొనసాగిన గౌతమ్ అదానీ, ఇప్పుడు టాప్ 10లో చోటు కోల్పోయారు. 11వ స్థానానికి వచ్చేశారు. ఇదంతా రియల్ టైమ్ మార్కెట్ విలువ ఆధారంగా మారిపోయే స్థానాలు. ప్రపంచంలోనే నంబర్ 1 కుబేరుడి స్థానంలో ఉన్న ఎలాన్ మస్క్ టెస్లా షేరు పతనంతో రెండో స్థానానికి దిగిపోయారు. మొదటి స్థానంలోకి బెర్నార్డ్ ఆర్నాల్ట్ వచ్చి చేరారు. అదే మాదిరి అదానీగ్రూప్ షేర్ల విలువ పతనంతో అదానీస్థానం తగ్గిపోయింది. స్టాక్ మార్కెట్లలో ట్రేడవుతున్న ధరల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా కుబేరుల స్థానాలు తారుమారవుతుంటాయి. ప్రస్తుతం అదానీ నెట్‌వర్త్ 84.4 బిలియన్‌డాలర్లుగా ఉండి 11వ స్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ 82.2 బిలియన్ డాలర్ల నెట్‌వర్త్‌తో 12వ స్థానంలోఉన్నారు. మూడు ట్రేడింగ్ రోజుల్లో అదానీ షేర్ల పతనం వల్ల గౌతమ్ అదానీ వ్యక్తిగత సంపద 34 బిలియన్‌డాలర్లు తగ్గిపోయింది. అదానీ షేర్లలో, ఖాతాల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేసింది. తాము అదానీ షేర్ల డెరివేటివ్‌లు, బాండ్ డెరివేటివ్స్ లో షార్ట్ పొజిషన్లు తీసుకున్నట్లు ప్రకటించింది. అంటే నివేదిక విడుదలకు ముందే అదానీ గ్రూప్ షేర్లలో అమ్మకాలు చేసింది. షేర్ల ధరలు పడిపోతే హిండెన్ బర్గ్‌కు లాభాలు వస్తాయి. నిజానికి హిండెన్ బర్గ్ అనుకున్నదే జరిగింది. ఆ సంస్థ చేసిన ఆరోపణలకు అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఇది హిండెన్ బర్గ్‌కు మేలు చేయగా, అదానీ గ్రూప్‌నకు, వాటాదారులకు నష్టం తెచ్చిపెట్టింది.



## ఐఒసి నుంచి ఎగుమతులు షురూ

**ముంబై, జనవరి 31:** ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) దేశ ఇంధన చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించింది. తాజాగా ఏవియేషన్ గ్యాస్ ఎగుమతులు ప్రారంభించింది. 80 బ్యారెళ్ల తొలి కన్సైన్‌మెంట్‌ను (ఒక్కో బ్యారెల్ 16 కిలోలీటర్లు) జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ నుంచి పపువా న్యూ గినియాకు పంపినట్లు సంస్థ తెలిపింది. నికరంగా ఇంధనాలను దిగుమతి చేసుకునే భారత్ ఇలా ఏవి గ్యాస్‌ను ఎగుమతి చేయడం ఇదే ప్రథమం. దీనితో అంతర్జాతీయంగా 2.7 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్న ఏవీ గ్యాస్ మార్కెట్లోకి ప్రవేశించినట్లు సంస్థ తెలిపింది. మానవరహిత ఏరియల్ వాహనాలు, ఫ్లయింగ్ స్కూల్స్ నడిపే చిన్న విమానాలు మొదలైన వాటిల్లో ఏవీ గ్యాస్‌ను ఉపయోగిస్తారు. పెద్ద వాణిజ్య విమానాల్లో ఉపయోగించే ఇంధనాన్ని ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌గా వ్యవహరిస్తారు. ఏవీ గ్యాస్‌ను దేశీయంగా ఉత్పత్తి చేయడం వల్ల విదేశీ మారకం ఆదా కావడంతో పాటు ఔత్సాహిక పైలట్లకు ఫ్లయింగ్ స్కూల్స్‌లో శిక్షణ వ్యయభారం కూడా తగ్గుతుందని ఐఒసి చైర్మన్ ఎస్‌ఎం వైద్య చెప్పారు.



## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. బుధవారం జరిగే బడ్జెట్ కోసం ఎదురుచూస్తున్న ఇన్వెస్టర్లు ఆచి తూచి వ్యవహరించారు. ఫలితంగా రోజంతా ఒడుదుడుకుల మధ్య కొనసాగిన సూచీలు చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ 50 పాయింట్లు పుంజుకొని 59,550 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 13పాయింట్లు పుంజుకొని 17,662 పాయింట్ల వద్ద నిలిచింది. మెటల్, ఆటో షేర్లు లాభపడగా, ఐటి ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేర్లు నష్ట పోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టపోయాయి. అటే డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.93 రూపాయలు వద్ద నిలిచింది.




## ఐపిఒకు ఫస్ట్ మెరిడియన్!

**న్యూఢిల్లీ, జనవరి 31:** సిబ్బంది సరఫరా, నియామకసంస్థ ఫస్ట్ మెరిడియన్‌బిజినెస్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకు వీలుగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి తాజాగా ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. తద్వారా రూ.740 కోట్లు సమకూర్చుకోనుంది. వెరసి తొలుత వేసిన రూ.800 కోట్ల సమీ కరణ ప్రణాళికలను తాజాగా సవరించింది. ఐపిఒలో భాగంగా రూ.500 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీచేయనుంది. వీటికి అదనంగా మరో రూ.690 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారు సంస్థలు విక్రయానికి ఉంచనున్నాయి.




## వాణిజ్యం

## అదానీకి అబుదాబి ఐహెచ్‌సి హామీ

**న్యూఢిల్లీ, జనవరి 31:** అమెరికా సంస్థ ఇచ్చిన ఒక్క రిపోర్టుతో అదానీ గ్రూప్ కంపెనీలు అల్లకల్లోలం అయ్యాయి. దీంతో గౌతమ్ అదానీ సంపద కలిగిపోయి టాప్-10 ప్రపంచ కుబేరుల జాబితాలో నుంచి కనుమరుగయ్యారు. ఇలాంటి కష్టకాలంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఎఫ్‌పిఒ మార్కెట్లో నడుస్తోంది. అయితే ఇక్కడ ఇన్వెస్టర్లకు ఒక గుడ్‌న్యూస్ కూడా ఉంది. అబుదాబికి చెందిన ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ (ఐహెచ్‌సి) అదానీ ఎఫ్‌పిఒ విషయంలో పెద్ద ప్రకటన చేసింది. కంపెనీ ఫ్లోట్ చేసిన రూ.20వేల కోట్ల ఫాలో-ఆన్ పబ్లిక్ ఆఫర్‌లో 400 మిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెడతానని ప్రకటించింది. భారత్ కరెన్సీ ప్రకారం ఈ డీల్ విలువ దాదాపు రూ.3,200 కోట్లకు సమానమైనదిగా తెలుస్తోంది. అంటే ఎఫ్‌పిఒలో 16 శాతానికి ఐహెచ్‌సి సబ్‌స్క్రైబ్ చేయనుంది. ముందు నుంచే గౌతమ్ అదానీ ఈ ఎఫ్‌పిఒపై ధీమాగా ఉన్నారు. కంపెనీ ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే దీనిని క్లోజ్ చేస్తామని తెలిపారు. ఆఫర్ సక్సెస్ కావాలంటే కనీసం 90శాతం బిడ్లు రావాల్సి ఉంటుంది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్లకు షేర్లను కేటాయించడం ద్వారా రూ.5,985 కోట్లను అదానీ ఎంటర్‌ప్రైజెస్ సమీకరించింది. అబుదాబికి చెందిన పెట్టుబడుల సంస్థ 2023లో ప్రధానంగా యూరప్, ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా మార్కెట్లపై దృష్టిసారించనున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలో తన పెట్టుబడులను స్కేల్ చేయనున్నట్లు తెలిపింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రాథమికాంశాలపై తమకువిశ్వాసముందని ఐహెచ్‌సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సయ్యద్ బాసర్ షుబ్ వెల్లడించారు. ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ పూర్తి చేసిన రెండవ పెట్టుబడి ఒప్పందంగా ఇది నిలిచింది.




## గూగుల్ సిఇఒకు జాక్‌పాట్!

**వాషింగ్టన్, జనవరి 31:** ఇతర టెక్ కంపెనీల బాటపట్టిన గూగుల్ 12 వేల మందిని తొలగిస్తున్నట్లు రెండురోజుల క్రితం ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ విషయాన్ని ప్రకటించిన ఆ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్, ఉద్యోగుల తొలగింపునకు పూర్తి బాధ్యత తనదేనని కూడా ప్రకటించారు. ఈ కష్ట సమయంలో బాధిత ఉద్యోగులకు కంపెనీ అండగా నిలుస్తుందని కూడా చెప్పారు. తాజాగా ఇప్పుడు మరో ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ఉద్యోగుల తొలగింపు నిర్ణయానికి కొన్ని వారాలముందే సుందర్ పిచాయ్ భారీ వేతనపెంపును అందుకున్నారు. సిఇఒగా సుందర్ పిచాయ్ అద్భుతమైన పనితీరును కనబరుస్తున్నారని పేర్కొన్న గూగుల్, అందుకు ప్రతిగా ఈక్విటీ రివార్డు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా 2019లో 43శాతంగా ఉన్న పెర్ఫార్మెన్స్ స్టాక్ యూనిట్స్ (పిఎస్‌యులు)ను 60శాతానికి సవరిస్తున్నట్లు పేర్కొంది. ఫలితంగా పిచాయ్ వేతనం భారీగా పెరిగింది. ప్రతి మూడేళ్లకు ఒకసారి గూగుల్ సిఇఒకు ఈక్విటీ కాంపెన్సేషన్ లభిస్తుంది. గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ తాజా ప్రకటన నేపథ్యంలో పిచాయ్, 63 మిలియన్ డాలర్ల విలువైన రెండు పిఎస్‌యు ట్రాంచ్‌లను, 84 మిలియన్ డాలర్ల విలువైన ఆల్ఫాబెట్ రిస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్లను అందుకున్నారు. 2018లో మాత్రం ఆయన ఈక్విటీ కాంపెన్సేషన్‌ను తిరస్కరించడం విశేషం. తన వేతన ప్యాకేజీ న్యాయంగానే ఉందన్న కారణం చూపి అప్పట్లో ఈ పరిహారాన్ని ఆయన వదులుకున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.